నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | మంగళవారం 08 - 10- 2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి : 3 | సంచిక : 217 | పేజీలు : 4 | వెల: రూ.1/-

తెలంగాణకు కొత్త రైల్వే లైన్

హైదరాబాద్, : తెలంగాణలో కొత్త రైల్వే లైను నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఒడిసాలోని మల్కన్ గిరి నుంచి తెలంగాణలోని భద్రా చలం మీదుగా పాండురంగాపురం వరకు ఈ రైల్వే లైను నిర్మాణం కొనసాగుతుంది. మొత్తం 290 కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఒడిసా, తెలంగాణ, ఏపీ, జార్ఖండ్, చత్తీస్ గడ్ ప్రాంతాల్లోని గిరిజన ప్రాంతాలను కలుపుతూ, సరకు రవాణాకు అత్యంత ప్రాధాన్యతనిచ్చే ప్రాజెక్టుగా ఇది రూపుదాల్చనుంది. రూ.7383 కోట్లతో ఈ లైను నిర్మించేందకు తాజాగా కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

తిరుమలకు భారీగా భక్తుల రాక దర్శనానికి 24 గంటల సమయం

తిరుమల : తిరుమలలో జరుగుతున్న సాలకట్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న భక్తులతో తిరుమల గిరులు కిటకిటలాడుతున్నాయి. గోవిందానామస్మరణతో వీధులు మారుమ్రోగుతున్నాయి. కలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు భక్తులతో కంపార్టుమెంట్లు అన్నీ నిండిపోయి కృష్ణాతేజ గెస్ట్‌హౌజ్ వరకు క్యూలైన్లో నిలబడ్డారు.

పేద గౌడ విద్యార్థులకు ఆర్థిక సహకారం : మంత్రి పొన్నం



హైదరాబాద్: గ్రామీణ ప్రాంతాల్లో చదువుకోవడానికి ఇబ్బంది పడుతున్నా గౌడ విద్యార్థుల కోసం ఆర్థిక నిధి ఏర్పాటు చేసైనా సహకారం చేయాలని గౌడ్ అఫిషియల్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా)కు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సూచించారు. ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందజేస్తామని హామీ ఇచ్చారు. విద్యా, ఉద్యోగ పోటీ పరీక్షలు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, రాజకీయ ఐక్యతతో ముందుకు పోవాలని, గౌడ పారిశ్రామిక వేత్తలకు సైతం గోపా వేదిక కావాలని సూచించారు. హైదరాబాద్ లోని నీరా కేఫ్ లో గౌడ్ అఫిషియల్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) రాష్ట్ర నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. అధ్యక్షుడు బండి సాయన్నగౌడ్, ప్రధాన కార్యదర్శి జీవీ శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి మొగిలి రఘునాథ్ గౌడ్ తో పాటు ఉపాధ్యక్షులు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు, జాయింట్ సెక్రటరీలు, కార్యకార్యవర్గ సభ్యులు మొత్తం 50 మందితో బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, గౌడ సంఘం నాయకులు బుర్ర వెంకటేశం ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గోపాలో నైపుణ్యం గలవారే ఉంటారని, వారు సమాజానికి.. గౌడ వర్గానికి సంబంధించినవారికి మార్గదర్శం చేయాలన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాల కోసం వారికి ప్రత్యేక శిక్షణ ఏర్పాటు చేయాలని, ఉపాధి అవకాశాలు కోసం మార్గం చూపాలన్నారు. బ్యాక్ వర్డ్ క్లాస్ ల తరుపున ఇండస్ట్రీ అసోసియేషన్ లేదని, గోపా చొరవ తీసుకొని పారిశ్రామిక వేత్తలను సమీకరించి అసోసియేషన్ దిశగా చర్యలు చేపట్టాలన్నారు. పోటీతత్వంలో నిలబడాలంటే అన్ని రంగాల్లో నిలబడితేనే గౌడ్ లు మనుగడ సాగించగలుగుతారన్నారు. వంద రోజుల్లో 'గోపా'లో రాష్ట్రంలోని 33 జిల్లాల్లో లక్ష సభ్యత్వాలు చేయాలన్నారు. ప్రతి గౌడ బిడ్డ గోపా లో సభ్యుడు కావాలన్నారు. ఇందులో సభ్యుడు కావాలంటే చదువుకున్న వారు వృత్తిపరంగా ఉన్నవారు మాత్రమే అవుతారు కాబట్టి జాతికి మార్గదర్శకత్వం చేయాలన్నారు. 33 జిల్లాల్లో కార్యాచరణకు ప్లాన్ చేయాలని సూచించారు.

రైతుల పట్ల మా చిత్తశుద్ధి

ఏమిటో నిరూపించాం : సిఎం

హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ హామీ ఇచ్చిన రుణమాఫీపై ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలను తిప్పికొడుతూ..సిఎం రేవంత్ రెడ్డి వివరణాత్మక లేఖను రాసారు. 9 నెలలుగా తెలంగాణలో అమలు చేసిన పథకాలు, ప్రజలకు చేసిన మేలును వివరిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాశారు. గత కొన్ని రోజులుగా తెలంగాణతోపాటు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలను టార్గెట్ చేసుకొని ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాట్లాడుతున్నారు. అధికారంలోకి రావడానికి అనేక ఉచిత హామీలు ప్రకటిస్తున్న కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని మర్చిపోతుందని విమర్శలు చేస్తున్నారు. జమ్ముకశ్మీర్, హర్యానా ఎన్నికల ప్రచారంలో విమర్శలు చేస్తూ వచ్చారు. తాజాగా మహారాష్ట్రలో కూడా ఇదే విధమైన విమర్శలు చేశారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో తెలంగాణ కూడా ఉండటంతో ప్రధానమంత్రి చేస్తున్న విమర్శలపై సీఎం రేవంత్ రెడ్డి ఘాటుగా రియాక్ట్ అయ్యారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు చేసిన పనులను వివరిస్తూ లేఖ రాశారు. కాంగ్రెస్ గ్యారెంటీలు అంటే గోల్డెన్ గ్యారెంటీలుగా ప్రజలు విశ్వసిస్తున్నారని ప్రధానికి వివరించారు. ఆ వివరాలను ఎక్స్ సోషల్ మీడియా అకౌంట్‌లో సీఎం రేవంత్ రెడ్డి పోస్టు చేశారు. రైతులను కాంగ్రెస్ పార్టీ హామీల పేరుతో నిలువునా మోసం చేసిందన్న ప్రధానమంత్రి విమర్శలను రేవంత్ రెడ్డి తిప్పికొట్టారు. ఇచ్చిన మాట ప్రకారం 22,22,067 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసినట్టు వివరించారు. రైతుల ఖాతాల్లో 17,869.22 కోట్లు రూపాయలు వేసినట్టు గుర్తు చేశారు. 2 లక్షల రూపాయల కంటే ఎక్కువ రుణం ఉన్న వారిని కూడా పరిగణలోకి తీసుకుంటున్నట్టు వెల్లడించారు. వారి త్వరలోనే రుణమాఫీ చేయబోతున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్కో హామీ అమలు చేస్తూ వస్తున్నామని వివరించారు. రుణమాఫీ విషయంలో కూడా కట్టుబడి మొదటి విడత రుణమాఫీని జులై 18న చేసినట్టు పేర్కొన్నారు. మొదటి విడతలో 11,34,412 మంది రైతుల ఖాతాల్లో 6034.97కోట్ల రూపాయలను వేశామని తెలిపారు. రెండో విడత కింద 6190.01 కోట్లు జమ చేశామని వివరించారు. ఆగస్టు 15న మూడో విడత 5644.24 కోట్లు విడుదల చేసినట్టు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని

గుర్తు చేశారు రేవంత్ రెడ్డి. అంకిత భావంతో వాళ్లకు ఇచ్చిన ప్రతి మాట అమలు చేస్తున్నామని తెలిపారు. వారిపై అప్పుల ఒత్తిడి లేకుండా చేయడమే ధ్యేయంగా పాలసీలు రూపొందిస్తున్నట్టు వెల్లడించారు. తెలంగాణలో రైతుల సంక్షేమాన్ని మరింతగా ముందుకు తీసుకెళ్లేందుకు మీ సహాయ సహకారాలు కావాలని ప్రధానమంత్రికి రాసిన లేఖలో రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇద్దరం కలిసి వారిలో ఆత్మవిశ్వాసం పెంపొదించే ప్రయత్నాలు చేద్దామని పిలుపునిచ్చారు.

సింగరేణి తెలంగాణకే తలమానికం..

బోనస్ చెక్కులు పంపిణీలో భట్టి విక్రమార్క

హైదరాబాద్: సింగరేణి తెలంగాణ రాష్ట్రానికే తలమానికమైన సంస్థ. సింగరేణిపై ఆధారపడి ఎన్నో వేల కుటుంబాలు జీవిస్తున్నాయి. సింగరేణి కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపేర్కొన్నారు. సోమవారం ప్రజాభవన్‌లో సింగరేణి కార్మికులకు దసరా బోనస్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. 2023-24 ఏడాదిలో సింగరేణి లాభం రూ.4,701 కోట్లు నమోదయ్యింది. సింగరేణి కార్మికులకు సంతోషంగా బోనస్ ప్రకటిస్తున్నాన్నారు. సింగరేణి కార్మికులకు రూ.796 కోట్లు బోనస్‌గా ప్రకటించాం. ఒక్కో కార్మికుడికి సగటున రూ.1.90 లక్షలు బోనస్ వస్తుంది. సింగరేణిలో శాశ్వత ఉద్యోగులు 41,837. సింగరేణిలో ఒప్పంద ఉద్యోగులకు కూడా బోనస్ ఇవ్వాలని నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తరపున సింగరేణి కార్మికులకు అవసరమైన అన్ని సదుపాయాలను ఏర్పాటుచేస్తామని ఆయన తెలిపారు. కార్మికులకు బోనస్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ప్రజాభవన్‌లో జరిగింది.

భారత్‌లో.. మందులకు లొంగని బ్యాక్టీరియా..?

ఐసీఎంఆర్ అధ్యయనంలో వెల్లడి..!

దిల్లీ: ఆసుపత్రుల్లో వచ్చే బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్లు భారత్‌లో మొండిగా తయారవుతున్నాయని భారత వైద్యపరిశోధన మండలి అధ్యయనంలో తేలింది. యాంటీబయాటిక్స్ చికిత్సకు ఇవి లొంగడం లేదని వెల్లడైంది. రక్తంలో ఇన్‌ఫెక్షన్ల (బీఎస్ఐ)కు ప్రధానంగా కారణమవుతున్న క్లెబ్సియెల్లా నిమోనియే, యాసినెటోబ్యాక్టర్ బౌమెనియై అనే సూక్ష్మజీవులు ఇమిపెనెమ్ అనే యాంటీబయాటిక్స్‌కు లొంగడం లేదని పరిశోధకులు తెలిపారు. వీటికితోడు రక్తంలో ఇన్‌ఫెక్షన్లను కలిగిస్తున్న స్టాఫిలోకోకస్ ఆరేయస్, ఎంటిరోకోకస్ ఫేషియంలు.. ఆక్సాసిలిన్, వాంకోమైసిన్ అనే యాంటీబయాటిక్స్‌కు లొంగడంలేదని గుర్తించారు. ఇవి బీఎస్ఐ ఇబ్బంది లేని రోగులపై మాత్రం పనిచేస్తున్నాయని శాస్త్రవేత్తలు తెలిపారు. ఆసుపత్రిలో చేరిన 48 గంటల తర్వాత రోగులకు ఏదైనా ఇన్‌ఫెక్షన్ తలెత్తితే దాన్ని ఆరోగ్యపరిరక్షణ కేంద్రంతో ముడిపడ్డ ఇన్‌ఫెక్షన్‌గా వర్గీకరిస్తారు. భారత్‌లోని 39 ఆసుపత్రుల్లో పరిశీలన అనంతరం ఐసీఎంఆర్ ఒక నివేదిక రూపొందించింది. ఇందులో బీఎస్ఐ, మూత్రాశయ ఇన్‌ఫెక్షన్లు, వెంటిలేటర్‌తో ముడిపడిన నిమోనియా వంటి వ్యాధుల తీరుతెన్నులపై దృష్టిసారించింది. దీని ప్రకారం.. యాసినెటోబ్యాక్టర్ ఎస్‌పీపీ అనే బ్యాక్టీరియా వల్ల వెంటిలేటర్‌తో ముడిపడ్డ నిమోని యా వస్తోంది. మూత్రాశయ ఇన్‌ఫెక్షన్లకు కారణమయ్యే ఈకోలి, క్లెబ్సియెల్లా నిమోనియే, యాసినెటో బ్యాక్టర్ బౌమానైల్లో యాంటీబయాటిక్ నిరోధకత ఎక్కువగా కనిపిస్తోంది. ఇవి కార్బాపెనెమ్ ఫ్లోరోక్వి నోలోన్స్,మూడోతరం సెఫాలోస్పోరిన్ అనే యాంటీ బయాటిక్స్‌కు లొంగడంలేదు. ఈకోలి బ్యాక్టీరియాతో వచ్చే రక్త సంబంధ ఇన్‌ఫెక్షన్లకు చికిత్స చేయడానికి పిపెరాసిలిన్-టాజోబ్యాక్టమ్ వంటి యాంటీబ యాటి క్స్‌ను వాడుతుంటారు. అయితే గత ఏడేళ్లలో ఇవి ఆసుపత్రుల్లోని రోగులపై సరిగా పనిచేయడం లేదు

ఇంటికి చేరిన జైనూర్ బాధిత మహిళ.. నూతన వస్త్రాలు బహుకరించిన సీతక్క

కుమ్రం భీం ఆసిఫాబాద్: కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలో ఆటో డ్రైవర్ దాడిలో తీవ్రంగా గాయపడి, గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ ఆదివాసీ మహిళ పూర్తిగా కోలుకోవడంతో ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. గత నెల రో జులుగా గాంధీ ఆసుపత్రిలో బాధిత మహి ళకు వైద్య చికిత్సలు అందిస్తున్నారు. బాధిత మహిళకు ఇన్ని రోజులుగా అందుతున్న వైద్య సహాయాన్ని పర్యవేక్షిస్తు వచ్చిన మంత్రి సీతక్క ఆసుపత్రికి వెళ్లి ఆమెను పరామర్శించారు. ఇంటికి వెలుతున్న బాధిత మహిళకు మంత్రి సీతక్క నూతన వస్త్రాలు, నగదు బహుకరించారు. డిశ్చార్జ్ సందర్భంగా భావోద్వేగ వాతావరణం నెలకొంది. తమ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న మంత్రి సీతక్కకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

జానీ మాస్టర్‌కు అత్యవసర బెయిల్ రద్దు చేయాలంటూ పోలీసుల పిటిషన్

హైదరాబాద్: అత్యాచారం కేసులో నిందితుడిగా ఉన్న కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ మధ్యంతర బెయిల్ రద్దు చేయాలని పోలీసులు కోర్టును కోరనున్నారు. ఈ మేరకు రంగారెడ్డి కోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారు. జానీ మాస్టర్ జాతీయ అవార్డు తీసుకునేందుకు ఈ నెల 6 నుంచి 9 వరకు మధ్యంతర బెయిల్‌ను ఇటీవల కోర్టు మంజూరు చేసింది. ఆయనకు అవార్డును తాత్కాలికంగా నిలిపివేసిన దృష్ట్యా బెయిల్ రద్దు చేయాలని పోలీసులు పిటిషన్ వేయనున్నారు. 2022 సంవత్సరానికి గాను జాతీయ ఉత్తమ కొరియోగ్రాఫర్‌గా జానీ మాస్టర్ ఎంపికయ్యారు. ఈ నెల 8న దిల్లీలోని విజ్ఞాన్‌భవన్‌లో పురస్కారం అందుకోవాల్సి ఉంది. అయితే తనపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడినట్లు ఓ సహాయ నృత్య దర్శకురాలు ఆయనపై ఇటీవల నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోక్సో కేసు నమోదు కావడంతో అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. ఈ అభియోగాల నేపథ్యంలో ఆయనకు ప్రకటించిన అవార్డును తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు, ఆహ్వానపత్రికను రద్దు చేస్తున్నట్లు నేషనల్ ఫిల్మ్ అవార్డు సెల్ ప్రకటించింది.

అమెరికాలోని వర్జీనియా నగరంలో వైభవంగా

దసరా, బతుకమ్మ వేడుకలు

వాషింగ్టన్: అమెరికా వాషింగ్టన్ డీసీలోని గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్, వాషింగ్టన్ డీసీ చాప్టర్ ఆధ్వర్యంలో దసరా, బతుకమ్మ వేడుకలు వైభవంగా జరిగాయి. వాషింగ్టన్ డీసీ పరిధి వర్జీనియాలోని అష్బర్న్ ఇండిపెండెన్స్ హై స్కూల్ ఆడిటోరియంలో నిర్వహించిన ఈ మెగా ఈవెంట్ కు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ సభ్యులతో కలిసి జ్యోతి ప్రజ్వాలన చేసి మంత్రి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన 7 వేలకు పైగా మంది ప్రవాసీయులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. మహిళలు, చిన్నారులు తీకొక్క పూలతో బతుకమ్మను పేర్చి ఆడి పాడారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..' అంటూ ఆడపడుచులు సామూహికంగా పాడుతూ, చప్పట్లు కొడుతూ కోలాటాలు, సాంప్రదాయ నృత్యాలుచేస్తూ.. లయబద్ధంగా కదులుతుంటే ఆడిటోరియం అంతటా సందడి నెలకొంది. వారిని అనుసరిస్తూ కుటుంబ సభ్యులు చప్పట్లు కొట్టారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు పోతురాజులు, హైదరాబాదీ బ్యాండ్ చేసిన సందడి అంతా ఇంతా కాదు. మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతితో పాటు తెలంగాణ సంస్కృతిని ప్రపంచం నలుమూలల ప్రతిబింబించేలా పండుగలు నిర్వహించుకోవడం

ఆయిల్‌పాం పెంపకం.. రైతులకు ఆదాయం

జఫర్‌గడ్, : వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలన్న ప్రధాన ఉద్దేశంతో ఆయిల్‌పాం తోటల పెంపకాన్ని ప్రభుత్వం ప్రోత్సహి స్తోంది. సాగుకు తక్కువ మొత్తంలో ఖర్చు కావడం, ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తుండడం, తెగుళ్ల బెడద పెద్దగా లేకపోవడం వంటి కారణాలతో రైతులు ఆయిల్‌పాం సాగు వైపు మొగ్గు చూపుతున్నారు. పలుచోట్ల రైతులు అంతర పంటలను సాగు చేస్తూ అదనపు ఆదాయం పొందుతున్నారు. ప్రభుత్వం ఆయిల్‌పాం సాగును ప్రోత్సహిస్తుండడంతో రైతులు సాగుపై ఆసక్తి చూపుతున్నారు. జిల్లాలో మూడేళ్ల కిందట ఆయిల్‌పాం మొక్కల పెంపకాన్ని చేపట్టారు. ఇప్పటి వరకు మొత్తం 5,880 ఎకరాల్లో ఆయిల్‌పాంను సాగు చేస్తున్నారు. ఈ ఏడాది కొత్తగా రైతులు ఇప్పటికే జిల్లాలో 200 ఎకరాల వరకు సాగుకు శ్రీకారం చుట్టినట్లు అధికారులు చెబుతున్నారు. ఈ ఏడాది జిల్లాలో 3వేల ఎకరాల్లో ఆయిల్‌పాం సాగు చేసేలా ఉద్యానశాఖ లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. ఆయిల్‌పాం సాగు వల్ల కలిగే ఆర్థిక ప్రయోజనాలు, మార్కెటింగ్ సౌకర్యం, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం వంటి అంశాలపై అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. ఆయిల్‌పాం సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వాలు రైతులకు పలు రాయితీలు ఇస్తున్నాయి. ఒక్కో మొక్క ఖరీదు రూ.193 కాగా, రాయితీ పోను రైతులు రూ.20 మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. మొదటి ఏడాది నుంచి నాలుగేళ్ల వరకు ఎకరానికి తోటకు వాడే ఎరువులు, పురుగు మందులు, నిర్వహణ ఖర్చుల కింద ఏటా రూ.2,100లతో పాటు అంతర పంటలు సాగు చేసుకునే వారికి మరో రూ.2,100 చొప్పున చెల్లిస్తారు. అంటే నాలుగేళ్లలో నిర్వహణ, అంతర పంటల కోసం ఎకరానికి రూ.16,800 చెల్లిస్తారు. ఈ పంట సాగుకు బిందు సేద్యం పద్ధతిలో నీరు అందించాల్సి ఉంటుంది. ఈ బిందు సేద్యానికి కూడా రాయితీ కల్పిస్తారు. ఆయిల్‌పాం సాగు చేస్తున్న రైతులకు ఏటా అందించే నిర్వహణ(ప్రోత్సాహక) నిధులు ఎట్టకేలకు విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికలు రావడం, కోడ్ అమలులో ఉండడం, ప్రభుత్వం మారిపోవడంతో గత ఏడాది నుంచి నిధులు రాకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.

సబ్ కలెక్టర్‌కు మెమోరాండం, ప్రమాదవశాత్తు అంగన్వాడి టీచర్ మృతి

కుటుంబానికి న్యాయం కోరుతూ ఏఐటీయూసీ, సిఐటియు ఆందోళన

మిర్యాలగూడ అక్టోబర్ 7 (నిజం న్యూస్)

మిర్యాలగూడ సబ్ కలెక్టర్ గారికి అంగన్వాడి టీచర్ టి. అనూష ప్రమాదవశాత్తు నాగార్జునసాగర్ ఎడమ కాలువలో పడి మృతి చెందిన ఘటనపై న్యాయం చేయాలని ఏఐటీయూసీ మరియు సిఐటియు ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, రావులవారి గూడెం గ్రామానికి చెందిన అనూష అంగన్వాడి సెంటర్ లో ఇంచార్జిగా విధులు నిర్వహిస్తుండగా, ఈ నెల 5వ తేదీ బతుకమ్మ సంబరాల అనంతరం తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో సాగర్ కాలువలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందినట్లు వివరించారు. అనూషకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఆమె కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని, వారికి ఆర్థిక సహాయం అందించి, ఆమె కుమారులు చదువు కోసం అవసరమైన ఖర్చు ప్రభుత్వమే భరించాలని నాయకులు డిమాండ్ చేశారు. అదనంగా, ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు, ఎందుకంటే అనూష కుటుంబానికి ప్రధాన ఆధారంగా పనిచేస్తోంది, ఆమె మృతి తో ఆ కుటుంబం దిక్కు తోచని పరిస్థితుల్లో ఉంది. నాయకులు డిమాండ్ చేసిన ముఖ్య విషయాలలో ఒకటి, ఆ కుటుంబానికి 20 లక్షల రూపాయలు నష్టపరిహారం, మరియు ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, ఎండి సయ్యద్, సిఐటియు నాయకులు మల్లు గౌతమ్ రెడ్డి, ఏఐటీయూసీ అంగన్వాడీ రాష్ట్ర కమిటీ సభ్యులు సూచిత, బైరెడ్డి రాణి, సబితా, భవాని, సక్కు, వనజ, వజ్రమ్మ, సిద్దమ్మ, పార్వతి, రాధాబాయ్, అరుణ, ధనలక్ష్మి, మాధవి, అలివేలు, లక్ష్మి, లలిత తదితరులు పాల్గొన్నారు.

ఇజ్రాయిల్ దాడులను ఆపాలి -నల్లగొండ జిల్లా ఎంసిపిఐయు సంఘీభావ ప్రదర్శనలు

మిర్యాలగూడ అక్టోబర్ 7 (నిజం న్యూస్).

వామపక్ష పార్టీల పిలుపుమేరకు నల్లగొండ జిల్లా ఎంసిపిఐయు కమిటీ ఆధ్వర్యంలో ఇజ్రాయిల్ దాడులను ఆపాలని, పాలస్తీనా ప్రజలకు మద్దతుగా సంఘీభావం ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు పాల్గొని, ఇజ్రాయిల్ దాడులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మట్టయ్య, జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, సహాయ కార్యదర్శి పోతుగంటి కాశి మాట్లాడుతూ, అమెరికా ఇజ్రాయిల్‌కు ఆయుధాల సరఫరాను వెంటనే నిలిపివేయాలని, పాలస్తీనా ప్రజలపై జరుగుతున్న హింసను నిలిపివేయాలని డిమాండ్ చేశారు."పాలస్తీనా ప్రజలు ఇజ్రాయిల్ దాడులతో అనేక కష్టాలు పడుతున్నారు. యుద్ధం ప్రారంభమైన అక్టోబర్ 7, 2023 నుంచి ఇప్పటి వరకు వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. లక్షలాది మంది నిరాశ్రయులయ్యారు," అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచదేశాలు ఈ దాడులను ఖండిస్తూ, శాంతిని కోరుతున్నప్పటికీ, అమెరికా తన స్వార్థ ప్రయోజనాల కోసం ఇజ్రాయిల్‌కు ఆయుధాలు సరఫరా చేస్తూ, మానవత్వాన్ని పణంగా పెడుతుందని మట్టయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు నాయకులు కిరణ్ ఇమ్మానియేల్, భారత్, వినయ్, రాజయ్య, హరీష్, మురళి, సందీప్ పాల్గొన్నారు.

నిరుపేదలను ఆపదలో ఆదుకుంటా

డి,ఎల్,ఫ్ ఫౌండేషన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు దాసరి లవ్లేష్

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్7,(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలంపుట్టపాక గ్రామంలో నిరుపేద కుటుంబం అయిన సుక్క మనెమ్మ,ఆనారోగ్యంతో మరణించారు.వాళ్ళ కుటుంబ సభ్యులను పరామర్శించి 10000,పదివేల రూపాయలు ఆర్థిక సహాయంగా డిఎల్ఎఫ్,ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్,పార్టీ రాష్ట్ర నాయకులు దాసరి లవ్లేష్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఆపదలో ఉన్న నిరుపేదలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు బంగారు వెంకటేష్,గంట నవీన్,సుక్క కృష్ణ,ఖమ్మం రాకేష్,చందు తదితరులు పాల్గొన్నారు..

వృద్ధులకి అండగా ఎలిమినేటి జంగారెడ్డి

వలిగొండ అక్టోబర్ 7 (నిజం చెపుతాం)

మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి గ్రామంలోని 9 మంది వృద్ధులు గంగాదారి బిక్షపతి, ఎరుకలి ఎల్లమ్మ, బండారి మీనమ్మ, గంగదారి ఇస్తారి, దుబ్బ పాపమ్మ, గంగదారి నర్సమ్మ, రేపాక కమలమ్మ, పాల్వంచ మల్లమ్మ, దొడ్డి నర్సమ్మ లకు దసరా పండుగ సందర్భంగా వంట సామాగ్రి, 25 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజెఆర్ ఫౌండేషన్ టీం సభ్యులు, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బీసీలకు అవకాశం కల్పించాలి..... జాజుల లింగంగౌడ్

మిర్యాలగూడ అక్టోబర్ 7 (నిజం న్యూస్)

మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బీసీలకు అవకాశం కల్పించాలని కోరుతూ మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గారికి వినతి పత్రం సమర్పించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన దగ్గర నుండి నేటి వరకు మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీకి చైర్మన్ గా 55 శాతానికి పైగా ఉన్న బీసీలకు అవకాశం రాలేదని ఈ దపా జనరల్ మహిళకు రిజర్వ్ అయినందున బీసీలకు అవకాశం కల్పించాలని కోరారు. గతంలో రెండుసార్లు జనరల్ స్థానాల్లో అగ్రకులాల వారికి అవకాశం కల్పించడం జరిగిందని. అంతేకాకుండా ఎస్సీలకు ఒకసారి ఎస్టీలకు ఒకసారి అవకాశం కల్పించారు గనుక ఈసారి జనరల్ మహిళలకు కేటాయించినందున జనరల్ మహిళ స్థానంలో బీసీలకు అవకాశం కల్పించి సామాజిక న్యాయం పాటించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

లక్ష్మీపురం గ్రామ పంచాయితీ కార్యాలయ ప్రారంభం

మిర్యాలగూడ అక్టోబర్ 7 (నిజం న్యూస్)

మిర్యాలగూడ మండలం లక్ష్మీపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) మరియు డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, "గ్రామ పంచాయితీ కార్యాలయం అనేది గ్రామాల్లో దేవాలయం లాంటిదని" అన్నారు. "ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి మొదటగా సంప్రదించేది పంచాయితీ కార్యాలయమే. అందుకే నాయకులు, అధికారులు ఎల్లప్పుడూ ప్రజల అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించడంపై దృష్టి పెట్టాలి" అని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

బంగారు మైసమ్మ తల్లి దేవాలయ శంకుస్థాపన

మిర్యాలగూడ అక్టోబర్ 7 (నిజం న్యూస్)

ఈరోజు దామరచర్ల మండలం తిమ్మాపురం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శ్రీ శ్రీ శ్రీ పిల్ల వాగు బంగారు మైసమ్మ తల్లి దేవాలయ శంకుస్థాపన భూమి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్), డి సి సి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, "బంగారు మైసమ్మ తల్లి దీవెనలతో అందరిపై సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, తల్లి దీవెన ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షతో ఈ దేవాలయ నిర్మాణం చేపట్టామని" పేర్కొన్నారు. అలాగే, డి సి సి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ, "బంగారు మైసమ్మ తల్లి చల్లని చూపు అందరిపై ఉండాలని, అందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని తల్లిని ప్రార్థిస్తున్నామని" అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

మిర్యాలగూడ నియోజకవర్గంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

మిర్యాలగూడ అక్టోబర్ 7 (నిజం న్యూస్)

ఈరోజు మిర్యాలగూడ పట్టణం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు మిర్యాలగూడ నియోజకవర్గ ఆడపడుచుల ఇంటి పెద్దన్నగా ఉన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ఇగ్వే శ్రీదివ్యకి కళ్యాణ లక్ష్మి చెక్కు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి బాపూజీ నగర్ 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ కొమ్మన నాగలక్ష్మి, 21వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పాతూరి ప్రసాద్, పాతూరి శరత్, మంగునాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, "మా ఆడపడుచుల ముఖాల్లో ఆనందాన్ని చూస్తున్నాం. ఇలాంటి సందర్భాలు మరెన్నో రావాలని కోరుకుంటున్నాం" అని తెలిపారు.

శాంతినగర్ నవరాత్రుల వేడుకలు -మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ కు సన్మానము

మిర్యాలగూడ అక్టోబర్ 7 (నిజం న్యూస్)

ఈరోజు శాంతినగర్ లో శ్రీ కనకదుర్గమ్మ గుడి వద్ద నవరాత్రుల సందర్భంగా ప్రతిష్టించిన అమ్మవారి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ గారిని కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వంగాల నిరంజన్ రెడ్డి, పొదిల వెంకన్న, ఖాదర్, కొమ్మన పట్టాభిరామ్, పగిడిమర్రి నాగేందర్, సముద్రాల వినయ్, కోల నాగరాజు, వేముల దుర్గారావు, బంటు వంశీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ మాట్లాడుతూ, "శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి దయతో మిర్యాలగూడ పట్టణ ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నాను. అమ్మవారి ఆశీస్సులతో ఈ పట్టణం అభివృద్ధి చెందాలని నా ఆకాంక్ష" అని చెప్పారు.

పల్సర్ 220 నూతన వాహనాన్ని ప్రారంభించిన సిద్దు నాయక్

మిర్యాలగూడ అక్టోబర్ 7 (నిజం న్యూస్)

దామరచర్ల మండలంలోని కేజేఆర్ కాలనీ గ్రామ పంచాయతీకి చెందిన ఘని పల్సర్ 220 నూతన వాహనాన్ని సిద్దు యువసేన మిర్యాలగూడ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిద్దు నాయక్ మాట్లాడుతూ, "ఘని ఇలాంటి మరెన్నో విజయాలను అందుకోవాలని మనస్ఫూర్తిగా భగవంతుని ప్రార్థిస్తున్నాను" అని అన్నారు. ఈ వేడుకలో గ్రామస్థులు, యువత, మరియు ఇతర అతిథులు పాల్గొని ఘనంగా జరిపించారు. ఘని ఈ వాహనం ద్వారా మరిన్ని అద్భుతాలను సాధించాలని ఆకాంక్షించారు.

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం :ఎడ్ల రామ్ రెడ్డి

- సాదువెల్లి చెరువు నిండడంతో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చిత్రపటానికి పాలాభిషేకం
- రైతుల ముఖాల్లో వెళ్ళు విరిసిన ఆనందం..సుంకే ప్రసాద్

యాదగిరిగుట్ట,అక్టోబర్7(నిజంచెపుతాం) కరువు నేలకు సాగు, త్రాగునీటిని తీసుకొచ్చిన ఘనత ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు చెందుతుందని సాదువెల్లి తాజా మాజీ ఎంపీటీసీ ఎడ్ల రామ్ రెడ్డిఅన్నారు. సాదువెల్లి చెరువు నిండి అలుగు పారుతుండడంతో సోమవారం రైతులతో కలిసి చెరువు వద్ద ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గోదావరి జలాలు గంధమల చెరువు నుండి పొట్టి మరి వాగులోకి విడుదల చేయడంతో యాదగిరిగుట్ట మండలం గౌరాయపల్లి చెరువుకు నీటిని మళ్ళించడానికి,ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని షట్టర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గొలుసుకట్టు చెరువులైన గౌరాయపల్లి, సాదువెల్లి, కాచారం చెరువులుకు నీటిని విడుదల చేయడంతో చెరువులు కుంటలు జలకల సంతరించుకున్నాయని గోదావరి జలాలు ఇక్కడి రావడంతో రైతులు వర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ ఘనత అని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శ్రమ ఫలితంగానే ఆలేరు నియోజకవర్గానికి తాగునీరు సాగు నీరు వస్తున్నయన్నారు. నియోజకవర్గ అభివృద్ధి చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ తప్పుడు ఆరోపణలుచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం గ్రామ శాఖ అధ్యక్షుడు పులగం రవి,కాంటెస్టెడ్ సర్పంచ్ సుంకే ప్రసాద్,డొంకెన బాలరాజు గౌడ్,మండల కార్యదర్శి డొంకెన గణేష్ నాయకులు డొంకెన పాండుగౌడ్, మహేందర్ గౌడ్, కొంగరి నరహరి,లక్ష్మయ్య గౌడ్, జాలిగం వెంకట్ నర్సు, మార్గం ప్రవీణ్ మరియు రైతులు పాల్గొన్నారు.

పాఠశాల క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆలేరు అక్టోబర్ 7 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని సాయి గూడెం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు 5 లక్షల రూపాయలతో నిర్మించిన క్రీడా ప్రాంగణాన్ని ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు సాయి గూడెం గ్రామవాసి బయ్య జ్ఞానేందర్ ఆలేరు ప్రభుత్వ విప్ శాసన సభ్యులు ఐలయ్య ఆదేశాల మెరకై తాను పుట్టిన గ్రామానికి సేవ చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తయారు చేయాలనే లక్ష్యంతో 5 లక్షల రూపాయలతో చిన్న అడవి లాగ ఉన్న పాఠశాల ప్రాంగణాన్ని పూర్తిగా ఆధునికరించి లైట్లు,షటిల్,వాలీబాల్ మరియు క్రికెట్ క్రీడా సామాగ్రిని అందించిన బయ్య జ్ఞానేందర్ ను ప్రత్యేకంగా అభినందించారు. బయ్య జ్ఞానేందర్ ను ఆదర్శంగా తీసుకుని యువత గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. క్రీడా ప్రాంగణం కోసం 5 లక్షల రూపాయలు విరాళం ఇచ్చిన జ్ఞానేందర్ మాట్లాడుతూ తాను జన్మించిన గ్రామానికి సేవ చేయాలనే ఆలోచనతో తన తండ్రి బయ్య అంజయ్య స్మారకర్థం పాఠశాల ప్రాంగణాన్ని ఆధునికరించినట్టు తెలిపారు. గ్రామంలోని పాఠశాల విద్యార్థులు యువత ఈ క్రీడా స్థలాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంజీవరెడ్డి,ఆలేరు ఎక్స్ ఎంపీపీ అశోక్,ఆలేరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏజాజ్,ఆలేరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వరరాజు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు మూల తిరుపతిరెడ్డి,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బొడ్డు కవిత,పాఠశాల ఉపాధ్యాయురాలు రాణి,పాల సెంటర్ అధ్యక్షులు ఊదరి రాములు,మైల శ్రీశైలం,సాయి గూడెం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లమాస రమేష్ గౌడ్,ఉపాధ్యక్షులు గ్యార సురేష్,ప్రధాన కార్యదర్శి బొడ్డు మల్లేష్,కోశాధికారి రామోజు రమేష్,కార్యదర్శి గజ్జెల శేఖర్,జాయింట్ సెక్రెటరీ ఎండీ. మక్బూల్,వెంకటేష్,ఉపేందర్,లక్ష్మణ్,వెంకటేష్,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు భీమ గాని సాయిరాం,మల్లేష్,నాగరాజు,శివ, రాము,సాగర్,వరప్రసాద్, చంటి,సాగర్ ,కర్ణాకర్,అనిల్,కసాయిగూడెం డాన్స్ మాస్టర్ వేణు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

చెరువులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

యాదగిరిగుట్ట,అక్టోబర్7(నిజంచెపుతాం)యాదగిరిగుట్ట పట్టణం గుండ్లపల్లి పరిధిలో ఉన్న నల్ల చెరువులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం సోమవారం ఉదయం లభ్యమైంది.శవం నీటిపై తేలియాడుతుండగా స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు వెళ్లి పరిశీలించారు.అనంతరం బయటకుతీసి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచారు. కాగా మృతుడి వయస్సు40- 45 సంవత్సరాలు ఉంటుందని ఒంటిపై నలుపు రంగు జీన్స్ ప్యాంట్, ఎడమ చేతి పై ఎమ్మెల్యే అని పచ్చబొట్టు,రెండు చెవులకు రింగ్స్ ఉన్నాయని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రమేష్ కుమార్ తెలిపారు.

వెటర్నరీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలి

-సిపిఎం డిమాండ్

వలిగొండ అక్టోబర్ 7 (నిజం చెపుతాం)మొగిలిపాక గ్రామంలో వెటర్నరీ హాస్పిటల్ ను వెంటనే ఏర్పాటు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి జిల్లా నాయకులు మామిడి వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం రాత్రి మొగిలిపాక గ్రామంలో మొగిలిపాక గోపాల్ అధ్యక్షతన జరిగిన సిపిఎం 13వ శాఖ మహాసభలో వారు మాట్లాడుతూ మొగిలిపాక గ్రామంలో వెటర్నరీ హాస్పిటల్ అందుబాటులో లేక రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, పశువులతోపాటు గొర్రెలు, మేకలకు వివిధ రకాల వ్యాధులు ఇబ్బందులు వచ్చినప్పుడు వెటర్నరీ డాక్టర్ అందుబాటులో లేక ఇతర గ్రామాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ప్రభుత్వం వెంటనే వెటర్నరీ హాస్పిటల్ ఏర్పాటు చేసి డాక్టర్ను అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామంలో ఇంగ్లీష్ మీడియం పాఠశాలను ప్రవేశపెట్టి పాఠశాల మూతపడకుండా కాపాడాలని పేద విద్యార్థులకు ప్రభుత్వ విద్య అందుబాటులో ఉండే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. వెలువర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు అనుసంధానంగా మొగిలిపాకలో సబ్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని, గ్రామంలోని పేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని అర్హులుగా ఉండి రేషన్ కార్డులు పెన్షన్లు లేని పేదలందరికీ రేషన్ కార్డులు పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కార్యదర్శిగా గుండెపూరి నరసింహను ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభలో సిపిఎం శాఖ సహాయ కార్యదర్శి సంగి శ్రీనివాస్, నాయకులు మొగిలిపాక జంగయ్య, మర్ల నరసింహ, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను భారత సమాజం ముక్తకంఠంతో ఖండించాలి

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 07(నిజం చెపుతాం)

పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులను వ్యతిరేకిస్తూ సోమవారం రోజు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో భువనగిరి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ మాట్లాడుతూ... పాలస్తీనా ప్రజలకు అండగా,ఇజ్రాయిల్ దుశ్చర్యలను భారత సమాజం ముక్తకంఠంతో ఖండించాలని అన్నారు,పాలస్తీనా ప్రజలపై మారణ హోమం రోజు రోజుకు తీవ్రతరం అవుతుందని ఏడాదిగా లక్షలాదిమంది పాలస్తీనా ప్రజలు మృత్యువాత పడుతున్నారని అన్నారు అంతర్జాతీయ చట్టాలు మానవతా పరిస్థితులను పూర్తిగా విస్మరించడంతో ఇజ్రాయిల్ రాజ్య హింస విస్తరిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. పాలస్తీనాలో న్యాయం కోసం పోరాటానికి ప్రపంచ దేశాలు అవిశ్రాంతంగా అలుపెరుగని పోరాటం చేయాల్సిన అవసరం ఉన్నదని,ఇతర ప్రగతిశీల వ్యక్తులు సంఘాలు సంఘీభావం తెలపాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఈ విధానంపై స్పష్టమైన ప్రకటన చేసి పాలస్థినాలో శాంతి నెలకొల్పేందుకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు సోమన సబిత, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్, సిపిఐ భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య,పట్టణ సహాయ కార్యదర్శి చింతల మల్లేశం,పట్టణ కార్యవర్గ సభ్యులు చొప్పరి సత్తయ్య, మండల కౌన్సిల్ సభ్యులు చిక్క బిక్షపతి, అబ్బులు,నాయకులు చిక్క నరసయ్య,విద్యార్థి నాయకులు సుమన్, సూరారం కళ్యాణ్, సిహెచ్.ధనుష్, మనోధర్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ కుటుంబానికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పరామర్శ

రాజాపేట,అక్టోబర్7(నిజంచెపుతాం)

రాజపేట మండలం కాల్వపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గుంటి(చదువు) కమలమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా సోమవారం వారి కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు అందెం సంజీవరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంజ నరేష్,నాయకులు ఇంజ మహేష్, కళ్లెం పాండు, కాకల్ల శ్రీకాంత్, రఘు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర ధరల నియంత్రణలో ప్రభుత్వాలు విఫలం

నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలి

సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ.జాహంగీర్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 07(నిజం చెపుతాం)

నిత్యావసరాల వస్తువుల ధరల నియంత్రణలో, ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని, పండుగ రోజుల్లో కూడ, పేద ప్రజలు, ఏమి కొనలేని పరిస్థితి ఏర్పడిందని, ప్రభుత్వాలు ధరల నియంత్రణ కు, చర్యలు చెప్పట్టాలని, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ జాహంగీర్ ప్రభుత్వాలను డిమాండ్ చేసారు. సిపిఎం పార్టీ 8వ మోత్కూర్ మండల మహాసభ పాలడుగులో పసునూరి చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగింది. గ్రామ పార్టీ నిర్మాణానికి కృషి చేసి,అమరులైన, కామ్రేడ్ కొంపల్లి రామచంద్రు, ముక్కాముల యాదయ్య,బరిగేల శ్రీరాములు,దడిపల్లి లచ్చయ్య, గార్లకు, నివాళులు అర్పించిన అనంతరం,జిల్లా కార్యదర్శి ఎండీ జాహంగీర్ గారు మాట్లాడుతూ...అంతర్జాతీయ మార్కెట్లో, కృడాయిల్ ధరలు తగ్గినప్పటికి,కేంద్ర ప్రభుత్వం డీజిల్, పెట్రోల్, ధరలు తగ్గించక పోవడంతో,అయిల్ కంపెనీలు కోట్ల రూపాయల లాభాలు దండు కుంటున్నాయని, కానీ,పెరిగిన పెట్రోల్, డీజిల్,ధరలు తగ్గక పోవడంతో,ప్రజలు నిత్యం వాడుకునే కూరగాయలు, ఆహార దాన్యాలు,ఇతర నిత్యావసర సరుకుల ధరలు పెరిగి,పండుగ రోజుకూడ పేదప్రజలు ఏమి కొనలేని పరిస్థితి నెలకొందని అన్నారు. అయిల్ కంపినీల లాభాలకోసం,ప్రజలపై మోడీ ప్రభుత్వం, బారాలు వేయడం దారుణమని విమర్శించ్చారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,కల్లూరి మల్లేశం,జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి,మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు,రైతు సంఘం జిల్లా నాయకులు పైళ్ల రాంరెడ్డి,రాచకొండ రాములమ్మ,మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్,పానుగుల రమేష్,కురిమేటి యాదయ్య, కొంపల్లి ముత్తమ్మ,మామిడి కృష్ణ, పిట్టల చంద్రయ్య, పాటి శ్రీనివాస రెడ్డి,వెండి యాదగిరి,కొంపల్లి గంగయ్య,చింతకింది సోమరాజు పాల్గొన్నారు.

రాజాపేట మండలంలో కొనసాగుతున్న బీజేపీ సభ్యత్వ నమోదు

రాజపేట ,అక్టోబర్ 7(నిజంచెపుతాం)

భారతీయ జనతా పార్టీ రాజపేట మండలం 98 బూతుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమవారం కొనసాగించారు. సభ్యత్వం చేయడానికి రైతులు యువకులు ముందుకొచ్చారు. ఈ కార్యక్రమం భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గాండ్ల నర్సింగరావు,ఓబీసీ మోర్చా నాయకులు చల్మల్లపల్లి లక్ష్మణ్, సభ్యత్వ ప్రముఖు దాచేపల్లి శ్రీనివాసులు, సత్యనారాయ,బేడిద కృష్ణ,సోమసాని అశోక్,పెంట నాగరాజు,పాండవుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 07(నిజం చెపుతాం)

అక్టోబర్ 18న బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బొలగాని జయ రాములు కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు..కేజీ కేఎస్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాడి 10 సంవత్సరంలు పూర్తి చేసుకున్న సందర్భంలో కల్లుగీత కార్మిక సంఘం పదేండ్ల ప్రయాణం పేరుతో నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సుకు యాదాద్రి భువనగిరి జిల్లా నుండి కల్లు గీత కార్మికులు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు పిలుపునిచ్చారు.

సోమవారం రోజున స్థానిక వైయస్సార్ ఫంక్షన్ హాల్ లో కల్లుగీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆఫీస్ బేరర్ సమావేశం సంఘం జిల్లా అధ్యక్షులు రాగిరు కృష్ణయ్య గారి అధ్యక్షతన జరిగింది. ఇట్టి సమావేశంలో పాల్గొన్న జయ రాములు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ఏర్పాడి 10 సంవత్సరంలు పూర్తి అయితున్న కల్లు గీత కార్మికుల జీవితాలలో ఎలాంటి మార్పు రాలేదని ప్రభుత్వాలు మారిన గీతన్నల తలరాతలు మార్త లెవని ప్రభుత్వాలు కల్లు గీత కార్మికుల సంక్షేమానికి అధిక నిధులు కేటాయించకపోవడం కేటాయించిన నిధులు ఖర్చు చేయకపోవడం కల్లు గీత కార్మికుల జీవితాలలో ఎలాంటి మార్పు లేదని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది మాసాలు పూర్తి చేసుకున్న సందర్భంలో ప్రభుత్వం కల్లు గీత కార్మికుల సంక్షేమానికి అధిక నిధులు కేటాయించి వృత్తి రక్షణ కోసం.గీత కార్మికుల యువత ఉపాధి అవకాశాలు మెరుగు కోసం చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని తెలిపారు.గీత కార్మికులందరికీ మోటర్ బైక్ లు ఇవ్వాలని. గీత కార్మికులు సహజ మరణం పొందిన ఎక్స్గ్రేషియా వచ్చే విధంగా గీతన్న బీమా పథకాన్ని అమలు చేయాలని. ప్రతి గీత కార్మికుల కుటుంబానికి రెండు లక్షల రూపాయల సబ్సిడీ రుణం ఇవ్వాలని. ఎక్స్గ్రేషియా పదిలక్షలకు పెంచాలని 18 డిమాండ్లతో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని ఈ సదస్సుకు యాదాద్రి భువనగిరి జిల్లా నుండి అధిక సంఖ్యలో గీత కార్మికులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు రాగీర్ కృష్ణయ్య,రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య,గాజుల ఆంజనేయులు,బత్తిని బిక్షం,దూపటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

సాదువెల్లి అద్వానంగా డ్రైనేజీ వ్యవస్థ

యాదగిరిగుట్ట,అక్టోబర్ 7(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట మండలం సాదువెల్లి గ్రామంలో మురుగునీటి వ్యవస్థ వస్తవ్యస్తంగా మారింది. అధికారుల నిర్లక్ష్యం కారణంగా డ్రైనేజీ నీరు రోడ్లపై పారుతుంది.దీంతో దుర్గంధం వాసనతో, దోమలతో ప్రజలు రోగాల బారిన పడి అనారోగ్యానికి గురవుతున్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి మురుగునీరు రోడ్లపై రాకుండా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు.

దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు..

మోటకొండూరు: అక్టోబరు 07(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలోని సోమవారం రోజు దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హనుమాన్ దేవస్థానం వద్ద నవ రాత్రులు కొలువు తీరుతున్నటువంటి దుర్గామాత మహాచండీ దేవిగా దర్శనమిచ్చారు. భక్తులు దుర్గామాతకు పూజలు నిర్వహించారు. ప్రతి రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. హనుమాన్ భక్త భజన మండలి సభ్యులు దుర్గామాత మాలాధారణ వేసిన సభ్యులు గ్రామ ప్రజలు తది తరులు పాల్గొన్నారు.

కుర్రారం ఇసుక ట్రాక్టర్లకు అనుమతి నిరాకరణ

రాజాపేట,అక్టోబర్ 7 (నిజంచెపుతాం) రాజపేట మండలం కుర్రారం గ్రామానికి చెందిన కొందరు ట్రాక్టర్ల యజమానులు ఇసుక రవాణా అనుమతి కోసం రాజపేట తహసీల్దార్ కార్యాలయానికి వెళ్ళగా నిరాకరించినట్లు తహసిల్దార్ కార్యాలయ ఉద్యోగులు తెలిపారు. ఇటీవల ఇండ్ల నిర్మాణం కోసం ఇసుక రవాణా అనుమతి తీసుకున్న నాలుగు ట్రాక్టర్ల యజమానులు ఇష్టారాజ్యంగా అక్రమంగా ఇసుక రవాణా చేసి డంపు చేసిన విషయం జిల్లా కలెక్టర్ వరకు వెళ్లి రెవెన్యూ అధికారులకు పెద్ద తలనొప్పి మారడంతో కురారం గ్రామ ట్రాక్టర్లకు ఇసుక అనుమతి ఇవ్వబోమని వారు నిర్ణయించుకున్నారు.

మదర్ డైరీ చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన గుడిపాటి మధుసూదన్ రెడ్డి

తుర్కపల్లి,అక్టోబర్7 (నిజం చెపుతాం) :

మదర్ డైరీ చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన గుడిపాటి మధుసూదన్ రెడ్డిని తుర్కపల్లి మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు. తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామానికి చెందిన గుడిపాటి మధుసూదన్ రెడ్డి మదర్ డైరీ చైర్మన్ కావడం మండల ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. సన్మానించిన వారిలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు బొత్త రాములు, రాజారాం నాయక్, మాజీ ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్ యాదవ్, మోహన్ బాబు నాయక్, ఓ బి సి సెల్ మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్, ఉపసర్పంచ్ సముద్రాల వెంకటేష్ ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తుర్కపల్లిలో బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు

తుర్కపల్లి, అక్టోబర్ 7(నిజం చెపుతాం) :

తుర్కపల్లి మండలంలో గిరిజన మోర్చా ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు కళ్యాణ్ నాయక్, జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు కిషన్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు శత్రు నాయక్ ,గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు రాము నాయక్, మాజీ మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, నాయకులు శ్రీను నాయక్ ,నరేందర్ నాయక్, భూక్య నరేష్ నాయక్, శంకర్ నాయక్, భాస్కర్, సాయికుమార్, భాను, శ్రీకాంత్ నాయక్ పాల్గొన్నారు.

నకిలీ బ్యాంక్ అధికారులుగా చెలామణి అవుతూ,రైతులను మోసం చేస్తున్న నిందితుల అరెస్టు

మిర్యాలగూడ అక్టోబర్ 7 (నిజం న్యూస్)నకిలీ బ్యాంక్ అధికారులుగా చెలామణి అవుతూ,రైతులను మరియు వ్యాపారస్తులను మభ్యపెడుతూ తక్కువ వడ్డీ రేటుకి రుణాలు ఇప్పిస్తాము అని మోసం చేస్తున్న నిందితులను అరెస్టు చేసిన నల్లగొండ జిల్లా పోలీసు..-జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్.మొత్తం 7 మండలాలకు చెందిన 28 మంది రైతులను మోసం.అమాయక రైతుల వద్ద నుండి దాదాపు 26 లక్షల రూపాయలు వసూలు చేసిన నిందితులు.

ఏడుగురు నిందితులు అరెస్టు

నిందితుల వివరాలు:-1. కట్టెబోయిన పరమేష్ తండ్రి లింగయ్య, వయస్సు: 42 సం లు, కులం: యాదవ్, వృత్తి: వ్యవసాయము, గ్రామం వెలుగూడెం గ్రామము, పెద్దవూర మండలము (రైతుల దగ్గరకి వెళ్ళి రుణాలు ఇప్పిస్తానని చెప్పే వ్యక్తి).2. మమ్ముల జ్యోతి స్వరూప్ ఏ మణి ఏ రాజేష్ తండ్రి రాజ శేఖర్, వయస్సు: 34 సం లు, కులము: తెలగ, వృత్తి: వ్యవసాయము %డ% ఎంఆర్ఎఫ్ టైర్స్ రిబటన్ బిజినెస్, గ్రామం జంకుతండా , వెంకటాద్రిపాలెం గ్రామము, మిర్యాలగూడ మండలము, గ్రామం తులనమ్మ హెరీటల్, సూర్యపేట టౌన్ (నకిలీ బ్యాంక్ అధికారిగా నటించిన వ్యక్తి.3. షేక్ వజీర్ తండ్రి మాధార్, వయస్సు: 40 సంలు, కులం: ముస్లిం, వృత్తి: వ్యవసాయము, గ్రామం ఏపీ లింగోటం గ్రామము, నార్కెట్ పల్లి మండలము (రైతుల ఫీల్డ్ ఎంక్వయిరీ చేసి డాక్యుమెంటరీ తయారు చేసే వ్యక్తి). (పరారీలో)4. కొండా శ్రీను ఏ శ్రీనివాస్ తండ్రి చంద్రయ్య, వయస్సు: 40 సం లు, కులం: మాదిగ, వృత్తి: వ్యవసాయము, గ్రామం చిరుమర్తి గ్రామము, మాడ్గులపల్లి మండలము (నకిలీ బ్యాంక్ అధికారిగా నటించిన వ్యక్తి).5. గోగుల సురేశ్ ఏ రమేశ్ తండ్రి లింగయ్య, వయస్సు: 28 సంలు, కులం: వడ్డెర, వృత్తి కార్ డ్రైవరు, గ్రామం గవర్నమెంట్ ప్రైమరీ స్కూల్ బాక్ సైడ్ (బాపూజీ నగర్, మిర్యాలగూడ) (నకిలీ బ్యాంక్ అధికారిగా నటించిన వ్యక్తి).6. చిలుముల సైదులు తండ్రి సత్యం, వయస్సు: 35 సం లు, కులం మాదిగ, వృత్తి: వ్యవసాయము, గ్రామం జప్తివీరప్ప గూడెం గ్రామము, మిర్యాలగూడెం మండలము (నకిలీ బ్యాంక్ అధికారిగా నటించిన వ్యక్తి).7. పల్లెబోయిన నాగరాజు ఏ నాగార్జున తండ్రి చిన రామలింగయ్య, వయస్సు: 32 సం లు, కులం: యాదవ్, వృత్తి: వ్యవసాయము. గ్రామం తెప్పలమడుగు గ్రామము, పెద్దవూర మండలము (ఏ-1 పరమేష్ కి బందువు మరియు పరమేష్ తో పాటు రైతుల దగ్గరకి రుణాలు ఇప్పించుట కొరకు వెళ్ళే వ్యక్తి).8. ముప్పిడి సైదులు తండ్రి లింగయ్య, వయస్సు: 35 సం లు, కులం: మాదిగ, వృత్తి: ఫ్లవర్ డెకోరేషన్, గ్రామం అంబేత్కర్ కాలనీ, నార్కెట్ పల్లి గ్రామము %డ% మండలము (రైతుల ఫీల్డ్ ఎంక్వయిరీ చేసి డాక్యుమెంటరీ తయారు చేసే వ్యక్తి) కేసు వివరాలు. జిల్లాలో గత కొంత కాలంగా పైన తెలిపిన నిందితులు నకిలీ బ్యాంక్ అధికారులుగా చెలామణి అవుతూ రైతులకు వద్దకు వెళ్లి వారి యొక్క భూములను తనఖాగా పెట్టుకొని తక్కువ వడ్డీ రేట్లకే బ్యాంక్ నుండి ఎక్కువ మొత్తంలో రుణాలు ఇప్పిస్తామని, వివిధ బ్యాంక్లలో పనిచేస్తున్న అధికారులుగా నటిస్తూ నల్గొండ జిల్లాలోని పెద్దవూర, తిరుమలగిరి (ఎస్), నిడమానూర్, నేరేడుగొమ్ము, దేవరకొండ మరియు పిఏ పల్లి మండలాలలోని అమాయక రైతుల నుండి రుణాలు ఇవ్వుటకు ముందుగా రైతుల వద్ద నుండి లక్షల్లో డబ్బులు వసూలు చేసుకొని మరియు హాలియా మండలంలోని ఒక వ్యాపారికి సోషల్ వెల్ఫర్ నుండి ఆదిక మొత్తంలో లోన్ ఇప్పిస్తామని నమ్మించి ఇప్పించకుండా ఒక ముఠాగా ఏర్పడి మోసము చేస్తున్న నిందితులను పెద్దవూర పోలీ సు వారు పట్టుకొని వారి నుండి ప్రస్తుతానికి ఒక లక్షా అరవై అయిదు వేల రూపాయలు మరియు రైతుల నుండి వారు తీసుకున్న పట్టాదారు పాసుపుస్త కాలు మరియు అగ్రిమెంట్ డాక్యుమెంట్స్ ను స్వాధీనము చేసుకొని నిందితులను రిమాండ్ కి తరలించారు. పైన తెలిపిన మండలాలలో నిందితులు రైతుల వద్ద నుండి మరియు వ్యాపారస్తుల నుండి వసూలు చేసిన మొత్తం 25 లక్షల 7 వేల రూపాయలు. ఈ మొత్తం నగదుని కోర్ట్ అనుమతితో నిందితులను కస్టడీలోకి తీసుకొని రికవరీ చేసామని తెలిపారు.

ఊరే వారి డోలారోహణ మహోత్సవం

చిరంజీవిని ఆశీర్వదించిన మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్

మిర్యాలగూడ అక్టోబర్ 7 (నిజం న్యూస్)

ఈ రోజు 28వ వార్డు లో వాసవి భవాన్ లో మన మిత్రుడు ఊరే రాము, ప్రశాంతి దంపతుల కుమారుని డోలారోహణ మహోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంలో ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ గారు చిన్నారిని ఆశీర్వదించి, కుటుంబానికి శుభాకాంక్షలు అందించారు. "బాలుడికి దైవ ఆశీస్సులు కలిగేలా, ఆయుష్షు సంపద కలిగి కుటుంబానికి అభివృద్ధి కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా," అని భార్గవ్ గారు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సాదేఖాబేగం ఖాదర్ గారు, కీసరి ప్రసాద్, డీజే వెంకట్ తదితరులు పాల్గొన్నారు. అందరూ కలిసి వేడుకలను మరింత జోషంగా, ఆనందభరితంగా జరిపారు.

ఐక్యమత్యమే మహా బలం

హుజూర్ నగర్ అక్టోబర్ 7 నిజం చెపుతాం

హుజూర్నగర్ న్యూ లైఫ్ చర్చి లో హుజూర్నగర్ మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇప్పటివరకు రెండు కమిటీలుగా కొనసాగిన హుజుర్నగర్ మండల పాస్టర్లు దైవ ప్రేరేపణ తో ఏకాభిప్రాయంతో రెండుగా ఉన్న కమిటీలను రద్దు చేసి ఒక్కటే కమిటీగా కలసిపోయి ఐక్యతను చాటుకున్నారు ఈ యొక్క సమావేశం నియోజకవర్గ అధ్యక్షుడు పాస్టర్ కృపానందం అధ్యక్షతన జరిగింది పాస్టర్ సుధాకర్ పాస్టర్ డేవిడ్ రాజు పాస్టర్ దేవ సహాయం పాస్టర్ ఎంపౌలు ను కోర్ కమిటీ పెద్దలుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ప్రెసిడెంట్ గా పాస్టర్ పీటర్ హానోక్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పాస్టర్ ఆమోస్ వైస్ ప్రెసిడెంట్ గా పాస్టర్ జాషువా ప్రధాన కార్యదర్శి గా పాస్టర్ పిట్ట మోజెస్ సహాయ కార్యదర్శిగా పాస్టర్ మోజస్ పాల్ ట్రెజరర్ గా పాస్టర్ ధన్ పాల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా పాస్టర్ నూక పొంగు ప్రభు కిరణ్ పాస్టర్ మంద ఇస్రాకు పాస్టర్ కుర్రి ఆశీర్వాదం ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మండల పరిధిలో సేవ చేస్తున్న సుమారుగా 50 మంది పాస్టర్స్ పాల్గొన్నారు. గరిడేపల్లి మాజీ అధ్యక్షుడు పాస్టర్ దేవదానం నేరేడుచర్ల అధ్యక్షుడు పాస్టర్ జాన్సన్ పాలకవీడు మండల అధ్యక్షుడు దేవ బిక్షం పాల్గొన్నారు అంతేకాకుండా స్థానిక కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ మరియు మునిసిపల్ వైస్ చైర్మన్ సంపత్ రెడ్డి పాల్గొని క్రైస్తవుల అవసరతలలో ప్రభుత్వము నుండి రావలసిన పథకములను మంత్రి తో మాట్లాడి అందరికీ మేలు కలిగేటట్లుగా చూస్తామని రాబోయే రోజుల్లో సెమీ క్రిస్మస్ ఘనంగా నిర్వహించడానికి మంత్రి సహకారంతో మా వంతుగా మేము కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

నేరేడుచర్ల శివాలయంలో విజయ దుర్గ. ఆలయంలోశ్రీ మహాచండీదేవిగా దర్శనమిచ్చిన దుర్గామాతను దర్శించుకుంటున్న భక్తులు...

శ్రీ మహా చండీ దేవిగా దర్శనమిచ్చిన దుర్గమ్మ

నేరేడుచర్ల, 7 (నిజం చెపుతాంన్యూస్) :

దేవి శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా నేరేడుచర్ల విజయదుర్గా ఆలయం, అన్నపూర్ణ విశ్వేశర ఆలయంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సోమవారం ఐదవ రోజు శ్రీ విజయదుర్గా ఆలయంలో ఆలయ పూజారీ శ్రీనివాస చార్యులు, శివాలయంలో ఉగ్రదండి శివప్రసాద్ శర్మలు అమ్మవారిని శ్రీ హామ చండి దేవిగా అలకరించి నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శించుకున్నారు. భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను ఆలయ కమిటీ చైర్మన్లు కొణతం ఆదిరెడ్డి, రాచకొండ రామకోటేశ్వరరావు, అధ్యక్షులు కొణతం చిన్నవెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగండ్ల శ్రీధర్, కోశాధికారి రాచకొండ రామ్మోహన్రావు, ఉపాధ్యక్షులు -కర్రీ సూర్యనారాయణ రెడ్డి, సభ్యులు కొణతం కృష్ణా రెడ్డి మహిళలు భక్తులుతదితరులు పాల్గొన్నారు.

పట్టుకున్న సరుకునే.. అమ్ముకున్న ఎక్సైజ్ శాఖ అధికారులు?

పట్టుబడ్డ సరుకును.. బెల్ట్ షాపులకు అమ్మిన వైనం

ఎక్సైజ్ శాఖ అధికారుల... అండదండలతోనే బెల్ట్ షాపుల్లో అమ్మకాలు.

తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 7 నిజం చెపుతాం

ఎక్సైజ్ శాఖ అధికారుల అండదండలతో విచ్చలవిడిగా రెచ్చిపోయి మద్యం అమ్మకాలు ఏరులై పారుతున్న.. బెల్ట్ షాపుల్లోని రంగు నీళ్ల మందుతో సంసారాలు చిన్న వయసులోనే... జీవితాలు చితికి పోతున్న పట్టించుకునే నాధుడు లేకపాయని ప్రజలు వాపోతున్నారు.

ఆరోగ్యం క్షీణించిపోయి చదలు పట్టినట్టుగా లోపట నుండి మొత్తం అవయవాలు ఖరాబ్ అవుతున్న మందు మాత్రం మానలేక బానిసలై మత్తులో మునిగిపోతున్నారు. భార్య పిల్లల్ని పట్టించుకోక ఎందరో నేటి యువతీ యువకులు 30 ఏళ్ల వయస్సు వచ్చేటప్పటికి 30 ,40 సంవత్సరాల లోపే రోగాల బారినపడి, ప్రాణాలు కోల్పోతున్నారు. దీనికి బెల్ట్ షాపులు మధ్య రాత్రి వరకు కూడా మందు దొరుకుతుంది ఉదయం 6 గంటలకు మందు దొరుకుతుంది, మధ్యాహ్నం 12 గంటలకు మందు దొరుకుతుంది ఎప్పుడైనా 24 గంటల్లో తాగాలనిపించినప్పుడల్లా కావలసిన బ్రాండ్ కావలసినంత దొరుకుతుంది దీనికి కారణం వైన్ షాప్ యాజమాన్యం విచ్చలవిడిగా బెల్ట్ షాపులకు మందు సరఫరా చేయడం వల్ల లిమిటెడ్ లేకుండా మందు సేలింగ్ చేస్తున్న వైన్ షాపులు అందుకే వైన్ షాపులకు కూడా ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకే పర్మిషన్ ఇవ్వండి అందులో కూడా సిటింగ్ పర్మిషన్లలో అన్ని జాగ్రత్తలు తీసుకొని బైక్ పార్కింగ్ ఉంటే తప్ప పర్మిషన్ ఇవ్వకండి విచ్చలవిడిగా నడిరోడ్లపై బండ్లు ఆపి తాగి తందనాలు ఆడుతున్న పట్టించుకోని ప్రభుత్వ అధికారులు ఇంకా పోలీసులైతే మరీ ఘోరం వైన్ షాపు దగ్గరికి వెళ్లి తాగి సెంటర్ చేరుతుండగానే 50 మీటర్లు దాటకుండా మందు తాగాడో లేదో అని చెక్ చేస్తూ వేలకు వేలు ఫైన్లు వేస్తూ డబ్బులు లాగుతున్నారు.

ఎక్సైజ్ అధికారులు మాత్రం నిర్లక్ష్యంతో గ్రామాల్లో సారాయి, బెల్ట్ షాపులు జోరుగా మందు అమ్ముతున్న, రైడింగ్ కి వెళ్లి అమాస,పున్నానకు ఒక్కొక్క కేసు ఏర్పాటు చేసుకొని , పబ్బం గడుపుతున్నట్టు జోరుగా విమర్శలు వస్తున్నాయి ఇదిలా ఉండగా. తుంగతుర్తి సర్కిల్ పరిధిలో గతంలో పనిచేసిన సీఐ, డ్రైవర్ తో సంబంధాలు పెట్టుకుని, ఏకంగా ఎక్సైజ్ అధికారులు పట్టుకున్న సరుకుని లక్షల రూపాయలకు బెల్ట్ షాపుల యాజమాన్యానికి అమ్ముకున్నట్లు ఆరోపణలు విమర్శలు వస్తున్నాయి. జరిగిన సంఘటనపై జిల్లా, రాష్ట్ర ఎక్సైజ్ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మేధావులు ,ప్రజలు కోరుతున్నారు.

మంత్రి ఉత్తంకుమార్ రెడ్డితండ్రి చిత్రపటానికి కి నివాళులర్పించిన జర్నలిస్టు లు

హుజూర్ నగర్ అక్టోబర్ 7 నిజం చెపుతాం

తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల సివిల్ సప్లై శాఖ మంత్రి వర్యులుఉత్తంకుమార్ రెడ్డి తండ్రి దివంగత నలమాద పురుషోత్త రెడ్డి చిత్రపటానికి హైదరాబాదులోని కొండాపూర్ నివాసం లో సోమవారం పూలమాలలు వేసి హుజూర్నగర్ జర్నలిస్టు నాయకులు నివాళులర్పించారు. అనంతరం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ నియోజకర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దుగ్గి ఉషశ్రీ,, పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ధూళిపాళ శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టులు ఎస్ ఎమ్ రఫీ, పండ్ల నాగరాజు దేవిశెట్టి రామ్మూర్తి, నక్క నరేష్, వట్టికూటి మహేష్, జెట్టి తేజస్, ఒగ్గు విశాఖ, తండు వెంకన్న లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మహా రుద్రాభిషేకం పోస్టర్ ఆవిష్కరణ

నేరేడుచర్ల, అక్టోబర్ 7 / నిజం చెపుతాం న్యూస్:

ఈనెల 27న హుజూర్నగర్ ఎన్ఎస్పీ క్యాంప్ కార్యాలయ ఆవరణలో లోక కళ్యాణార్థం ఎనిమిది అడుగుల శివలింగానికి నిర్వహించే మహా రుద్రాభిషేకంను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం నేరేడుచర్లలో నిర్వహకులు ఓరుగంటి నాగేశ్వరరావు, కీతా సుధకార్ల ఆధ్వర్యంలో వాల్పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగసాధువుల చేత మహా భస్మాభిషేకం, లక్ష రుద్రాభిషేకం, మంత్ర పుష్పము, నీరాజనాలు, జలాభిషేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో నిర్వహకులు ఎడ్ల విజయ్, బెల్లంకొండ అమర్, మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాచకొండ రాంమోహన్ రావు, పాల్వాయి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు మాశెట్టి సైదయ్య, గోళ్ళ సుధాకర్, చిత్తనూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మహా రుద్రాభిషేకం కార్యక్రమం విజయవంతం చేయాలి

హుజూర్ నగర్ అక్టోబర్ 7 నిజం చెపుతాం

హుజూర్ నగర్ పట్టణంలో మొట్టమొదటి సారిగా 45 మంది నాగ సాధువులచే ఎన్ఎస్పి క్యాంప్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 27న లోక కళ్యాణార్థం నిర్వహించనున్న మహారుద్రాభిషేకం కార్యక్రమం విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. రైస్ మిల్లు డ్రైవర్లు, అలాగే నేరుడు చర్ల లో ప్రముఖులు మహా రుద్రాభిషేకం పోస్టర్లు ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మహా రుద్రాభిషేకం నిర్వహణ కమిటీ సభ్యుల ఓరుగంటి నాగేశ్వరరావు బెల్లం కొండ అమర్ గౌడ్ యడ్ల విజయ్ కీత సుధాకర్ చలవాది సైదులు పచ్చిపాల ఉపేందర్ శీలం శ్రీను పర్వతాలు బెల్లం కొండ గురవయ్య సిహెచ్ రాము సోమప్ప దేవాలయం చైర్మన్ చిత్తనూరు సత్యనారాయణ మా శెట్టి సైదయ్య మాశెట్టి మోహన్ లు పాల్గొన్నారు

లింగగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఘనం గా ఆత్మీయ సమ్మేళనం

హుజూర్ నగర్ అక్టోబర్ 7 నిజం చెపుతాం

హుజూర్ నగర్ మండలం లింగగిరి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2007-08 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనం గా నిర్వహించారు పూర్వ విద్యార్థులు ,గురువులు తమ అనుభవాలను పాఠశాల తో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు , పూర్వ విద్యార్థులు 16 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం చాలా సంతోషం గా ఉందని బాల్య స్మృతులు మళ్లీ గుర్తుకు వచ్చాయని తెలిపారు, అలనాటి గురువులను ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమం లో పూర్వ ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి,జహూర్,రాఘవరెడ్డి,శ్రీను పూర్వ విద్యార్థులు చిలక వీరయ్య,గోపి,మహేష్,రామనాథం,రిహానా,సౌజన్య పాల్గొన్నారు

7700 కిలోల పి డి ఎస్ బియ్యం పట్టివేత

బియ్యం విలువ రూ.3,50,350/- గా అంచన

బియ్యంను వాహనములతో పాటు సీజు చేసిన విజిలెన్స్ అధికారులు

పార్వతీపురం, అక్టోబర్ 7 (నిజం చెపుతాం ప్రతినిధి) : ప్రజా పంపిణీ వ్యవస్థ (పి డి ఎస్) కు చెందిన 7700 కిలోల బియ్యం అక్రమ రవాణా జరుగుతుండగా పట్టివేయడం జరిగిందని విజిలెన్సు అండ్ ఎన్ఫోర్సుమెంట్ ఇన్స్పెక్టర్ బి.సింహాచలం తెలిపారు. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ రీజినల్ విజిలెన్సు అండ్ ఎన్ఫోర్సుమెంట్ అధికారి (శ్రీకాకుళం) బర్ల ప్రసాద రావుకు అందిన సమాచారం మేరకు సోమవారం విజిలెన్సు అండ్ ఎన్ఫోర్సుమెంట్ అధికారులు, సీతానగరం రెవెన్యూ అధికారులు సంయుక్తంగా బొబ్బిలి నుండి పార్వతీపురం దిశగా వెళుతున్న వాహనాలు తనిఖీ చేయడం జరిగిందని ఆయన చెప్పారు. కాశాపేట - సీతానగరం మధ్యలో ఏపి39-యుడి-8152 నెంబర్ గల మహీంద్రా బొలెరో పికప్ వాహనంలో 52 బస్తాలు 2600 కేజీలు, ఏపి-39-యుఇ- 8038 అశోక్ లేలాండ్ వాహనంలో 53 బస్తాలు 2650 కేజీలు, ఏపి -31-టిఎన్- 0992 మహీంద్రా బొలెరో పికప్ వాహనంలో 49 బస్తాలు 2450 కేజీలు వెరసి 154 బస్తాలు 7700 కేజీల బియ్యం అక్రమ రవాణాను గుర్తించడం జరిగిందని ఆయన అన్నారు. బియ్యం విలువ రూ.3,50,350/- గా అంచనా చేయడం జరిగిందని ఆయన వివరించారు. ప్రజా పంపిణికి చెందిన బియ్యంను అక్రమంగా బొబ్బిలి మండలం పిరిడీ, కమ్మవలస గ్రామాలకు చెందిన రేపాక శ్రీనివాసరావు, భోగిరాల శ్రీనివాస రావు, కేతల ధనుంజయరావులు రవాణా చేస్తుండగా అధికారులు పట్టుకున్నారని ఆయన పేర్కొన్నారు. బియ్యంను వాహనములతో పాటు సీజు చేశామని ఆయన తెలిపారు. సరుకు యజమానులను పిడిఎస్ బియ్యం గురించి ప్రశ్నించగా చుట్టుపక్కల గ్రామాలలో పిడిఎస్ బియ్యం కిలో 18 రూపాయలకు కొనుగోలు చేసి వాటిని ఒరిస్సా రాష్ట్రంలో అధిక ధరలకు అమ్ముతున్నట్లు తెలిపారని చెప్పారు. ప్రభుత్వము పేద ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయుచున్న పిడిఎస్ బియ్యంను అక్రమంగా కొనుగోలు చేయడం, నిల్వ చేయుట, అమ్ముట నేరమని పేర్కొంటూ ఆయా వ్యక్తులు పైన, వాటి వాహన డ్రైవర్లు కమ్ ఓనర్లు పైన సెక్షన్ 6 (ఎ), మరియు 7(1) ఈసి యాక్ట్ ప్రకారం చర్య తీసుకొనుటకు రెవిన్యూ అధికారులకు అప్పగించామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ లక్ష్మినారాయణ, శేషగిరి, రెవెన్యూ సిబ్బంది సి ఎస్ డి టి యన్.రమేష్ బాబు, వి ఆర్ ఓ లు ఎస్.లక్ష్మి, జి.నాగమణి , ఎం.సింహాచలం పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

అనంత జిల్లాలో 289 దరఖాస్తులు

నిజం చెపుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర అక్టోబర్ 7 :

అనంతపురం జిల్లాలోని ప్రైవేట్ మద్యం షాపులకు 289 దరఖాస్తులు వచ్చాయి. ఈనెల 1వ తేదీ నుంచి పదవ తేదీ వరకు ప్రైవేట్ మద్యం షాపులకు దరఖాస్తులు చేసుకోవడానికి గడువు విధించారు. ఆదివారం కూడా జిల్లాలో పలు ఎక్సైజ్ స్టేషన్లో దరఖాస్తులు వచ్చాయి. జిల్లా వ్యాప్తంగా శనివారం దాకా 172 దరఖాస్తులు రాగా ఆదివారం ఒక్కరోజే 117 దరఖాస్తులు వచ్చాయి. ఆఖరి తేదీకి ముందుగానే ఔత్సాహికలు దరఖాస్తు చేసుకోవాలని ఎక్సైజ్ శాఖ సూచించారు.

పగడ్బందీగా ఉచిత ఇసుక విధానం అమలు : అనంత జిల్లా కలెక్టర్

నిజం చెపుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర అక్టోబర్ 7 :

అనంతపురం జిల్లాలో పగడ్బందీగా ఉచిత ఇసుక విధానం అమలు చేయడం జరుగుతోందని అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ స్పష్టం చేశారు. మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఉచిత ఇసుక విధానం అమలుపై ఎస్పీ పి.జగదీష్, జెసి శివ నారాయణ శర్మ తో కలిసి కలెక్టర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఉచిత ఇసుక విధానం అమలు చేస్తామన్నారు. అక్టోబర్ 15వ తేదీ తర్వాత జిల్లాలో ఉన్న 5 ఇసుక రీచ్లు మ్యానువల్ ఆపరేషన్ లో ఉంటాయన్నారు.

ఇందుకూరు పోస్ట్ ఆఫీస్ లో యాక్సిడెంటల్ భీమా పాలసీ...

ప్రజలకు విజ్ఞప్తి చేసిన బీపీఎం పి.ఏ.కొండల రావు

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 7 :18 నుండి 65 సంవత్సరాలు వయస్సు కలిగిన వారందరూ యాక్సిడెంటల్ భీమా పాలసీ నమోదు చేసుకోవచ్చని ఇందుకూరు బ్రాంచ్ పోస్టల్ బీపీఎం, పి.ఏ. కొండల రావు ప్రజలకు తెలిపారు. సోమవారం దేవీపట్నం మండలం ఇందుకూరు ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ పోస్టల్ బీపీఎం కొండల రావు మాట్లాడుతూ, దేవీపట్నం మండలం ఇందుకూరు గ్రామంలో ఉన్న బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ లో యాక్సిడెంటల్ భీమా పాలసీ నమోదు కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొని సుమారు 8 మంది యాక్సిడెంటల్ భీమా పాలసీ నమోదు చేసుకున్నారన్నారు. ఈ యాక్సిడెంటల్ ప్రమాద భీమా పాలసీ నమోదు చేసుకునేవారికి 18 నుండి 65 సంవత్సరాలు కల్గిన వ్యక్తి సంవత్సరానికి 555 రూపాయలు యాక్సిడెంటల్ భీమా పాలసీ నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అలాగే సంవత్సరానికి వ్యక్తి 355 రూపాయలు యాక్సిడెంటల్ భీమా పాలసీ నమోదు చేసుకుంటే అనుకోకుండా యాక్సిడెంట్ లో డెత్ జరిగితే ఐదు లక్షల రూపాయలు, శాశ్వత వైకల్యం జరిగితే పది లక్షల రూపాయలు నామిని అకౌంట్ లో జమచేయటం జరుగుతుందన్నారు. ఈ యాక్సిడెంటల్ ప్రమాద భీమా పాలసీ కి అప్లై చేసుకునేవారు అభ్యర్థి ఆధార్ కార్డ్, నామిని ఆధార్ కార్డ్, ఆధార్ కార్డ్ కి లింక్ అయిన ఫోన్ నెంబర్ తప్పని సరిగా తీసుకు రావాలని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి కొండ దొరల సంఘం జిల్లా నాయకులు యలగాడ నాగేశ్వరరావు, ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్, ఆదివాసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి, దేవీ పట్నం బిజెపి మండల అధ్యక్షుడు కారం రామన్న దొర, మురదా బాపా మణి, కానూరి రామకృష్ణ, టెంకి రాంబాబు, ములపర్తి ఈశ్వర్ దొర, రెల్లి భవానీ శంకర్, మేక సత్యం, ఈరేటి సుధాకర్, కొట్టెం లక్ష్మణ్, టేంకి శ్రీను, కానూరి గోర్రాజు, యరబండి ఉమా మహేశ్వరరావులు పాల్గొన్నారు.

పెదపూడి ఎంపిడిఓ గా భాధ్యతలు స్వీకరించిన నరేంద్ర రెడ్డి

నిజం న్యూస్ బ్యూరో (కాకినాడ జిల్లా)అక్టోబర్ 7: కాకినాడ జిల్లా,పెదపూడి మండల నూతన ఎంపీడీఓ గా కే. నరేంద్ర రెడ్డి సోమవారం భాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో ఇదే మండలము లో పరిపాలానాధికారిగా పనిచేశారు. నూతన ఎంపిడిఓ ను ఈఓపిఆర్ ఆర్ డి ఎంఎస్ఎన్ రెడ్డి, పరిపాలనదికారి ఎం.శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ కే.శ్రీనివాస రావు, టైపిస్ట్ బొడ్డు రామకృష్ణ లు, సాదరంగా పూలబోకేతో స్వాగతం పలికి, శాలువాతో సన్మానించారు.

ఎమ్మెల్యే నెహ్రూ చేతుల మీదుగా దివ్యాంగుల ఉపకరణాల పంపిణీ..

తంటికొండ దేవస్థాన మాజీ చైర్మన్ బదిరెడ్డి బాబీ

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 7 :జగ్గంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం జరిగిందని తంటికొండ దేవస్థాన మాజీ చైర్మన్ బదిరెడ్డి బాబి తెలిపారు. సోమవారం జగ్గంపేట పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో దివ్యాంగుల ఉపకరణాల పంపిణీ కార్యక్రమం జరిగిందని తెలిపారు. గోకవరం మండలానికి సంబంధించి కొంతమంది విభిన్న ప్రతిభావంతులకు ఎమ్మెల్యే నెహ్రూ చేతుల మీదుగా ఉపకరణాల పంపిణీ జరిగిందని తెలిపారు. ఎటువంటి కార్యక్రమం అయిన, ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా నిరంతరం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కృషి చేస్తారని బాబీ అన్నారు. టీడీపీ నాయకులు పెద్దాడ వెంకన్నదొర, గెడ్డం బాబు, బీశెట్టి వెంకటేశ్వరావు, వెలిశెట్టి వెంకన్నదొర, పడాల వెంకన్నదొర పాల్గొన్నారు.

నాగశివలింగం అపహరణపై కేసు నమోదు చేయాలి

జాయింట్ కలెక్టర్ %ఎబ% దూసర్లపూడి వినతి

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 7: కాకినాడ సూర్యారావు పేట బాలాత్రిపుర సుందరి సమేత రామలింగేశ్వరస్వామి వారి ఆలయం కోనేరు లో అపహరణకు గురైన నాగశివలింగం శిలా విగ్రహం పై దర్యాప్తు కొరకు పోలీసు కేసు నమోదు చేయించాలని ఆధ్యాత్మిక వేత్త దూసర్ల పూడి రమణ రాజు జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాకు సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వినతి పత్రం దాఖలు చేసారు. 2013 ల ప్రముఖ శైవ పుణ్య క్షేత్రాల నుండి వచ్చిన 18 మంది ఆగమ శాస్త్ర వేదపండితుల ద్వారా అమ్మవారి 6శిలావిగ్ర హాలతో బాటుగా నైరుతి దిక్కులో నాగ శివ లింగం ప్రతిష్టించారన్నారు. దేవాదాయ శాఖ నిర్లక్ష్యం వలన ఇటీవల 4నెలల క్రిందట గుర్తు తెలియని కొందరు దుండగులు శివలింగాన్ని పెకలించి అపహరించి లక్షరూపాయలకు సొమ్ము చేసుకున్నట్టుగా స్థానిక సమాచారం తెలుస్తున్నదన్నారు. తమిళనాడుకు చెందిన ప్రాంతానికి తరలించే ప్రయత్నంలో ముందు గా శివరాత్రి పూజలు చేసి తీసుకువెళ్లడం ద్వారా మృత్యుంజయ యాగం చేస్తారని, ఇందు కోసం శివాలయం కోనేరు శివలింగం అపహరణకు కారణంగా తెలిసిందన్నారు. అరుదుగా ఇటువంటి నాగశివలింగ ఏకశిలా విగ్రహాలు ప్రతిష్ట చేయడం వుంటుందన్నారు. త్రిపుర సుందరి ఆలయ అధికారులు పట్టించు కోకపోవడం వలన అమంగళకర అసాంఘిక వ్యవహారాలు జరుగు తున్నాయన్నారు. టు టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయించి దర్యాప్తు చేయించాలన్నారు. గత గ్రీవెన్స్ లో దాఖలు చేసిన పిర్యాదు మేరకు కోనేరు పరిశుభ్రం జరిగిందని జె సి కి తెలిపారు. ఆవరణలో గట్లు మీద వున్న దేవతా మూర్తుల శిలా విగ్రహాలు అపహరణకు గురికాకుండా పరిరక్షణ కల్పించాలని ఆధ్యాత్మి క పార్కుగా అభివృద్ధి చేయించాలని దూసర్లపూడి కోరారు.

కరకుదురు లో సత్తెమ్మ తల్లి విగ్రహానికి శంకుస్థాపన

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 7:కాకినాడ జిల్లా, పెదపూడి మండలం, కరకుదురు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సత్తెమ్మ తల్లి ఆలయానికి ఆలయంలో సత్తెమ్మ తల్లి విగ్రహానికి శంకుస్థాపన చేశారు. ఈ విగ్రహాన్ని వెదుళ్ళ సత్తిరాజు రమా వరలక్ష్మీ దంపతులు సత్తమ్మ తల్లి విగ్రహ నిర్మాణానికి 50వేల రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా దాతలు వెదుళ్ళ సత్తిరాజు రమా వరలక్ష్మీ మాట్లాడుతూ కరకుదురు గ్రామంలో సత్తెమ్మ తల్లి అమ్మవారు ఎప్పుడు నుంచో ఉన్నారని, కానీ మేము ఎప్పుడూ పట్టించుకోలేదని మా కళ్ళలో కనిపించి గ్రామంలో గుడి కట్టించాలని చెప్పిందని, ఆ అమ్మవారి దయతో గుడి కట్టడం జరుగుతుందన్నారు. గ్రామ నాయకులు ఉండ్రు సత్యనారాయణ మాట్లాడుతూ పూర్వం మా గ్రామంలో చాలా అమ్మవార్లు వెలిసి ఉండేవారని, తీర్థ మహోత్సవాలు కూడా చాలా అంగరంగ వైభవంగా జరిగేవని పూర్వం పెద్దలు చెప్పేవారు అని, కరకుదురు గ్రామంలో అన్ని దేవుళ్ళు దేవాలయాలు ఉన్నాయని, కానీ సత్తెమ్మ తల్లి ఆలయం లేదని గ్రామ దేవత ఉండాలి అనే ఉద్దేశంతో దుర్గ నగర్ లో ఉన్న కమిటీ వారు, అందరూ ప్రోత్సాహంతో ఆలయం నిర్మించడం జరుగుతుందన్నారు. అలాగే దాతలు ముందుకు వచ్చి ఈ ఆలయ నిర్మాణానికి సహాయ సహకారాలు అందించాలని ఉండ్రు సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అడపా చందర్రావు, అల్లం బాబులు, అడపా రాము, కర్రీ శ్రీను, బుద్దాల శివకృష్ణ, కర్రి బుజ్జి, అడపా శ్రీనివాస్, చోడిశెట్టి దుర్గా, కంచు మూర్తి రాంబాబు, కంచు మూర్తి పండు, మరియు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

శ్రీ త్రిశక్తి మహా చండీ హోమం లో పాల్గొన్న నల్లమిల్లి దంపతులు

నిజం న్యూస్ (అనపర్తి నియోజకవర్గం) అక్టోబర్ 07

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం అనపర్తి గ్రామంలో దేవీ నవరాత్రుల సందర్భంగా అనపర్తి మాజీ జెడ్పిటిసి కర్రీ శేషారత్నం నివాసం వద్ద శ్రీ త్రిశక్తి పీఠం లో మహా చండీ హోమం కార్యక్రమంలో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం లో ప్రజలు అమ్మవారి మాలాదరించిన భవానీలు ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

మహచండి హోమం లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దంపతులు

నిజం న్యూస్(అనపర్తి నియోజకవర్గం) అక్టోబర్ 07

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం అనపర్తి మండలం అనపర్తి గ్రామంలో శ్రీశ్రీశ్రీ వీరులమ్మ త్రిశక్తి పీఠం నందు శారద శరన్నవరాత్రుల మహోత్సవం సందర్భంగా 31 సంవత్సరాలకు ఒకసారి గా వచ్చే మహా చండీ అమ్మవారికి ప్రత్యేక పూజలు హోమాలు చేసిన మాజీ శాసనసభ్యులు డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు ఈ కార్యక్రమంలో అనపర్తి గ్రామం ప్రజలు అమ్మవారి మాలాదరించిన భవానీలు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

రెవిన్యూ అధికారులు మేలుకోవాలి

ఎ ఎండియు ఖాతా లోకి లబ్ధిదారుడి బియ్యం

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 07:తూర్పుగోదావరి జిల్లా, బిక్కవోలు మండలం లో మొబైల్ డిస్పెనింగ్ యూనిట్ (ఎండియు) ద్వారా జరుగుతున్న రేషన్ పంపిణీ వ్యవస్థలో నేరుగా లబ్ధిదారుడు సంచిలోకి తూకం తూసి వెయ్యవలసిన బియ్యం, "కాటాలపై డబ్బాలు పెట్టి" ఎండియు సంచిలోకి మిగిలిన బియ్యం వెళ్తున్నాయి. ప్రతి గ్రామం లోని ఇదే తంతు జరుగుతున్న అధికారులకి మాత్రం "నిమ్మకు నీరు ఎత్తనట్టు"ఉంది.ఇంత జరుగుతున్న గ్రామం సర్పంచ్ నుండి విఆర్ఏ, విఆర్ఓ, ఎంఎస్ఓ, ఎంఆర్ఓ వరకు కూడా ఏ ఒక్క అధికారి పట్టించుకోవడం లేదు. అయితే గ్రామంలోకి పాత్రికేయులు వెళ్లి అడిగితే మీరు ఏమి చేస్తారో చేసుకోండి అంటూ వలగరి సమాధానం చెపుతూ, మేము ఇలాగే డబ్బా పెట్టి తూకం తూసి ఇస్తాము అని చెప్పడం గమనార్హం. ప్రజా పంపిణీ వేవస్థ లో ఇలాంటి వాళ్ళు ఉండటం వల్ల రెవిన్యూ వ్యవస్థకు ఎంత చెడ్డ పేరు వస్తుంది అనేది తెలుస్తుంది. గ్రామం లో ప్రజలు మాత్రం బియ్యం తూకం లో కేజీ బియ్యం తక్కువ వస్తున్నాయి అని మోరపెట్టుకుంటున్నారు. అయినా గ్రామం లో విఆర్ఓ లకి కానీ ఎంఎస్ఓకి, ఎంఆర్ఓకి చీమ కుట్టినట్టు కూడా ఉండటం లేదు. ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంపై పలు అనుమానాలకు దారి తీస్తుంది.

స్నేహమే జీవితం.. స్నేహమే శాశ్వతం

తూర్పుగోదావరి జిల్లా (బిక్కవోలు మండలం)అక్టోబర్ 7..నిజం చెపుతాం న్యూస్..

బిక్కవోలు మండలం ఊలపల్లి గ్రామంలో శ్రీ ముల్లంగి బుల్లి వీరన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005 విద్యా సంవత్సరంలో 10 వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆదివారం ఘనంగా జరిగింది.పూర్వ విద్యార్థుల అపూర్వ కలయికను నిర్వహించి పాఠశాలలో తమ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు అనంతరం ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థుల తో తమకున్న అనుబంధం గుర్తు చేసుకుని,తమ విద్యార్థులకు విలువైన సందేశాన్ని ఆశీస్సులను అందజేశారు పూర్వ విద్యార్థులు ఒకరినొకరు కలుసుకుని వారి వారి కుటుంబ వివరాలను యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారూ ఈ పాఠశాలలో విద్యను అభ్యసించిన రోజుల్లో గత స్మృతులను మరొక్కసారి నెమరు వేసుకున్నారు పాఠశాల స్థాయి విద్యను అభ్యసించిన రోజులు ఎంతో విలువైన రోజులని ఆ రోజులు తిరిగి రావని పలువురు పూర్వ విద్యార్థులు తమ మనోభావాలను వ్యక్తపరిచారు తమ సహ విద్యార్థులు ఎవరైనా అనారోగ్యంతో గాని ఆర్థిక ఇబ్బందులతో గాని సతమతమవుతుంటే వారికీ అందరూ కలిసికట్టుగా ఆర్థిక సాయం అందజేస్తామని అన్నారు.

ప్రజా ఫిర్యాదులను జాప్యం లేకుండా పరిష్కరించాలి:జెసి నిశాంతి(ఐఏఎస్)

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 7 :ఎటువంటి జాప్యం లేకుండా ప్రజా ఫిర్యాదులను పరిష్కరించాలని అమలాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి భవన్ లో నిర్వహించిన జిల్లాస్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక 'మీకోసం' కార్యక్రమంలో జెసి నిషాంతి, డిఆర్ఓ ఎం వెంకటేశ్వర్లు, ఐసిడి ఎస్ పిడి ఎం ఝాన్సీ రాణి, ఎస్ డి సి మధుసూదనరావులు అర్జీదారుల నుండి 155 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికలో అందిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, గడువులోపు పరిష్కరించాలని, పరిష్కరించిన అర్జీల వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. ఏ స్థాయిలో ఫిర్యాదు లను ఆ స్థాయిలోనే పూర్తిగా విచారించి సంతృప్తి కరస్థాయిలో పరిష్కార మార్గాలు చూపాల్సి ఉందని అన్నారు. అర్జీల పరిష్కారం లో జరుగుతున్న జాప్యం పై ఉన్నత స్థాయి అధికారులు జిల్లాల వారీగా సమీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ముఖ్యమంత్రి, మంత్రుల కార్యాలయాల నుంచి వచ్చే అర్జీలు పరిష్కార విషయ%శీ%లో మరింత అప్రమత్తతతో వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ వెంకటేశ్వర్లు డిసిహెచ్ ఎస్ కార్తిక్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు, జిల్లా వైద్య శాఖ అధికారి ఎం దుర్గారావు దొర, డీఎస్ఓ ఉదయభాస్కర్,ఆర్డబ్ల్యూఎస్, ఎస్ ఇ సిహెచ్ ఎన్ వి కృ ష్ణారెడ్డి, డి ఐ పి ఆర్ ఓ, కె లక్ష్మీనారాయణ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆదోని రైతుల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే :పార్థసారథి

ఆదోని అక్టోబర్ 07 (నిజంచెబుతాం)కర్నూలు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మంత్రి టీజీ భరత్ అధ్యక్షతన జరిగిన స్వర్ణాంధ్ర 2047 సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి పాల్గొన్నారు నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై మంత్రి. దృష్టికి తీసుకెళ్లారు సమావేశంలో ముఖ్యంగా వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు రైతులు పడుతున్న కష్టాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు రైతులు కష్టపడి పండించిన వేరుశనగ పత్తి ఇతర పంటలను ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు ఆరబోసే సమయంలో వర్షాలు వస్తే పంటలు వర్షంలో తడిసిపోతున్నాయని అన్నారు స్పందించిన కలెక్టర్ వెంటనే జిల్లా మార్కెటింగ్ అధికారికి తో మాట్లాడుతూ రైతుల నష్టపోకుండా రేకుల షెడ్లను డ్రైనేజి కాలువలను వెంటనే వేయించాలని దీనిపై తనకు వెంటనే నివేది అందించాలని కోరారు మరియు కొన్ని సంవత్సరాల నుంచి కాలయాపన జరుగుతున్న ఆటోనగర్ సమస్యను కూడా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు లాంగ్ టర్మ్ కింద రైతులకు పాడి పశువుల సబ్సిడీ ద్వారా అందించాలని జిల్లా కలెక్టర్ ను కోరినట్లు తెలిపారు

వంచుల చెరపల్లిలో సీసీ రోడ్డు ప్రారంభించిన సర్పంచ్

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా (అక్టోబర్ 7) అల్లూరి జిల్లా జిల్లా గూడెం మండలం వంచుల పంచాయితి వి. చెరపల్లి సీ.సీ రోడ్డు ప్రారంభించిన సర్పంచ్ వణపల. కసులమ్మ కూటమి నాయకులు. జానసేనా పార్టీ మండల నాయకులు గుండ్ల రఘు వంశీ. టీడీపీ మండల యూత్ అధ్యక్షులు ముర్ల కోటేశ్వరరావు. వణపాల రాజేష్, పొత్తురు గంగరాజు, అరడా. సత్తిబాబు, నడిపి పడాల్,లొంజా గణపతి తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

మౌలిక సంక్షేమ కార్యక్రమాలు అమలు పరచి మండలాన్ని అగ్ర భాగాన నిలుపుతాం

–దెందులూరు ఎంపీడీవో కే శ్రీదేవి

ఏలూరు అక్టోబర్ 7 (నిజం పత్రిక ప్రతినిధి): ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం నిర్వహణ,మౌలిక సదుపాయాలు కల్పనకు ఆదేశాలను అమలుపరిచే విధంగా మండలంలోని పంచాయతీ కార్యదర్శులు అందర్నీ సమన్వయం చేసుకొని గ్రామాల్లో సమస్యలను నియోజకవర్గ ప్రతినిధులు, జిల్లా అధికారుల ఆదేశాలను పాటించి నియోజకవర్గంలో మండలాన్ని అభివృద్ధిలో అగ్ర భాగాన తన లక్ష్యమని దెందులూరు ఎంపీడీవో శ్రీదేవి అన్నారు. ఎంపీడీవో గా మండల పరిషత్ కార్యాలయంలో ఆమె పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూజిల్లా కలెక్టర్ సెల్వి గారికి నియోజకవర్గ శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ గారికి, జిల్లా పంచాయతీ అధికారి అనురాధ, డి ఎల్ పి ఓ చంద్రశేఖర్ లకు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని పలువురు కార్యదర్శులు, మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది ఎంపీడీవో కు పూల బొకేలతో స్వాగతం పలికారు.

బదిలీపై వెళ్తున్న సెక్రటరీని సన్మానించిన కొత్తపాలెం గ్రామస్తులు

నిజం న్యూస్ అల్లూరి జిల్లా జీకే వీధి అక్టోబర్ 7

లక్క వరపు పేట పంచాయతీ కార్యదర్శిగా పనిచేసే బదిలీపై వెళ్తున్న బాలకృష్ణను పంచాయతీలోని సోమవారం కొత్తపాలెం గ్రామానికి చెందిన గిరిజనులు దుస్సాల్వతో ఘనంగా సత్కరించారు. విధి నిర్వహణలో భాగంగా, పంచాయతీ ప్రజలకు అందరికీ అందుబాటులో ఉంటూ, అంకితభావంతో పనిచేసే , గిరిజనుల యొక్క మన్ననులు పొందారని, పంచాయతీ కార్యదర్శి డి డి ఓ గా మంచి సేవలందించారని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వంతల నారాయణరావు, ఉర్దోప్, వంతల చందర్రావు, మాజీ సర్పంచ్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ జిసిసి చైర్మన్ శ్రీ ఎం వి వి ప్రసాద్ జన్మదిన వేడుకలు

నిజం న్యూస్ అల్లూరి జిల్లా జీకే వీధి (అక్టోబర్ 7)మండలంలో టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ జిసిసి చైర్మన్ శ్రీ ఎం వి వి ప్రసాద్ ఘనంగా జన్మదిన వేడుకలుబి జికేవీధీ మండల కేంద్రంలో టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి లిశ్రీ యం వి వి ప్రసాద్ లి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎంవివి ప్రసాద్ చేసిన సేవలను కొనియాడారు. అనంతరం కేక్ కట్ చేసే పేద గిరిజన మహిళలకు దుస్తులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తెలుగు జిల్లా మాజీ అధ్యక్షులు మాజీ కార్యదర్శి ముక్కల మహేష్ ,టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షులు గుంట బుజ్జిబాబు మరియు బూత్ కన్వీనర్ కొర్ర రాంబాబు , మణుగూరు చిన్నబ్బాయి అల్లూరి జిల్లా యువజన రైతు మహిళ సంక్షేమ సంఘం సభ్యులు, జనసేన పార్టీ నాయకులు గెమ్మెలి నరసింగరావు, కిలో రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ రూలర్ హౌసింగ్ సర్వే

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా (అక్టోబర్ 7) గూడెం కొత్త వీధి మండలంలో పెదవలస గ్రామం టెంట్లవీధి గ్రామం ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ సర్వే జరుగుతుంది ఈ సర్వే రేపటి తో పూర్తి చెయ్యటం జరుగుతుంది అని హౌసింగ్ ఏఈ సూరిబాబు అన్నారు ప్రతి ఒక్క హౌసింగ్ లబ్ధిదారులు సహకరించాలి ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కూటమి నాయకులు సప్పగెడ్డ ఆనందరావు (వైస్ ఎంపీపీ)మరియు కూటమి నాయకులు పంద్ర నూకరాజు గడుతూరి ఈశ్వరరావు గడుతూరి రత్నకుమారి గడుతూరి రమణబాబు గడుతూరి సీతమ్మ పాల్గొన్నారు .

పారికల లో వెలిసిన శ్రీశ్రీశ్రీ దుర్గామల్లేశ్వరి స్వామి వారి ఆలయంలో దేవి నవరాత్రి ఉత్సవాలు

నిజం న్యూస్ గూడెం కొత్త విధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా (అక్టోబర్ 7)

గూడెం కొత్త వీధి మండలంలో పరికల గ్రామంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ దుర్గ మల్లేశ్వర స్వామి వారి ఆలయములో దేవి శరన్నవరాత్రుల మహోత్సవం సందర్భంగా తేదీ 10 10 –2024 అనగా గురువారం ఉదయం 8 గంటల నుంచి అమ్మవారికి అభిషేకములు మరియు కుంకుమార్చన పూజలు దుర్గ మల్లేశ్వర స్వామి వారికి 11 ద్రవ్యములతో పూజా కార్యక్రమంలో వైభవంగా జరుగుతున్నది దుర్గా హోమం జరుపబడును 12 గంటల నుంచి అన్నసంతార్పణ కార్యక్రమం జరుగును కావున యావత్ మంది

భక్తులందరూ తీర్థప్రసాదాలు స్వీకరించాల్సిందిగా కోరుచున్నాము. కావున భక్తులందరూ ఈ కార్యక్రమమును సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుచున్నాము

ఇట్లు ఆలయ పూజారి నక్క అప్పలకొండ (భవాని గారు)

మహా చండీ అవతారంలో దర్శనమిచ్చిన శ్రీ పార్వతి దేవి అమ్మవారు

నిజం న్యూస్ (అనపర్తి నియోజకవర్గం)అక్టోబర్ 8

తూర్పు గోదావరి జిల్లా, బిక్కవోలు మండలం బిక్కవోలు గ్రామములో వేంచేసి యున్న శ్రీ గోలింగేశ్వర స్వామి వారి దేవస్థానము లో కొలువై యున్న శ్రీ పార్వతి దేవీ అమ్మ వారు దేవీ నవరాత్రులు 5వ రోజు భక్తులకు మహా చండి అవతారము లో దర్శన మిచ్చి యున్నారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని తీర్ద, ప్రసాద ములు స్వీకరించి యున్నారు. ఆలయ అర్చకులు సన్నిధి రాజు సుబ్రహ్మణ్యశర్మ రాంబాబు వాఅమ్మవారిని అలంకరణ చేసి కుంకుమార్చన, పూజాది కార్యక్రమములు నిర్వహించారు..

రాష్ట్ర స్థాయి బంగారు పథకం సాధించిన విద్యార్థిని అభినందించిన కలెక్టర్

నిజం న్యూస్ జీకే వీధి ప్రతినిధి అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు,(అక్టోబర్ 07:) డిస్కస్ త్రోలో బంగారు పథకం సాధించిన ఇంటర్మీడియట్ విదార్ది వంతల సింహాచలం ను జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ అభినందించారు. ఇటీవల రాజమండ్రి లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో డిస్కస్ త్రో విభాగంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ విదార్ది మొదటి స్థానం, షార్ట్ ఫుట్ లో మూడవ స్థానం సాధించి బంగారు, రజత పథకాలను పొంది జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. శ్రీనివాస రావు, కోచ్ జి. మన్మధరావు తో కలసి జిల్లా కలెక్టర్ ను కలసిన విద్యార్థిని రెండు అథ్లెటిక్ పోటీలలో గెలుపొందినందుకు కలెక్టర్ అభినందిస్తూ, జాతీయ స్థాయిలో కూడా మంచి నైపుణ్యం ప్రదర్శించి మొదటి స్థానం సాధించాలని దీవించారు. ఈ నెల17 నుండి 19 వరకు గుంటూరు నాగార్జున విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్న సౌత్ జోన్ నేషనల్ మీట్ లో సింహాచలం పాల్గొననున్నారు. స్థానిక పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఎంపిసి మొదటి సంవత్సరం చదువుతున్న సింహాచల0 స్వగ్రామం ముంచింగిపుట్టు మండలం వలజంగి

యోగాతో లక్ష్య సాధన

జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

నిజం న్యూస్ జీకే వీధి ప్రతినిధి అల్లూరు సీతారామరాజు జిల్లా పాడేరు, (అక్టోబర్ 07): జిల్లాలోని గిరిజన విద్యార్థులు శక్తివంతులు, చురుకైన వారని, వారికి క్రీడా సంబంధిత అంశాలలో ఆశక్తి ఎక్కువగా ఉందని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం కలక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో గిరిజన సంక్షేమ శాఖ, యోగా మాస్టర్ ట్రైనీలతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, యోగ సాధనతో విద్యార్థులు వారి వారి లక్ష్యాలను సాధించే విధంగా తీర్చి దిద్దాలని సూచించారు. విద్యార్థులలో అంతర్లీనంగా ఉన్న శక్తిని బయటకి తీయాలని, వారిలో ఆశక్తిని గుర్తించి అందుకు అనుగుణంగా వారికి తర్ఫీదు ఇవ్వడం ద్వారా వారిని క్రమశిక్షణ గల మంచి పౌరులుగా తీర్చవచ్చని అభిప్రాయపడ్డ కలెక్టర్ యోగ సాధనను పైలట్ ప్రాజెక్ట్ గా పాడేరు, హుకుంపేట, జి.మాడుగుల మండలాలలో గల అన్ని పాటశాలలలో అమలు చేయాలని సూచించారు. యోగ సాధనకు ఎటువంటి పరికరాలు, భారీ స్థలం, అవసరం లేదని, ఖర్చు కూడా కానేరాదని, ఒక దుప్పటి లాంటి వస్త్రం సరిపోతుందని తెలిపారు. యోగ సాధనతో పాటు సూర్య నమస్కారాలు నేర్పించాలని, తద్వారా విద్యార్థులు మానసికంగా, శారీరకంగా బలోపేతం కావడమే కాకుండా వ్యక్తిత్వ వికాసం పెంపొందించుకుంటారని కలెక్టర్ వివరించారు. యోగాలో భాగంగా వారికి స్ఫూర్తిదాయక కథనాలు అందించాలన్నారు. యోగ సాధనతో 40 రోజులల్లోనే విద్యార్థులలో మార్పులు చూడగలమని చెప్పారు. 40 రోజుల తరువాత సర్వే నిర్వహించి దాని ప్రయోజనాలను గుర్తించి మిగిలిన అన్ని మండలాలలో ప్రవేశ పెట్టడానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేసారు. మాస్టర్ ట్రైనీలు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని స్వంత కార్యక్రమంలా భావించి యోగ సాధన, సూర్య నమస్కారాలు నేర్పించాలని హితవు పలికారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ ఇంచార్జ్ ఉప సంచాలకులు ఎల్. రజని, పలువురు పిఇటి లు, యోగ మాస్టర్ ట్రైనీలు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

రాజన్న ఆలయ ఈవో కె వినోద్ రెడ్డి ఆకస్మిక తనిఖీ

వేములవాడ,అక్టోబర్ 7,(నిజం చెపుతాం) ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయ ఈవో కె.వినోద్ రెడ్డి లడ్డూ కౌంటర్, ప్రోటోకాల్ ఆఫీస్,క్యూలైన్స్,కోడె బుకింగ్ కేంద్రాలను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. వారి వెంట ఆలయ పర్యవేక్షకులు తిరుపతి రావు,ప్రోటోకాల్ పర్యవేక్షకులు అశోక్,ప్రోటోకాల్ ఇంచార్జీ ఎడ్ల శివసాయి ఉన్నారు.

150 మంది అన్నార్తులకు భక్తులకు అన్నదానంతో పాటు, స్వీట్ల పంపిణీ

- మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

వేములవాడ,అక్టోబర్ 7,(నిజం చెపుతాం)దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో 1261 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున రాజన్న ఆలయాము వద్ద ఉన్న పేదలకు, భక్తులకు అన్నార్తులకు 150 మందికి స్వీటుతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా శరన్నవరాత్రుల సందర్భంగా పేదలకు అన్నదానం చేయాలన్న సంకల్పంతో బొల్లం రవి లాస్య దంపతులు మరియూ వీరి కుమారుడు చిరంజీవి. సాత్విక్ గార్లు, రాజరాజేశ్వరునికి ప్రీతికరమైన రోజు సోమవారం సందర్భంగా జగిత్యాల వాస్తవ్యులు నల్ల వసంత సతీష్ దంపతులు శాశ్వత దాతలుగా జువ్వాడి స్నేహాలత వెంకటేశ్వర రావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కుమారులు కోడళ్లు రామడుగు ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, రామడుగు శిరీష సాయిచంద్ర దంపతులు, రామడుగు శర్వాణి రవిచంద్ర దంపతులు ఉన్నారని, అన్నదానానికి శాశ్వత సభ్యత్వం పొందాలి అనుకునే దాతలు ట్రస్టు సభ్యులను గాని, ట్రస్టు ఫోన్ నం. 92469 39388 నంబరు ద్వారా సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మహేష్ కోరారు.నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నాగుల చంద్రశేఖర్, చల్లా సత్తయ్య, నక్క వేణు, గొండ ప్రసాద్, సగ్గ రాహుల్, నిజం దినపత్రిక ప్రతినిధి దురిశెట్టి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్థాయి క్రీడలతో ఐక్యత నెలకొంటుంది

- ఎమ్మెల్యే మేఘా రెడ్డి

పెద్దమందడి మండలం రిపోర్టర్ అక్టోబర్ 07 (నిజం చెపుతాం) గ్రామస్థాయిలో నిర్వహించే క్రీడా పోటీల వలన యువకుల మధ్య ఐక్యత ఏర్పడుతుందని దేహదారుడ్యానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.. సోమవారం పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామస్థాయి క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలలో పాల్గొనే క్రీడాకారులు స్ఫూర్తిదాయకంగా ఉండాలని గెలుపు ఓటములు క్రీడలలో సహజమేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అనంతరం గ్రామసభలో సబ్సిడీ సిలిండర్ల ప్రొసీడింగులు అందజేశారు.కార్యక్రమంలో పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మెగా రెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 07 (నిజం చెపుతాం) పెద్దమందడి మండలం ముందరితండా గ్రామపంచాయతీలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని సోమవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రారంభించారూ.ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఆయనకు తండావాసులు బతుకమ్మతో డీజే శబ్దాల మధ్య సాంప్రదాయ నృత్యాలు చేస్తూ ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం నూతన గ్రామపంచాయతీ భవనంతో పాటు సీసీటీవీ కెమెరాలను వలయాధికారి (సిఐ) రాంబాబు పెద్దమందడి, ఖిల్లా ఘణపురం ఎస్సై లతో కలిసి ప్రారంభించారు.. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.మొదటినుంచి తనతో పాటు రాజకీయంగా ప్రయాణం చేసి తాను ఎమ్మెల్యేగా గెలుపొందేందుకు పూర్తి స్థాయిలో సహకరించిన ముందరి తండా గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా సహకరిస్తానని ఎమ్మెల్యే తండా వాసులకు హామీ ఇచ్చారు.కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్ గ్రామ మాజీ సర్పంచ్ జయంతి శంకర్, చీకరు చెట్టు తండా గ్రామ మాజీ సర్పంచ్ రాధాకృష్ణ, మాజీ జెడ్పిటిసి సభ్యులు కొమ్ము వెంకటస్వామి రమేష్ గౌడ్, మణిగిళ్ల తిరుపతిరెడ్డి, గట్టు యాదవ్, సుదర్శన్ రెడ్డి, జయపాల్ రెడ్డి, సక్రు నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికి సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే మేఘారెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 07 (నిజం చెపుతాం నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొనసాగుతుందని ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాల ఫలాలు అందుతాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.సోమవారం పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో ఏర్పాటుచేసిన మహాలక్ష్మి పథకం రాయితీ సిలిండర్ల ధ్రువపత్రాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారులకు దృపత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 10 సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చి రాష్ట్రాన్ని దివాలా తీయించిందని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపించేందుకు కావలసిన చర్యలు చేపడుతూనే ప్రజలకు సంక్షేమ పథకాల ఫలాలను అందజేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం,ఉచిత విద్యుత్ రాయితీ సిలిండర్ల పంపిణీ 10 లక్షల ఆరోగ్యశ్రీ, రైతు రుణమాఫీ లను అమలు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అండగా నిలబడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆడపడుచుల అభివృద్ధిని ధ్యేయంగా భావించిన రేవంత్ రెడ్డి సర్కార్ మహిళా సంఘాల బలోపేతానికి అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు.పాఠశాల విద్యార్థుల దుస్తుల తయారీ పావలా వడ్డీ రుణాలు, ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం, రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసే ఆర్టీసీ బస్సులలో సైతం మహిళలను భాగస్వామ్యం చేస్తుందని, ఐదేళ్లలో కోటి మంది మహిళలు కోటీశ్వరులుగా మార్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కంకణబద్ధంగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.దసరా నుంచి ప్రతి అన్నదాత అకౌంట్లో రైతు భరోసా డబ్బులను ప్రభుత్వం జమ చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.గ్రామాల్లోని ప్రతి సొంత ఇల్లు లేని ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లు చేస్తామని ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే తయారు చేసి ఉంచామని ఎమ్మెల్యే తెలిపారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ప్రతి ఒక్కరిని గెలిపించి తనకు అండగా నిలవాలని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మనిషి ప్రజాప్రతినిధుడిగా ఎన్నికైతే అభివృద్ధికి ఎలాంటి ఆటంకాలు ఉండకుండా నిరాటంకంగా కొనసాగుతుందని ఎమ్మెల్యే సూచించారు.కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డు ఉపాధ్యక్షులు పెద్దమందడి మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్ వెల్టూరు గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, బాలచంద్రయ్య, పెద్దమందడి అడ్డాకుల మండలాల అధికారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆగిపోయిన భూముల రిజిస్ట్రేషన్ సేవలను వెంటనే కొనసాగించాలి

- ఏదుల మండల సాధన సమితి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 07 (నిజం చెపుతాం)ఏదుల మండలం సాధన సమితి ఆధ్వర్యంలో ఏదుల మండలంలోని గ్రామాల రిజిస్ట్రేషన్ అనగా కొత్తగా కోడేర్ మండలం నుండి ఏదుల మండలానికి వచ్చిన గ్రామాలు ముత్తిరెడ్డిపల్లి, తుర్క దిన్నే, మాచుపల్లి సింగాయిపల్లి, రేకులపల్లి, గుండ్యా వల్యా నాయక్ తండ,భూముల రిజిస్ట్రేషన్ జరుగడం లేదు. కావున అధికారులు వెంటనే స్పందించి ఈ గ్రామాలకు ఇబ్బంది కలగకుండా చూడగలరని,ఎమ్మార్వో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అలాగే మండలానికి సంబంధించిన అన్ని కార్యాలయాలు లేవు కాబట్టి అన్ని కార్యాలయాలు రావాలి మరియు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని మండల పనులు జరుగాలని రిలే నిరాహార దీక్షలు, చేయడం జరిగింది. కావున స్వచ్ఛందంగా మండల రైతులు, నాయకులు అన్ని సబ్బండ వర్గాల ప్రజలందరు, దీక్షలో పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమ నాయకుడు దొడ్ల రాములు మాట్లాడుతూ ఏదుల మండలానికి ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉండి సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలంగాణ ఉద్యమంలో ఎన్నో కష్టాలు పడి తెలంగాణ సాధించుకున్నాం. ఇప్పుడు కూడా అదే తరహాలో ఏదుల మండలంలోని వివిధ గ్రామాలకు రిజిస్ట్రేషన్ జరిగేలా ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్తాం అని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో దొడ్ల రాములు,పరుశరాములు, ఆంజనేయులు, జమ్మి మల్లేష్, పగుడాల రవి, మహమూద్, అర్జున్ రావు,పాల్గొన్నారు.

స్థానిక సంస్థ ఎన్నికలలోపే ఎంపీడీవో, మహిళా భవన్ కార్యాలయాల పనులు పూర్తి చేసి వాటిని కూడా ప్రారంభించాలి

- మాజీ జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ డిమాండ్.

- తాసిల్దార్ కార్యాలయ ప్రారంభోత్సవానికి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని స్వాగతిస్తున్నాం.

- మిగితా ప్రభుత్వ కార్యాలయాలను కూడా ప్రారంభించండి.

కల్వకుర్తి కడ్తాల్ ప్రతినిధి సిద్దిక్ అక్టోబర్ 7 (నిజం చెపుతాం):-కడ్తాల్ మండల కేంద్రంలోని నూతన తహసిల్దార్ కార్యాలయ ప్రారంభానికి విచ్చేస్తున్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని స్వాగతిస్తున్నామని మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా మినరల్ ఫండ్ నుండి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో జిల్లా పరిషత్ సభ్యులుగా దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో ఒక కోటి 18 లక్షల రూపాయలతో తాసిల్దార్ కార్యాలయానికి కి భూమి పూజ చేసి, తదనంతరం కార్యాలయ పనులు పూర్తి చేశారని తెలిపారు. గత ప్రభుత్వంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పూర్తి అయిన తాసిల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించడానికి వస్తున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని స్వాగతిస్తూనే గత ప్రభుత్వంలో కడ్తాల్ మండల కేంద్రంలో నూతన ఎంపీడీవో కార్యాలయం నిర్మాణం కోసం మాజీ ఎమ్మెల్యే జయపాల్ యాదవ్ సహకారంతో 50 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, దానితోపాటు కడ్తాల్ మండల కేంద్రంలో మహిళా భవనానికి 20 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఎంపీడీవో కార్యాలయాన్ని మరో కోటి రూపాయలు కేటాయించి, మహిళా భవనానికి 30 లక్షల రూపాయలు కేటాయించి త్వరితగతిన పనులు పూర్తి చేసి స్థానిక ఎన్నికల్లో లోపే వాటిని ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్,మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, రైతు కో-ఆర్డినేటర్ వీరయ్య,మాజీ ఎంపిటిసి లచ్చిరా నాయక్, మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహా రెడ్డి,గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, డైరెక్టర్ సేవ్య నాయక్,మాజీ వార్డు సభ్యులు మహేష్, లక్ష్మణ్, కడ్తాల్ బి ఆర్ యస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిహెచ్ మహేష్, నాయకులు భీక్య నాయక్, శ్రీకాంత్,జగన్,వెంకటేష్, రాజు, మహేష్,గణేష్, బాబు, శ్రీను, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే బండారిలక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్7(నిజం చెబుదాం)చిల్కానగర్ డివిజన లో 52 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ఎమ్మెల్యే బండారి %ఉ% కార్పొరేటర్ బన్నాలచిల్కానగర్ డివిజన్లోని పలు కాలనీలో 52 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న అభివృద్ధి పనులకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిలికానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి శంకుస్థాపన చేశారు,చిల్కానగర్ డివిజన్లోని, 1) బీరప్ప గడ్డ కమ్యూనిటీ హాల్ వద్ద నూతన సిసి రోడ్డుకులి2) కుమ్మరి కుంటలో నూతన సిసి రోడ్డుకు, 3) చిల్కానగర్ గుట్టపైన బ్రహ్మంగారి ఆలయం పక్కన ఓపెన్ జిమ్ కు, 4) నార్త్ కళ్యాణపురి పార్కులో ఓపెన్ జిమ్ కు,ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ బన్నల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ లో దశలవారీగా అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని, చేయాల్సిన పనులు ఇంకా ఎన్నో ఉన్నాయని దశలవారీగా ఒక్కొక్కటిగా అన్ని పనులు పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది,కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని చిల్కానగర్ గుట్ట పైన కూడా ఓపెన్ జిమ్ము ఏర్పాటు చేస్తామని, మాట ఇచ్చిన ప్రకారంగా నెలరోజుల్లోపె గుట్ట పైన ఓపెన్ జిమ్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని ,నెల రోజుల్లో ఓపెన్ జిమ్ పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తీసుకువస్తామని, అదేవిధంగా చిల్కానగర్ డివిజన్ కి పెద్ద ఎత్తున నిధులు కేటాయించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి నిధులు కేటాయింపజేసే విషయంలో సహకరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి చిల్కానగర్ డివిజన్ ప్రజల తరపునుంచి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు,కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, బిరప్ప గడ్డ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు చిల్కానగర్ గుట్ట పైన నివసించే మహిళ సోదర సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

మహాలక్ష్మి పథకం, రాయితీ సిలిండర్ల ధ్రువపత్రాల పంపిణీ

- ఎమ్మెల్యే మేఘారెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 07 (నిజం చెపుతాం) నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొనసాగుతుందని ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాల ఫలాలు అందుతాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.సోమవారం పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో ఏర్పాటుచేసిన మహాలక్ష్మి పథకం రాయితీ సిలిండర్ల ధ్రువపత్రాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారులకు దృపత్రాలను అందజేశారు.

ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 07 (నిజం చెపుతాంసోమవారం ఐ.డి.ఓ.సి ప్రజావాణి హాల్లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్ తో కలిసి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. కలక్టరేట్ ప్రజావాణి ఫిర్యాదులతో పాటు ముఖ్య మంత్రి కార్యాలయ ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా మంత్రి వర్యుల ప్రజావాణి ఫిర్యాదులు వస్తున్నాయని వాటన్నింటినీ సకాలంలో పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు.రెవెన్యూ లో అత్యధికంగా పెండింగ్ లో ఉన్నాయని తక్షణమే పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. మొత్తం 70 ఫిర్యాదులు వచ్చాయి.ప్రతి సోమవారం చేనేత వస్త్రాలను వేసుకొని రావాలి.జిల్లాలోని చేనేత కార్మికులను ప్రోత్సహించడానికి ప్రతి సోమవారం చేనేత వస్త్రాలను ధరించి రావాలని అధికారులను సూచించారు.జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

చాముండేశ్వరి దేవి అవతారంలో దర్శనమిచ్చిన బొప్పన చెరువు కట్ట మైసమ్మ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 7(నిజం చెబుదాం) ఉప్పల్ భగయత్ హెచ్ఎండి లేఔట్ నందు స్వయంబుగా వెలసిన బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవంలో భాగంగా ఐదవ రోజు సోమవారం భక్తులకు అమ్మవారు చాముండేశ్వరి దేవి అలంకరణ అవతారంలో దర్శనమిచ్చారు, పూజల అనంతరము మహిళా భక్తుల చేత కుంకుమార్చన జరిగింది, అనంతరం అన్నదాతలు ఉప్పల్ బగాయత్ ప్లాట్స్ మీడియేటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో అశేష భక్తజనం పాల్గొన్నారు,ఆలయ అర్చకులు చిర్వ సుమన్ శర్మ తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కంచమీది శివయ్య ముదిరాజ్ వ్యవస్థాపక అధ్యక్షులు, కమ్మ లక్ష్మణ్, షామీర్పేట వినోద్ రెడ్డి, పొట్లూరి ఉపేందర్, రమాకాంత్ రెడ్డి, బొమ్మల సుధాకర్, రాకేష్ రెడ్డి, పూజల ప్రభాకర్ చింతల నరసింహారెడ్డి, రెడ్డి గారి సంజీవరెడ్డి, బెల్లంకొండ మల్లేష్, రెడ్డి గారి నరసింహారెడ్డి, ఏలూరు నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

రామంతాపూర్ లో అమ్మవారికి రజితపరమేశ్వర్ రెడ్డి పూజలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 7 (నిజం చెబుదాం)రామంతాపూర్ లో అమ్మవారికి ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజితపరమేశ్వర్ రెడ్డి పూజలు చేశారు.నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం రామంతాపూర్ లోని శ్రీ కట్ట మైసమ్మ దేవాలయాన్ని స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణివెంకట్రావు తో కలిసి రజితపరమేశ్వర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు రజితపరమేశ్వర్ రెడ్డి, శ్రీవాణివెంకట్రావు అమ్మవారికి ప్రత్యేకపూజలు చేశారు.

ఎన్టిపిసి లో టాటా వాటర్ గోదాంను ప్రారంభించిన మనాలి ఠాకూర్

రామగుండం అక్టోబర్ 7 (నిజం చెపుతాం) సోమనపల్లి గ్రామానికి చెందిన అంతర్గాం మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎనగందుల శ్రీకాంత్, నూతన టాటా వాటర్ గోదాంని,ఎన్ టి పి సి అన్నపూర్ణ కాలనీలో మనాలి ఠాకూర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం శ్రీకాంత్ కి శుభాకాంక్షలు తెలియజేసి, కొబ్బరికాయ కొట్టి బోనీ చేసి, ఆశీర్వదించడం జరిగింది.అనంతరం ఎనగందుల శ్రీకాంత్ మనాలి ఠాకుర్ ని, శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్,పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్,రెండవ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మడిపల్లి మల్లేష్,ఎన్టిపిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు మురళి గౌడ్,రమేష్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

- బిజెపి మండలఅధ్యక్షుడు గుండెబోయిన మల్లేష్ యాదవ్

గూడూరు ప్రతినిధి అక్టోబర్ 07 (నిజం చెబుతాం)గూడూరు మండలం గ్రామపంచాయతీ పరిధిలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గుండెబోయినమల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో సభ్యత్వనమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగినది సభ్యత నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానుకోట జిల్లా అధ్యక్షులు వైవి రావు మాట్లాడుతూ పదిహేను వేలకు తగ్గకుండా సభ్యత్వ నమోదు చేయించాలని సూచించడం జరిగింది అతిథిగా. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగులోతు లక్ష్మణ్ నాయక్ .గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి గుగులోతు రాంబాబు నాయక్ గారు .మెరుగు మల్లయ్య గౌడ్. బీజేవైఎం మండల అధ్యక్షులు చల్ పూరి రాజు. మండల ప్రధాన కార్యదర్శి కోరే అనిల్ .పడాల నాగరాజు . సిహెచ్ శ్రీశైలం .బత్తుల లక్ష్మణ్. పుట్ట ఐలయ్య . పి రమేష్ మరియు బూతు అధ్యక్షులు శక్తి కేంద్ర అధ్యక్షులు పాల్గొనడం జరిగినది

నిరుద్యోగులకు స్థానిక పరిశ్రమలలో ఉపాధి కల్పించాలి

- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కలవల రంజిత్

రామగుండం అక్టోబర్ 7 (నిజం చెప్తాం)రామగుండం నియోజకవర్గంలో'నో బిహారీ నో బిహారి' అనే చారిత్రాత్మకమైనటువంటి నినాదంతో..స్థానిక ప్రభుత్వ రంగ పరిశ్రమలు అయిన సింగరేణి,ఆర్ ఎఫ్ సి ఎల్, ఎన్ టి పి సి,లలో స్థానికేతరుల కంటే, స్థానికులకే మొదటి ప్రాధాన్యంగా 80 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని ఎమ్మెల్యే,చేస్తున్న పోరాటానికి కృతజ్ఞతాభివందనాలు తెలుపుతూ...స్థానిక 27 వ డివిజన్ లో చదువుకున్న నిరుద్యోగులకు మరియు ఇతర పనుల్లో అనుభవం కలిగిన వారికి,ఉపాధి కల్పించాలని ఎమ్మెల్యే ని కలిసి,వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ విషయమై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి,27వ డివిజన్లోని చదువుకున్న నిరుద్యోగులకు మరియు ఇతర పనుల్లో అనుభవం కలిగి ఉన్నవారికి ఉపాధి కల్పించడానికి కృషి చేస్తానని మాట ఇవ్వడం జరిగింది.

గార్లలో ఎస్టీ హాస్టల్ ఏర్పాటు చేయాలి

గార్ల, అక్టోబర్ 7, నిజం న్యూస్:- ఏజెన్సీ ప్రాంతమైన గార్ల మండల కేంద్రంలో బీఎస్పీ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు వెంకన్న నాయక్ డిమాండ్ చేస్తూ గార్ల డిప్యూటీ తాసిల్దార్ కు విజ్ఞాపన పత్రం సమర్పించారు. ఎస్టి విద్యార్థులకు సరియైన హాస్టల్ సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందుల గురవుతున్నట్లు తెలిపారు. మండలంలో ఎస్సీ మరియు బిసి హాస్టల్ ఉన్నాయి. ఏజెన్సీ ప్రాంతమైనటువంటి గార్ల మండలంలో జనాభా ప్రతిపాదికంగా చూసుకుంటే ఎస్టీ విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్నారు. తక్షణమే ఎస్టి హాస్టల్ ఏర్పాటు అయ్యే విధంగా గార్ల మండలంలోని స్థానిక ఉన్నటువంటి అధికారులు మరియు నాయకులు దీనిపై స్పందించి నిర్మాణాత్మకంగా చేపట్టే దిశగా అందరు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గార్ల మండల బీఎస్పీ అధ్యక్షుడు మలోత్ సుధాకర్ మరియు సేవాలాల్ సేన అధ్యక్షుడు సాయికుమార్ మరియు రవి తదితరులు కూడా పాల్గొన్నారు.

డివైడర్ పనులు అసంపూర్తిగా కంకర తేలి వాహన దారులకు ఇబ్బందికరంగా మారిన వైనము

చెన్నారావు రిపోర్టర్ అక్టోబర్ 7(నిజం చెపుతాము) చెన్నారావుపేట్ మండల డివైడర్ పనులు పూర్తి గాక కంకర తేలి వాహన దారులకు ఇబ్బంది కరంగా మారిన వైనం చెన్నారావ్ పేట్ చౌరస్తా నుండి నెక్కొండ వైపు నకు వెళ్ళే రోడ్డు కంకర వేసి తారు వేయడం మర్చిపోయారు ఇకనైనా అధికారులు రోడ్డు పనులు పూర్తి చేయాలనీ దసరా పండుగ కు సెంటర్ లైట్ ఏర్పాటు చేయాలనీ నిత్యం వెళ్లే వాహనదారులు కోరుకుంటూన్నారు

సింగరేణి కార్మికుల లాభాల బోనస్ చెక్కుల పంపిణీలో పాల్గొన్న రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్

రామగుండం అక్టోబర్ 7 (నిజం చెపుతా%శీ%)సింగరేణి కార్మికులను అన్ని విధాలుగా ఆదుకుంటాం రామగుండం ఎమ్మెల్యే అన్నారు.హైదరాబాద్ ప్రజా భవన్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేతుల మీదుగా చెక్కుల పంపిణీ చేశారు.రామగుండం: సింగరేణి కార్మికులకు ఎల్లవేళలా రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని, రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు హైదరాబాద్ లోని మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో జరిగిన సింగరేణి కార్మికులకు 33 శాతం లాభాల బోనస్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీధర్ బాబు,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,పొన్నం ప్రభాకర్ గౌడ్ తదితరులున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...సింగరేణి సంస్థ సాధించిన లాభాలలో కార్మికులకు 33% దసరా సందర్భంగా లాభాల బోనస్ పంపిణీ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు వెన్నుదన్నుగా ఉంటుందన్నారు.వారికి సమస్యలు పరిష్కరించడంలో ముందున్నదని అన్నారు.అదేవిధంగా గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేసిన కాంట్రాక్టు కార్మికుల విషయంలో ఇప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి వారికి లాభాల బోనస్ గా 5,000 చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ విషయంలో గత కొద్ది నెలలుగా సింగరేణి యాజమాన్యంతో చర్చలు జరిపిన అనంతరం కార్మికుల శ్రేయస్సు కోసం పూర్తిస్థాయిలో సహకారం అందించమన్నారు. ఇందుకోసం సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ తో పాటు, ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్ తో పలుమార్లు చర్చలు జరిపినట్లు పేర్కొన్నారు. అనంతరం కార్మికుల శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అదేవిధంగా అధికారంలోకి వచ్చిన కొద్ది సమయంలోనే రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందన్నారు.తద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో సింగరేణి సంస్థ అధికారులతో పాటు,రాష్ట్ర మినిమం వేజ్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ తోపాటు,కార్మిక నేతలు ఉన్నారు.

గిరిజన దర్బార్ లో సమర్పించిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కరించాలి

- ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటీడీఏ.

ఏటూర్ నాగారం అక్టోబర్7 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో గిరిజనుల నుండి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి సమస్యలను త్వరితగతిన పరిష్కారం చూపాలని సంబంధిత సెక్టార్ అధికారులకు ప్రాజెక్ట్ అధికారిచిత్ర మిశ్ర ఐ.ఏ.ఎస్. ఐటిడిఏ ఏటూరునాగారం ఆదేశించినారు. ఈ గిరిజన దర్బార్ లో వివిధ మండలాల నుండి వచ్చిన గిరిజనులు (12) దరఖాస్తులను చిత్రా మీశ్రా ఐటీడీఏ ఏటూర్ నాగారం కి స్వయంగా గిరిజనులు సమర్పించడం జరిగినది. 1.వాడగుడెమ్ గ్రామం మంగపేట మండలం ములుగు జిల్లా కి చేందిన చింత రేష్మ షేరణ్య తండ్రి ముత్తయ్య లాప్టాప్ మరియు ఆర్థిక సహాయం గూర్చి దరఖాస్తు చేసినారు. 2. మేడారం గ్రామం తాడ్వాయి మండలం ములుగు జిల్లా కి చేందిన భూక్యా పూర్ణ చెందర్ తండ్రి రామోజీ పోడు భూమి హక్కు పత్రం ఇప్పించుట గూర్చి దరఖాస్తు చేసినారు. 3. తుపాకుల గూడెం గ్రామం కన్నాయిగూడెం మండలం ములుగు జిల్లా కి చేందిన పోడెం రత్నం అక్టోబర్ 17- 2024 రోజున మరియు అక్టోబర్ 24-2024 వరకు జరిగే కొమురం భీమ్ వర్ధంతి సభలు విగ్రహావిష్కరణ ర్యాలీ లో పాల్గొను కలా కారులకు డ్రెస్ మెటీరియల్ మొత్తం ఖర్చు 81800- రూ ఇప్పించుట గూర్చి దరఖాస్తు కోరినారు. 4. ఆకులవారి ఘనపురం ఏటూరునాగారం మండలం ములుగు జిల్లా కి చేందిన గంపల శివ కుమార్ మరియు ఇతరులుఏటూరునాగారం మండల కేంద్రం లో 12 వ వార్డు మానసపల్లి అంగన్వాడీ కేంద్రం మరియు ఆకులవారి ఘనపురం అంగన్వాడి కేంద్రానికి గోడ నిర్మాణం భవన మరమ్మతులు కాలిగా ఉన్నా అంగన్వాడి పోస్ట్ లు భర్తీ చేయుట గూర్చి దరఖాస్తు చేసి ఉన్నారు. 5. జె.రమేష్ మరియు ఇతరులు సప్లయ్ చేసిన మెటీరియల్ బిల్స్ మంజూరి చేయుట గూర్చి దరఖాస్తు చేసిన్నారు. 6. బయ్యాక్క పేట గ్రామం తాడ్వాయి మండలం ములుగు జిల్లా కి చేందిన చెంద రఘుపతి రావు సమ్మక్క సారాలమ్మ జాతర మేడారం 2024 సందర్భం గా అనుబంధ దేవాలయం బయ్యాక్క పేట గ్రామం దేవాలయం బిల్లులు మంజూరి చేయుట గూర్చి దరఖాస్తు చేసినారు. 7. బానోతు చందు గిరిజన షెడ్యూల్ ప్రాంతమైన గూడూరు మండల కేంద్రం లో కోడి చెరువు శిఖం ప్రభుత్వ భూములు అస్సేన్ భూములు ఆక్రమించి చట్ట విరుద్ధం గా ప్లాట్స్ చేసి బహుళ అంతస్థుల భవనాలు నిర్మించిన అధికారులు వారి తో కుమ్మక్కయి చేరియాలు తీసుకొనుట గూర్చి ధరలస్తూ చేసినారు. 8. వావిలా గ్రామం నెల్లి కుదురు మండలం మహబూబాబాద్ జిల్లా కి చేందిన. రాధ కృష్ణ తండ్రి దారవాల్ సీఆర్టీ గా రెన్యూవల్ చేయుట గూర్చి దరఖాస్తు చేసినారు. 9. ఆకుల వారి ఘనపురం గ్రామం ఏటూరునాగారం మండలం ములుగు జిల్లా కి చరండిన పూనెం నిర్మల భర్త సాయిలు స్వీపర్ పోస్టు ఇప్పించుట గూర్చి దరఖాస్తు చేసినారు. 10. కోమటిపెల్లి గ్రామం మంగపేట మండల్ ములుగు జిల్లా కి చేందిన పాయం సౌమ్య తండ్రి కన్నయ్య సీఆర్టీ పోస్టు తాడ్వాయి లో వేకెన్సీ ఉంది ఉపాది కల్పించుట గూర్చి దరఖాస్తు చేసినారు. 11. మదన్ పల్లి గ్రామం ములుగు మండలం ములుగు జిల్లా కి చెందినా కొర్ర గవస్కర్ తండ్రి దేశ్య జనగాం జిల్లా నుండి సీఆర్టీ ఘనిత శాస్త్రం టీచర్ గా ములుగు జిల్లా కు బదిలీ చేయుట గూర్చి దరఖాస్తు చేసినారు.ఈ కార్యక్రమంలో . ఎం. రాజ్ కుమార్ స్టాటిస్టికల్ ఆఫీసర్ ఐ.టి.డి.ఏ. ఏటూరునాగారం ప్రభాకర్ రెడ్డి డిసిఎంవో ఏటూరునాగారం మరియు ఇతర సంబంధిత అధికారులు గ్రీవెన్స్ సెల్ లో పాల్గొన్నారు.

పిట్టల దర్గయ్య ఆశయ సాధన కోసం కార్యకర్తలు ప్రజా పోరాటాలు ఉధృతం చేయాలి

- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు గొల్లపల్లి నాగయ్య.
- కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ఆచరణలో నిరూపించినది దర్గయ్య.
- సిపిఎం సీనియర్ నాయకులు జి రాములు.
- స్థూపావిష్కరణ సంతాప సభలో వెల్లడి.

కురవి,నిజంచెపుతాం,అక్టోబర్, 07:అమరజీవి కామ్రేడ్ పిట్టల దర్గయ్య ఆశయ సాధన కోసం కార్యకర్తలు పార్టీ నాయకులు కలసి పనిచేయాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య,పిలుపునిచ్చారు. సోమవారం బలపాల మాజీ సర్పంచ్ పిట్టల దర్గయ్య సంస్మరణ సభకు గ్రామ కార్యదర్శి పిట్టల వెంకన్న అధ్యక్షత జరిగింది. తొలుత పిట్టల దర్గయ్య స్మారక స్తూపాన్ని నాగయ్య ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అరుణపతాకాన్ని జి.రాములు ఎగురవేశారు. సంస్మరణ సభలో నాగయ్య మాట్లాడుతూ... పిట్టల దర్గయ్య కమ్యూనిస్టుగా పేద ప్రజల సమస్యలను తీసుకొని గ్రామంలో అనేక ప్రజా పోరాటాలు నిర్వహించారని తెలిపారు.అన్ని వర్గాల ప్రజల అభిమాన నాయకుడిగా ఎదిగిన దర్గయ్య గొప్పతనం గురించి వివరించారు. బలపాల లాంటి పెద్ద గ్రామానికి దర్గయ్య సర్పంచిగా ఉండడం గొప్ప విషయం అని, ఆయన అవలంబించిన మంచితనమే దానికి నిదర్శనం అని పేర్కొన్నారు.గ్రామంలో అందర్నీ కలుపుకొని నిజాయితీగా గ్రామాభివృద్ధికి కృషి చేశారని తెలిపారు.ప్రజా ప్రతినిధిగా, కమ్యూనిస్టు నాయకుడిగా ప్రజలను కలుపుకొని వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరంగా పోరాడిన దుర్గయ్య ఆశయ సాధన కోసం పార్టీ కార్యకర్తలు,నాయకులు పనిచేయాలన్నారు.నేటి ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా అనేక వాగ్దానాలు చేసి వాటిని అమలు చేయడంలో వెనుకబడిందని వాటి సాధన కోసం కార్యకర్తలు పోరాటాలు ఉద్యమలు చేయాలని పిలుపునిచ్చారు.కేంద్రంలోని బిజెపి పేదలను మరిచి కార్పొరేట్లకు దాసోహం తెలియజేస్తుందని,ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాడాలని కోరారు.సిపిఎం సీనియర్ నాయకులు జి.రాములు మాట్లాడుతూ..పిట్టల దర్గయ్య నేటి తరంలో కార్యకర్తలకు పార్టీకి ఆదర్శనీయుడని,కమ్యూనిస్టు అంటే ఇలా ఉండాలని తాను ఆచరణలో చూపాడు అని తెలిపారు.గ్రామంలో ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ముందున్నాడని అన్నారు.ఈ కార్యక్రమంలోపార్టీ జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్,పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు, శెట్టి వెంకన్న,అలువాల వీరయ్య,పార్టీ మండల కార్యదర్శి మల్లేడి కోటయ్య,నామ సైదులు,బొమ్మన అశోక్,ఉప్పునపల్లి శ్రీనివాస్, దిండి వీరన్న,నల్లపు సుధాకర్,ఎస్, కె.మాల్సూర్,కట్ల కృష్ణయ్య,పోతిగంటి మల్లయ్య, మాలోతుకిషన్,పాల వెంకన్న, గంధసిరి శ్రీనివాస్,కడియం సత్యం,ఎస్డి కాజా వివిధ పార్టీ నాయకులు,ప్రజా సంఘ నాయకులు,బంధుమిత్రులు,తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తే సహించం...

- ప్రాంతం అభివృద్ధి కోసం మేము మీతో కలిసి ముఖ్యమంత్రి దగ్గరకు వస్తాం.
- మాజీమంత్రి,ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్.

కురవి,నిజంచెపుతాం, అక్టోబర్, 07:కురవిలోని శ్రీవీరభద్రస్వామివారి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించిన మాజీమంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ మండల కేంద్రంలోని సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..కొండసురేఖ చౌకబారు మాటలు ఆమె సంస్కారాన్ని తెలియపరుస్తుంది,కేసిఆర్,కేటిఆర్,బిఆర్ఎస్ లతో తలపడ్డడం చేతకాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా మంత్రులను శిఖండిల్లా వాడుకుంటున్నాడు.బతుకమ్మ పండుగ అయిపోతున్న మహిళలకు చీరలు ఏవి.., మీరు మహిళలకు పండుగకు ఇస్తామన్న ఐదువందలరూపాయలు ఏవి..?రేవంత్ రెడ్డి భాష మూలంగా ముఖ్యమంత్రి పదవి గౌరవం తగ్గుతుంది.కండ్లుపీకిస్తా...,గోళీలుఆడుతా.., నా..కొడుకుల్లార, బిడ్డలారా ఇదా ముఖ్యమంత్రి మాట్లాడే పద్ధతి ఇదేనా...!! మీ..భాష చూసి మీ..మంత్రులు అంతకంటే ఎక్కువగా అనాగరికంగా మాట్లాడుతున్నారు.మహబూబాబాద్ యంపి, డోర్నకల్,మహబూబాబాద్ ఎమ్మెల్యేలు ఇటీవల మంజూరైన ఇంటిగ్రేటెడ్ గురుకులాల్లో ఎందుకు, ఒక్కటంటే ఒక్కటి కూడా తేలేకపోయారు.మహబూబాబాద్,డోర్నకల్ ఎమ్మెల్యేలు పది నెలల్లో ఈ..రెండు నియోజకవర్గాల్లో పదిపైసల పని చేయలేకపోయారు.ఎందకో ప్రజలకు సమాధానం చెప్పాలి.ఈ..ప్రాంతం అభివృద్ధి కోసం మేము మీతో కలిసి ముఖ్యమంత్రి దగ్గరకు వస్తాం..,అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తే సహించం అన్ని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కుమారి బిందు,బి.ఆర్.ఎస్ జిల్లా నాయకులు ఏ.నరహరి గౌడ్,గుండేబోయిన సూరయ్య. హార్జున్ చవాన్,తాజా మాజీ సర్పంచ్ లు నూతక్కి నరసింహారావు,గుగులోతు పద్మ నెహ్రూ నాయక్.బోడ శ్రీను నాయక్,బానోతు భద్రు.కిషన్.వినోద్.జీవన్,వీరన్న.కలేపు శ్రీను పాల్గొన్నారు.

ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 7,(నిజం న్యూస్) ప్రజలు ప్రజావాణి ద్వారా దరఖాస్తు చేసుకున్న ప్రతీ దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి లో జిల్లా స్థానిక సంస్థలు, రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, ఎం.డేవిడ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా వివిధ శాఖల కు సంబంధించి వచ్చిన మొత్తం (74) దరఖాస్తులను అధికారులు పరిశీలించి వీలైనంత త్వరగా పరిష్కరించాలని అన్నారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జెడ్.పి.సీ.ఈ.ఓనర్మద,డి.సీ.ఓ వెంకటేశ్వర్లు, ఉద్యానవన శాఖఅధికారిజి.మరియన్న,ఏ.డి.సర్వే ల్యాండ్ అధికారి నరసింహమూర్తి, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్,డి.పి.ఓ హరిప్రసాద్, మండల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సేవ చేయడం అభినందనీయం

-తహసిల్దార్ డీ సైదులు

-ఎస్సై బొలగాని సతీష్ గౌడ్

- ఫాతిమా కేతిడ్రల్ చర్చి ఆద్వర్యంలో సరుకులు పంపిణీ

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ అక్టోబర్ 07 నిజం న్యూస్ కాజీపేట ఫాతిమా చర్చ విచారణ కమిటీ ఆధ్వర్యంలో వరద బాధితులకు సరుకులు అందించడం అభినందనీయమని మరిపెడ తహసిల్దార్ డి సైదులు, ఎస్సై బొలగాని సతీష్ గౌడ్ అన్నారు. ఫాతిమా నగర్ మాంట్ ఫోర్ట్ స్కూల్ దాతృత్వంతో సోమవారం మరిపెడ మండలం సీతారాం తండా వరద బాధితులకు నిత్యావసర వస్తువుల కిట్స్ వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. 56 కుటుంబాలకు నిత్యవసర సరుకులు తోపాటు బట్టలు, వాటర్ బాటిల్ తదితర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 31న సెప్టెంబర్ 1,2 తారీకులలో కురిసిన భారీ వర్షాలకు సీతారాం తండా ప్రాంత ప్రజలు నీట మునిగిన విషయం మీ అందరికీ తెలిసిందే అన్నారు.. ఈ వరద తీవ్రత తో ఈ ప్రాంత గిరిజనులు సర్వస్వం కోల్పోయి నష్టపోయారని అలాంటి వారి కోసం అనేక స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి మానవతా హృదయంతో వారికి సేవ చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ విస్తరణ అధికారి ధారావత్ సోమ్లా నాయక్, పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ మండల అధ్యక్షులు దొంతు లెనిన్,ఫాతిమా కేతిడ్రల్ చర్చ్ విచారణ గురువు ఫాదర్ కాసు మర్రెడ్డి, అధ్యక్షులు బొక్కా దయాసాగర్, ప్రధాన కార్యదర్శి టీ డీ టామీ, కోశాధికారి అల్లం ప్రకాష్ రెడ్డి ఆద్వర్యంలో నిర్వహించారు. కాగా ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చన్న తండ వాసులు తదితరులు పాల్గొన్నారు.

నేడు మహబూబాబాద్ ఏబి ఫంక్షన్ హాల్ లో మెగా జాబ్ మేళా

- నిరుద్యోగ యువత కోసం మహబూబాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా.

- జిల్లాలోని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరిన ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 7,(నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఏబి ఫంక్షన్ హాల్ లో ఈనెల 8వతేదీ మంగళవారం నాడు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా ను ఏర్పాటు చేస్తుంది. ఈ సందర్భంగా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మాట్లాడుతూ... మహబూబాబాద్ జిల్లాకు చెందిన నిరుద్యోగ యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ జాబ్ మేళా త్రెడ్స్ ఐటి గ్రూమింగ్ ఎక్సలెన్స్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాలో సుమారు 40o కంపెనీలకు పైగా పాల్గొనడం జరుగుతుందని. కనీస వేతనం రూ.12000/- నుంచి మొదలవుతుందని తెలిపారు.10వ తరగతి, ఇంటర్, డిప్లమో, ఐటిఐ, డిగ్రీ, ఎంబీఏ, ఎంసీఏ, బీటెక్ అండ్ ఫార్మసీ మొదలగు విద్యార్హతలు కలిగిన యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ కోరారు. జాబ్ మేళాకు హాజరయ్యే యువతి, యువకులు వాల్ పేపర్ లోని స్కానర్ ద్వారా స్కాన్ చేస్తే బయోడేటాఫామ్ వస్తుందని, అందులో ముందస్తు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. మెగా జాబ్ మేళాకు హాజరయ్యే యువతి, యువకులు బయోడేటా ఫామ్ తో పాటు తమ అర్హతలు సంబంధించిన జిరాక్స్ సర్టిఫికెట్స్ తో హాజరుకావాలని ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ తెలిపారు.

50 కేజీల బియ్యాన్ని అందజేసిన జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు

గూడూరు ప్రతినిధి అక్టోబర్ 07 (నిజం చెబుతాం) గూడూరు గ్రామపంచాయతీ పరిధిలో నేరేడు కమలమ్మ ఇటీవలే మరణించగా, వారి చిత్రపటానికి పూలమాల నివాళులు అర్పించారు, తరువాత వారి యొక్క కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి50 కేజీ ల బియ్యం ఇవ్వడం జరిగింది.జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్అనంతరం వారి యొక్క కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు వారి యొక్క కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని కాంగ్రెస్ పార్టీ వారికి ఎప్పుడు అండదండగా ఉంటుందని భరోసా ఇచ్చారు,ఈ కార్యక్రమంలో గూడూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి, గూడూరు టౌన్ ప్రెసిడెంట్ రసమలై యాకయ్య, గూడూరు మండల్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ కిషన్ నాయక్, జిల్లా మైనార్టీ కార్యదర్శి రసూల్,గూడూరు టౌన్ యూత్ ప్రెసిడెంట్ వల్లపు నాగరాజు, టౌన్ కార్యదర్శి సూరా గంగయ్య, మాజీ వార్డ్ నెంబర్ వాంకుడు శ్రీనివాస్, మాజీ వార్డ్ నెంబర్ వాంకుడోత్ రవి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బుర్ర జోగులు, మైనార్టీ మండల ప్రధాన కార్యదర్శిహుస్సేన్, యువ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితులు పాల్గొన్నారు,

తప్పుడు ఆరోపణలు సభాభూ..కాదు...

- ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిజానిర్ధారణలు నిరూపించాలి.

- దళిత సంఘం,పంచాయతీ కార్యదర్శుల సంఘం పేరుతో నాపై అసత్య ఆరోపణలు సరికాదు.

- ఇండిపెండెంట్ జర్నలిస్ట్ దొంతు యాదగిరి (డి.వై.గిరి).

కురవి,నిజంచెపుతాం,అక్టోబర్, 07:మహబూబాబాద్ జిల్లా కురవి మండలం తట్టుపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి చేసే నిందారోపణలు విని నాపై బురద జల్లే మీరు నా సవాల్ స్వీకరించాలి.నా మీద కేసు పెట్టేందుకు నేను సిద్ధం.దళిత సంఘం, పంచాయతీ కార్యదర్శుల సంఘం పేరుతో నాపై అసత్య ఆరోపణలు చేసే మీరు సిద్ధమా...నాపై మీరు చేసే ఆరోపణలు నిజం అని నిరూపిస్తే కేసు నిజం అయిన అనంతరం నేను బెయిల్ కూడా పెట్టుకోకుండా కేసు జడ్జిమెంట్ వచ్చే వరకు జైలులో ఉంటాను, మరి మీరు ఏ శిక్షకు బాధ్యత వహిస్తారో బహిరంగాను,నాతో,పోలీస్ అధికారులతో చెప్పాలి...లేదా అసంబద్ధ ఆరోపణలు మానుకువాలి.నేను ఆమెను వేదిస్తే ఎక్కడ, ఎప్పుడు,ఎలా ఏ సందర్భంగా...ప్రత్యక్షంగా, పరోక్షంగా,ఇతర,ఇతర మార్గాల ద్వారా వేదిస్తే ఈరోజు పోలీస్ వారికి రుజువు ఇవ్వండి. ఊర్కే నిందారోపణలు చేయడం కాదు.సూసైడ్ నోట్ అని చెప్పే మీరు అది చదివి మరో రకంగా నేను వేదించినట్లు చెపుతున్నారే,అటువంటివి సోషల్ మీడియాలో పోస్టు చేసిన వారి వివరాలు ఇప్పుడు నా వద్ద ఉన్నాయి.నాపై పోలీస్ విచారణ పూర్తి అయ్యాక అసత్య ప్రచారం చేసిన వారి మీద పోలీస్ కేసు,పరువు నష్టం దావా వేస్తా.దళిత సంఘం అంటూ ప్రకటన చేసిన మీకు నేను జర్నలిస్ట్ కదా.నఖీలి జర్నలిస్ట్ నా ప్రభుత్వ రికార్డ్ చూసుకోండి,నేను 35 ఏండ్లుగా చేసిన జర్నలిస్ట్ రికార్డ్ లు ఒకడు నేను కబ్జాలు నా తమ్ముడిని అడ్డు పెట్టుకొని చేశాను అంటున్నాడు.ఎందరో అమ్మాయిలు గృహిణిల సంసారం విడదీసాను అంటున్నాడు.ముగ్గురు మహిళల మృతికి కారణం అంటున్నారు.ఇది ప్రజాస్వామ్య ఉన్న దేశం కాదా.పోలీస్ కేసులు ఇప్పుడు అయిన పెట్టుకున్న నేను స్వీయా విచారణకు సిద్ధంగా ఉన్నాను... మీరు రెడీగా ఉండండి.నిత్యం దళితుల మధ్య, బహుజనుల మధ్య వారి సమస్యలు నావి అంటూ,ఎందరో దళిత నాయకులకు వెన్నుదన్నుగా నన్ను దళిత వ్యతిరేకి అంటున్నారే.మీ ఉద్యమాలకు నేను ఎప్పుడు సహాయం చేయలేదా.ఈ కేసు విషయంలో నాకు బాధ లేదు కానీ...బహుజనవాదిగా, అంబేద్కరిస్ట్ గా ఉన్న నాపై దళిత వ్యతిరేకి అంటారా..నిన్న మొన్న నా పక్కన ఉన్న మిత్రులు,ఉద్యమ సహచరులు,కాంగ్రెస్ పార్టీలో నా పక్కన నాయకులుగా ఎదిగిన వారు..పోలీస్ స్టేషన్ లో కేసుల పాసలై ఉంటే నా సహాయం పొందిన వారు కనీసం నాకు ఒక్క ఫోన్ చేసి నా వివరణ లేకుండా దళిత సంఘాలు అంటూ నిందారోపణలు చేయడం వల్ల నాకు జీవితంలో ఇక ఎప్పుడు దళితులతో స్నేహం చేయొద్దు అనిపిస్తుంది.చట్టం ఎవరి చుట్టం కాదు నేను...నేనే డిమాండ్ చేసి పోలీస్ కేసు పెట్టించుకున్న...మీకు నాపైన ఏ ఆదారాలు మీ వద్ద ఉన్న కురవి పోలీస్ వారికి ఇచ్చి రుజువు చేసి నన్ను జైలుకు పంపండి...మీరు ఆరోపణలు చేసిన ఏ ఒక్కటీ నిరూపించక పోతే లేదా మీరు శాశ్వతంగా దళిత ఉద్యమాల నుండి తప్పుకోవాలి.నా జర్నలిస్ట్ జీవితం,రాజకీయ జీవితం కనీసం 35 సంవత్సరాలు.నేను ఎవరినైనా బ్లాక్ మెయిల్ చేసిన, వ్యక్తిగా నా నుండి ఏ చిన్న బాధ పడ్డ నా 35ంసంవత్సరాల నుండి నా బాధితులు ఎవరు ఉన్న ఈరోజు నుండి నాపై పోలీస్ కేసులు వేయండి.నేను మీమ్ములను స్వాగత్తిస్తాను.గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం పేరుతో నిందారోపణలు మానుకోండి... నిజం తెలుసుకోండి.కొందరు మీ సంఘం పేరుతో సీఎం, పీఎం లెక్క ఈయన ఎంటి అడిగేది అంటున్నారు.అది నా స్వంత ఊరు నేనేం మరో ఊరు

వచ్చి మీ విషయం అడగలేదు.గ్రామ పెద్దగా ఒక సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ గా తప్పు ప్రశ్నించే అవసరం నాకే కాదు.సామాన్య ప్రజలకు ఉంది...తట్టుపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆమె విధులు, బాధ్యతలు పాలన దక్షత ఆమెకు ఏ పాటి ఉందో నిజ నిర్ధారణకు వెళ్ళండి...ఆమె మీద మీ సంఘం సానుభూతి ఉండడంలో తప్పు లేదు..కాని ఏమి జరిగింది తెలుసుకోవాలి.

అక్టోబర్ 9 కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 7,(నిజం న్యూస్) ఈ నెల 9న హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందజేసే నియామక పత్రాల కార్యక్రమానికి వెళ్లేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఈనెల 9వ తేదీన ఎల్.బి స్టేడియంలో జరిగే నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయుల నియామక పత్రాలను అందజేసే కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ తో కలిసి, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో డి.ఎస్సీ. నోటిఫికేషన్ ద్వారా ఎంపికైన 376 మంది నూతన ఉపాధ్యాయులకు ఈనెల 9న నియామక పత్రాలను అందజేయడం జరుగుతుందని అందుకు అభ్యర్థులు ఒకరోజు ముందస్తుగా జిల్లా హెడ్ క్వార్టర్ కి వచ్చే విధంగా చూడాలని, వారికి అవసరమైన వసతి ఏర్పాట్లను చేయాలని, అభ్యర్థులను హైదరాబాదు ఎల్.బి స్టేడియంకు చేరవేయడానికి 8 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడంతో పాటు అల్పాహారం, భోజన సదుపాయాలు ఏర్పాటు చేయాలని ప్రతి బస్సులో ఒక పోలీస్,రెవెన్యు, మెడికల్ సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకోవాలని, పర్యవేక్షణకై లైజన్ అధికారులను నియమించాలన్నారు. జిల్లా నుండి బయలుదేరిన బస్సుల యొక్క ట్రాకింగ్ ప్రక్రియ మొత్తాన్ని చూసుకోవాల్సిందిగా ఈ.డిస్ట్రిక్ మేనేజర్ కు సూచించారు.ఈ సమీక్షలో అదనపు ఎస్పీ చెన్నయ్య, జెడ్.పి.సీ.ఈ.ఓనర్మద,డి.పి.ఓ హరిప్రసాద్,ట్రైబల్ వేల్ఫేర్ అధికారి సైదా, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మురళీధర్, జిల్లా విద్యాధికారి రాజేశ్వరరావు,మహబూబాబాద్ తహసీల్దార్ భగవాన్ రెడ్డి, ఈ.డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీ నూనావత్ రమేష్ జన్మదిన వేడుకలు

గూడూరు ప్రతినిధి అక్టోబర్ 07 (నిజం చెబుతాం) గూడూరు మండలం మాజీ ఎంపీపీ నూనావత్ రమేష్ నాయక్ జన్మదిన సందర్భంగాగూడూరు మండల కేంద్రంలో కీ. శే. శ్రీనివాస్ రెడ్డి కాంప్లెక్స్ లోని పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అశేష అభిమానులు, శ్రేయోభిలాషుల మధ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.యాకూబ్ పాషా మండల సీనియర్ నాయకులు కన్నబోయిన వెంకన్న కోరే కుమారస్వామి మాజీ వార్డు సభ్యుడు శివ మండల మల్లేష్ గల్ల చంటి దోమ ఉపేందర్ గ్రామ పార్టీ నాయకులు అనుబంధ సంఘ అధ్యక్షులు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

బందెల యమున చిత్రపటానికి పూలమాల వేసివారి కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు నాయక్

గూడూరు ప్రతినిధి అక్టోబర్ 07 (నిజం చెబుతాం) గూడూరు గ్రామపంచాయతీ పరిధిలో చంద్రుగూడెం గ్రామనికి చెందినబందెల యమునఇటీవల కాలంలో మరణించగా, వారి చిత్రపటానికి పూలమాల నివాళులు అర్పించారు, తరువాత వారి యొక్క కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి50 కేజీ ల బియ్యం ఇవ్వడం జరిగింది. జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ అనంతరం వారి యొక్క కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు వారి యొక్క కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని కాంగ్రెస్ పార్టీ వారికి ఎప్పుడు అండదండగా ఉంటుందని భరోసా ఇచ్చారు,ఈ కార్యక్రమంలో గూడూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి, గూడూరు టౌన్ ప్రెసిడెంట్ రసమలై యాకయ్య, గూడూరు మండల్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ కిషన్ నాయక్, జిల్లా మైనార్టీ కార్యదర్శి రసూల్,గూడూరు టౌన్ యూత్ ప్రెసిడెంట్ వల్లపు నాగరాజు, టౌన్ కార్యదర్శి సూర శీను, మండల ప్రధాన కార్యదర్శి సూరా గంగయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రూప్ రెడ్డి వెంకట్ రెడ్డి,మాజీ వార్డ్ నెంబర్ వాంకుడు శ్రీనివాస్, మాజీ వార్డ్ నెంబర్ వాంకుడోత్ రవి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బుర్ర జోగులు, మైనార్టీ మండల ప్రధాన కార్యదర్శిహుస్సేన్, యువ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితులు పాల్గొన్నారు,

వీరభద్ర స్వామి వారికి వెండి హారతి బహుకరణ

కురవి.నిజంచెపుతాం,అక్టోబర్,07: కురవి మండల కేంద్రంలో కొలువైయున్న శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారికి మహబూబాబాద్ పట్టణానికి చెందిన వీరభద్ర స్వామి వారి భక్తులు గోన శ్యామ్ రావు సునీత దంపతులు వారి కుమారుడు గోన సాకేత్ రావు జ్ఞాపకార్థం స్వామివారికి రూ.15,500వ్యయంతో తయారు చేయించిన వెండి హారతి,గంటను బహుకరించారు.స్వామివారికి ఆలయ అర్చకులు శ్రీను చేతుల మీదుగా అందించారు.అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు ఎర్రబెల్లి శ్రీనివాసరావు, మాధవి,వినోద మరియు గుమ్మడి తిలక్ లు పాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో మెంబర్ షిప్ కార్యక్రమం

రామగుండం అక్టోబర్ 7 (నిజం చెపుతాం) గోదావరిఖని సోమవారం రోజున ప్రధాన చౌరస్తాలో, బిజెపి,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిడుగు కృష్ణ ఆధ్వర్యంలో...బీజేపీ పార్టీ మెంబర్షిప్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ రామగుండం నియోజకవర్గ ఇన్చార్జ్ కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరై,ఆమె మాట్లాడుతూ...ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో ఎలాంటి అల్లర్లు జరగకుండా,ప్రపంచ దేశాల ముందు భారతదేశాన్ని అగ్రగామిగా నిలిపిన ఘనత,ప్రధానికే దక్కిందని అన్నారు.కాగా మూడు రోజులపాటు జరిగే,ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఈ ప్రాంత ప్రజలు స్వచ్ఛందంగా.. వారి సభ్యత్వాన్ని స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఖ్యాతం వెంకటరమణ, జక్కుల నరహరి, భూమయ్య,నవీన్ గౌడ్, గట్టయ్య,రమేష్,సంజీవ్, రాజ్ కుమార్,వీరేశం, మహేష్,ప్రవీణ్,మచ్చ విశ్వాస్,సుధాకర్, శ్రీనివాస్,విశ్వనాథ్,రాజు, పద్మ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నూలు డిపో మంజూరు పట్ల కాంగ్రెస్ శ్రేణుల హర్షం

తంగళ్లపల్లి, అక్టోబర్ 7, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో సీఎం, మంత్రులు నాగేశ్వర రావు, పొన్నం ప్రభాకర్, విప్ ఆది శ్రీనివాస్, కేకే మహేందర్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన నేతలు, ముఖ్య మంత్రికి ప్రత్యేక అభినందనలు తెలిపిన పార్టీ శ్రేణులు, యారన్ డిపోను వేములవాడలో ఏర్పాటు చేయడం పట్ల రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హర్షం వ్యక్తం అవుతుందన్న మండల అధ్యక్షుడు టోనీ, దాదాపు 30 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న మరమగ్గాల కార్మికుల కల నెరవేరిందని, ఇక వారి కష్టాలు తీరనున్నాయని వెల్లడి, యారన్ డిపో ఏర్పాటు చేయడం వలన మరమగ్గాల పరిశ్రమలోని నేతన్నలకు పెట్టుబడి దారులపై ఆధార పడకుండా నేరుగా వారి ఉపాధి లభిస్తుందనీ మాట్లాడిన నాయకులు, మరమగ్గాల కార్మికులకు అవసరమగు నూలును టెస్కో క్రెడిట్ పద్ధతిలో సరఫరా చేసి వస్త్రాన్ని కొనుగోలు చేస్తుందని చెప్పారు. దసరా కానుకగా నూలు డిపోను మంజూరు చేసి, రూ 50 కోట్ల నిధులను కేటాయించడం పట్ల ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి మరో సారి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మరోసారి దివ్యాంగుడికి అండగా నిలిచిన గంగరబోయిన రఘు

కురవి,నిజంచెపుతాం,అక్టోబర్,07: చిన్నగూడూరు మండలం మన్నెగూడెం గ్రామం లో మెట్టు వెంకన్న కవలమ్మ దంపతుల కుమారుడు మెట్టు రాజు కి పుట్టకతోనే అంగవైకల్యం ఉండగా కాళ్ళు చేతులు పడిపోవడంతో కురవి కి చెందిన యువకుడు ఇంస్టాగ్రామ్ రఘు కి ఆ గ్రామ ప్రజలు సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించి తన మానవత్వం చాటుకున్నాడు విదేశిరాలు రిషిక సహాయంతో అతనికి వీల్ చైర్ అందించడం జరిగింది కనీసం వీల్ చైర్ కొనుక్కోలేని పరిస్థితిలో ఉన్న ఆ కుటుంబానికి అండగా నిలిచిన రఘుకి కృతజ్ఞతలు తెలిపారు బాలుని తల్లితండ్రులు ఈ కార్యక్రమంలో బండారి కార్తీక్,యాకన్న, మరియు తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత పూజలలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 7(నిజం చెబుదాం)ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని పలు దుర్గామాత మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు, అన్న ప్రసాద వితరణ కార్యక్రమం లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,అలాగే ఎం జి ఆర్ ఐ లోని ఆంజనేయ స్వామి దేవాలయం లో యజ్ఞం కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గీత ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,

పోచమ్మ ఆలయంలో రజితపరమేశ్వర్ రెడ్డి దంపతుల పూజలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 7,(నిజం చెప్పుదాం)దసరా ఉత్సవాలను పురస్కరించుకొని ఉప్పల్ లోని పోచమ్మ ఆలయంలో కార్పొరేటర్ మందముళ్ళ రజిత పరమేశ్వర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి సోమవారం పూజలు ఘనంగా ప్రారంభమయ్యాయి.కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి దంపతులు, అమ్మవారికి పూజలు ఘనంగా చేశారు. ఈ కార్యక్రమం లో ఈగ ఆంజనేయులు ,లింగంపల్లి రామకృష్ణ ,గడ్డం యాదగిరి ,ఆగం రెడ్డి ,సోమ్ జంగయ్య ,భాస్కర్ ,ఏర నర్సింహా ,రాఘవేందర్ ,హనుమంత్ ,అలుగుల అనిల్ ,ఆల్వాల్ భాస్కర్ జనగాం రామకృష్ణ ,మంద సుమన్ రెడ్డి ,మణి తదితరులు పాల్గొన్నారు

టి యు ఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్‌గా గరిక సుధాకర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 7 (నిజం చెపుదాం) తెలంగాణ కోసం పరితపించి ఉద్యమాల బాటలో ఉవ్వెత్తున ఎగిసిన ఉద్యమం కెరటం గరిక సుధాకర్ తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయన సేవలను గుర్తించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం గరిక సుధాకర్ ను తెలంగాణ రాష్ట్ర కో కన్వీనర్ గా నియమిస్తూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ఓ ప్రకటనలో విడుదల చేశారు..

పిర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో ప్రజావాణి మేయర్ అమర్ సింగ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 7 (నిజం చెబుతాం)పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ లో నిర్వహించిన "ప్రజావాణి" కార్యక్రమంలో మేయర్ అమర్ సింగ్ వివిధ డివిజన్ల నుండి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని మేయర్ అమర్ సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కమీషనర్ త్రిలేశ్వర్ రావు,డిఈ సాయినాథ్ గౌడ్,టీపీఓ సుకన్య,విద్యుత్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మానవ శరీరానికి క్రికెట్ అద్భుతమైన కార్డియో యాక్టివిటీ

- ప్రత్యర్థి జట్టుపై ఎక్కువ పరుగులు చేయడమే ఆట లక్ష్యంగా ఆటను కొనసాగించాలి
- బిఆర్ఎస్ సీనియర్ నాయకులు 11వ వార్డు ఇంచార్జ్ నారమాన్ అయ్యన్న

దేవరకద్ర/కొత్తకోట అక్టోబర్ 07 (నిజం న్యూస్): క్రికెట్ ఆడటం వల్ల యువకులు మానసిక శారీరక దృఢత్వాన్ని కలిగి ఉంటారని కొత్తకోట 11వ వార్డు ఇంచార్జ్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నారమాన్ అయ్యన్న అన్నారు. దసరా ఉత్సవాలను పురస్కరించుకొని మున్సిపల్ పట్టణ కేంద్రంలో ఆరోగ్య క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో సోమవారం పట్టణానికి చెందిన నరసింహారెడ్డి టీంకు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ దక్కడంతో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నారమాన్ అయ్యన్న టీం సభ్యులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలో ప్రత్యర్థి జట్టుపై ఎక్కువ పరుగులు చేయడమే ఆట లక్ష్యంగా ఆటను కొనసాగించాలని.. వ్యక్తిగత ఈర్ష్య ద్వేషంతో ఆవేశంగా గొడవలకు తావివ్వొద్దని అన్నారు. నేటి ఆధునిక కాలంలో యువతకు క్రికెట్ శక్తివంతమైన ఉత్తేజకరమైన గేమ్‌గా అభివృద్ధి చెందుతుందన్నారు. ఆటలో బౌలింగ్ , బ్యాటింగ్ ,పరుగెత్తడం చేయడం వల్ల శరీరంలో 350 క్యాలరీలు హరించి వేస్తుందన్నారు. భారతదేశంలో క్రికెట్ ఒక అద్భుతమైన కార్డియో యాక్టివిటీ క్రీడగా పేర్కొనబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు 11వ వార్డ్ ఇన్చార్జి నారమన్ అయ్యన్న , బాలకృష్ణారెడ్డి , భాస్కర్ ముదిరాజ్ , జనార్దన్ గౌడ్ , ఆరోగ్య క్రికెట్ క్లబ్ నిర్వాహకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

గాజా పై యుద్ధం వద్దు ప్రపంచ శాంతి కావాలి సిపిఐ పార్టీ నిరసన

- పాలస్తీనా దేశం గాజాపై ఇజ్రాయిల్ యుద్ధాన్ని తక్షణమే ఆపాలి
- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ బాలమల్లేష్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 7(నిజం చెబుదాం)మేడిపల్లి మండలం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉప్పల్ బస్ డిపో ఎదురుగా పాలస్తీనా దేశం గాజాపై ఇజ్రాయిల్ యుద్ధాన్ని తక్షణమే ఆపాలని పాలస్తీ నాకు సంఘీభావం తెలియజేస్తూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఉప్పల్ డిపో వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో మేడిపల్లి మండల సిపిఐ పార్టీ కార్యదర్శి రచ్చ కిషన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సిపిఐ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ ఎన్. బాలమల్లేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ప్రపంచ వ్యాప్తంగా నాయకులు ప్రపంచ దేశాలు ప్రపంచవ్యాప్తంగా అనేక నగరాలలో పాలస్తీనా దేశం కాజా పై ఇజ్రాయిల్ మిలిటరీ చేస్తున్న దాడులను తీవ్రంగా ఖండించారు. అమెరికా సామ్రాజ్య దేశం తన ఆయుధ సంప్రదిని అమ్ముకోవడం కోసం దేశాల మధ్య యుద్ధం నెలకొల్పి తన ఆయుధ సంపత్తిని అమ్ముకొంటుందని విమర్శించారు. ఇటీవల కాలంలో అమెరికా వైట్ హౌస్ ముందు వేలాదిమంది పాలస్తి నాకు సంఘీభావంగా నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. యుద్ధం వద్దు ప్రపంచ శాంతి కావాలని నిరసిస్తూ వేలాది మంది ప్రజలు పాలస్తీ నాకు సంఘీభావంగా నిరసన ప్రదర్శనలో నిర్వహిస్తున్న కానీ భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు ఇజ్రాయిల్ నిర్వహిస్తున్న దాడులను ఖండించి. ప్రపంచ శాంతికి అనుకూలంగా స్పందించాలని డిమాండ్ చేశారు. యుద్ధం వద్దు ప్రపంచ శాంతి కావాలని భారతదేశ వ్యాప్తంగా వామపక్షాల ఆధ్వర్యంలో యుద్దోన్మాద చర్యలను నిరసిస్తూ నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి డి జి సాయిల్ గౌడ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి.హెచ్ దశరథ, ఆర్ కృష్ణమూర్తి, జె.లక్ష్మి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, ఏ ఐ కె ఎస్ జిల్లా అధ్యక్షులు నిమ్మల నరసింహ, జంగయ్య, ఏఐటీయూసీ మండల కార్యదర్శి దండు రమేష్, మహిళా సమైక్య కార్యదర్శి సి.హెచ్ మాధవి, బి కే ఎం యు మండల కార్యదర్శి కె.మహాలక్ష్మి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి అన్వర్, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు వి.బి బాల్రాజ్, సిపిఐ పార్టీ నాయకులు ఇస్తారు, సోమరాజు, బొందయ్య, కనకయ్య, సత్యనారాయణ, కృష్ణమూర్తి, హరీష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పాలస్తీనా పై ఇజ్రాయిల్ మారణకాండ ఆపాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎరవెల్లి ముత్యంరావు

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 7 (నిజం చెపుతాం):- పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పాలస్తీనా పై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ ఈరోజు పెద్దపల్లి బస్టాండ్ వద్ద నిరసన కార్యక్రమం చేశారు, ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా అమెరికా అండతో ఇజ్రాయిల్ పాలస్తీనా పై యుద్ధం పేరుతో మారణకాండ సాగిస్తుందని, యుద్ధం మొదలయి ఈరోజుకు సంవత్సరం అయినా సందర్భంగా ఇప్పటికైనా యుద్ధాన్ని ఆపాలని అన్నారు. ఇప్పటివరకు 41 వేల మంది ఈ యుద్ధంలో హత్య కావించబడ్డారని, వీరిలో చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు అత్యధికంగా ఉన్నారని, యుద్ధం సైనికుల మధ్యన జరగాలి కానీ ఇజ్రాయిల్ అమెరికా అండతో పాలస్తీనాలోని హాస్పిటల్స్, విద్యాలయాలు, జన సమర్థం ఉండే మార్కెట్స్, హోటల్స్, ప్రార్థన మందిరాలపై బాంబులు వేస్తూ, రాకెట్లు ప్రయోగిస్తూ, మారణకాండ సృష్టిస్తుందని అన్నారు. అక్కడ ఉన్న ఆయిల్ నిల్వలపై ఆధిపత్యం కోసం అమెరికా చేస్తున్న దుర్బుద్ధి ఇందుకు కారణమని అన్నారు, దీనితోపాటు అమెరికా తయారుచేసిన ఆయుధాలను అమ్ముకోవడమే పరమావధిగా పాలస్తీనా, ఇజ్రాయిల్దేశాల మధ్య యుద్ధాన్ని ప్రోత్సహిస్తుందని, అమెరికన్ సామ్రాజ్యవాదం యొక్క స్వార్థానికి పాలస్తీనా దేశం శవాల గుట్ట అవుతుందని అన్నారు. ఇప్పటికీ పదివేల మంది ప్రజల ఆచూకీ లభ్యం కావడం లేదని, అనేక వేలమంది స్త్రీలపై లైంగిక వేధింపులు, అత్యాచారాలు నిత్య కృత్యం అయ్యాయని అన్నారు, పాలస్తీనాలోని గాజా నుండి ఇజ్రాయిల్ వెనక్కి రావాలని, సైన్యాలని ఉపసంహరించుకోవాలని, అంతర్జాతీయ భద్రతామండలి, ఐక్యరాజ్యసమితి ఆదేశించిన ఇజ్రాయిల్ పెడచెవిన పెట్టి అమెరికా అండతో హత్యాకాండను కొనసాగిస్తుందని, ఇది ప్రపంచశాంతికి నష్టం చేకూర్చే చర్యాని, అందుకే ఫాలస్తీ నాపై ఇజ్రాయిల్ యుద్ధం పేరుతో చేస్తున్న మారణ కాండను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కళ్ళపెల్లి అశోక్, ఎస్, రవీందర్, మోదంపెల్లి శ్రావణ్, నవీన్, లచ్చయ్య, శ్రీనివాస్, లక్ష్మణ్, రాజయ్య, నరేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ మినీ శిల్పారామం బతుకమ్మ దసరా ఉత్సవాలు, అలరించిన కూచిపూడి నృత్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 7 (నిజం చెబుతాం)ఉప్పల్ మినీ శిల్పారామం సోమవారం బతుకమ్మ దసరా ఉత్సవాల సందర్భంగా అభినయ దర్పణం ఆర్ట్స్ అకాడమీ నాట్య గురువు కళారత్న ఓలేటి రంగమణి శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. వినాయక స్తుతి, మహా గణపతి, సంధ్య తాండవం , అంబ నీరాజనం, కృష్ణం కలయసఖి, భువనేశ్వరి, తరంగం, అన్నమాచార్య కీర్తన , సింహనందిని మొదలైన అంశాలను హారిక, సిరి వెన్నెల, హారిక, సమృద్ధి, సావి, జాన్వీ, లౌక్య, భవిష్య, నిత్య, రిషిత, క్షితిజ , ఆరోహి, సహస్ర, చక్రికా, హరిత, శ్రీనిధి, అనీక్ష, పూజిత మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.కళాబ్రహ్మ, శిరోమణి, డాక్టర్ వంశి రామరాజు ముఖ్య అతిథులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

శాంతి సౌమ్యుడు మానవత్వానికి మారుపేరు ఎస్ఆర్ ప్రేమయ్య

- వనపర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి

దేవరకద్ర/కొత్తకోట అక్టోబర్ 7 (నిజం న్యూస్): శాంతికి సౌమ్యుడు మానవత్వానికి మారుపేరు ధ్యానరత్న అవార్డు గ్రహీత ఎస్ఆర్ ప్రేమయ్య అని వనపర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. ఇటీవల స్వర్గీయులైన ఎస్ఆర్ ప్రేమయ్య మృతి పట్ల ఎమ్మెల్యే మెగా రెడ్డి సంతాపం తెలియజేస్తూ సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెగా రెడ్డి మాట్లాడుతూ ఎందరో అభాగ్యులు పేదరికంతో అల్లాడుతూ కంటి చూపు కోల్పోయిన వారికి ఉచిత వైద్యం ద్వారా ప్రేమయ్య వెలుగులు నింపారని అన్నారు. పార్టీలకు అతీతంగా.. అందరి మనోభావాలను అర్థం చేసుకునే అలవాటు ఆలోచన వున్న వ్యక్తిగా.. ప్రజా ఆదరణ పొందిన మంచి మనసున్న మనిషిగా చెరగని ముద్ర వేసుకున్నారని పేర్కొన్నారు. కడ్తాల్ మహేశ్వరం మహా పిరమిడ్ ట్రస్ట్ జీవితకాల సభ్యుడిగా ఉన్న ప్రేమయ్య శ్రమశక్తి అవార్డును పొందారని గుర్తుచేశారు. అనంతరం ప్రేమయ్య కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ మనోధర్యం అందించారు. ఈ కార్యక్రమంలో మదనపురం మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రశాంత్, బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, మాజీ కోఆప్షన్ సభ్యులుమిసెక్ ప్రేమ దానం, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

లొంగిపోయిన మావోయిస్టులకి ప్రభుత్వ పరిహార చెక్కులు అందజేత

- జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 7 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో గతంలో లొంగిపోయిన ఐదుగురు మావోయిస్టులకు 12 లక్షల 60 వేల ప్రభుత్వ పరిహార చెక్కులను అందజేసిన ఎస్పి రోహిత్ రాజ్ చర్ల లోని మారుమూల గ్రామంలో నిర్మించిన పాఠశాల భవనా న్ని ప్రారంభించిన ఎస్పీ. మరో కోటి రూపాయలతో నిర్మిస్తున్న ఆసుపత్రిని త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపిన ఎస్పీ తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి సాయి మనోహర్ చర్ల సిఐ రాజు వర్మ ఎస్సై నర్సిరెడ్డి పాల్గొన్నారు

మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏమీ ఉండదు

- ఎస్ఐ విజయలక్ష్మి
- 4 వార్డ్ లో అంబరాణి అంటిన బతుకమ్మ సంబరాలు

భద్రాచలం అక్టోబర్ 7 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంలోమహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగాలని భద్రాచల పట్టణ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి,సూర్య హాస్పిటల్ డాక్టర్ గీతా పావని అన్నారు. నాల్గవ వార్డు గొల్ల బజార్ లో జరిగిన బతుకమ్మ సంబరాలలో పాల్గొని వారు ప్రసంగించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆటపాటలతో హోరెత్తించారు. నాల్గవ వార్డు అభివృద్ధి కమిటీ,ఐద్వా ఆధ్వర్యంలో జరిగినఈ కార్యక్రమానికి మాజీ వార్డు మెంబర్ బండారు శరత్ బాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి డాక్టర్ గీతా పావని మాట్లాడుతూ మహిళలు ఇంత పెద్ద సంఖ్యలో ఎంతో సంతోషంగా ఉల్లాసంగా పాల్గొనడం అభినందనీయమని అన్నారు.మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలనికోరారు. ఆడపిల్లలు చదువుకి మొదటి ప్రాధాన్యత ఇచ్చి జీవితంలో తమ కాలపై తాము నిలబడాలని అన్నారు.మహిళల రక్షణకు ప్రభుత్వాలు అనేక చట్టాలు రూపొందిస్తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకొని మహిళలు స్వేచ్ఛగా జీవించాలని కోరారు. అనంతరం బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా బాగా పేర్చిన వారికి మొదటి రెండవ మూడవ బహుమతులతో పాటు బతుకమ్మ ఉత్సవంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జడ్జిలుగా పి సునీత, డి ప్రసన్నలు వ్యవహరించారు. ఐద్వా నాయకులు డి సీతాలక్ష్మి, నాదెళ్ల లీలావతి, మచ్చ రమాదేవి ఏ జై గౌతమి,బెల్లంకొండ కుసుమ,వై పూర్ణిమ, వార్డు మహిళలుబండారు సరస్వతి, జి పద్మావతి,స్వరూప, తయారు, రమా,శ్యామల తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ పప్పుల భద్రయ్య ఆశయాలను సాధిద్దాం

- స్వతంత్ర సమరయోధుడు సిపిఎం
- సీనియర్ నాయకుడు రెండో వర్ధంతి
- చిత్రపటానికి పూలమాలేసి నివాళి అర్పించిన సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను

నిజం చెబుతాం న్యూస్ అక్టోబర్ 7 తిరుమలాయపాలెం,,గ్రామానికి చెందిన కామ్రేడ్ పప్పుల భద్రయ్య కుటుంబానికి సిపిఎం నాయకులు అండ ఎప్పుడూ ఉంటుంది ఆయన స్వతంత్ర సమరయోధుడు సిపిఎం సీనియర్ నాయకుడు పప్పుల భద్రయ్య రెండో వర్ధంతి జరిగింది సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పూలమాలేసి నివాళు లర్పించారు శ్రీను మాట్లాడుతూ భద్రయ్య పుట్టిన దగ్గరి నుంచి చనిపోయేంతవరకు ఎత్తిన ఎర్రజెండా దించకుండా సిపిఎం విస్తరణకు కృషి చేశారని సిపిఎం కార్యకర్తలు కష్టకాలంలో ఉన్న ప్రతి ఒక్కరిని పార్టీ కోసం పార్టీ గొప్పతనం కోసం ప్రతి ఒక్కరికి ఆయన లేని లోటు కి తీరని లోటని ఆయన ఆశయ సాధనకు కార్యకర్తలు కంకణబద్ధులు కావాలని అని పిలుపునిచ్చారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు అంగిరేకుల నరసయ్య పద్మనాభుల సుధాకర్ తుళ్లూరు నాగేశ్వరరావు పప్పుల ప్రసాద్ నాగటి సురేష్ పప్పుల చిన్న ఉపేందర్ పప్పుల శ్రీను కాంపాటి బాబురావు రామానుజన్ రవి దొడ్ల లింగస్వామి నిర్మల్ రావు తదితరులు పాల్గొన్నారు

నిరుపేదలకు వెంటనే ఇండ్ల స్థలాలను పంచాలి

- బి ఎస్ పి అసెంబ్లీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి మట్టి నాగేశ్వరరావు కొమ్ము రాంబాబు, కొమ్ము పుల్లయ్య

నిజం చెబుతాం న్యూస్ అక్టోబర్ 7 తిరుమలాయపాలెం,,తిరుమలాయపాలెం మండల కేంద్రం, కొక్కిరేణి, పైనంపల్లి గ్రామ ప్రజలకు ప్రభుత్వం వారు 75 గజాల చొప్పున ఇళ్ల పట్టాలు ఇచ్చి స్థలం చూపించలేదు , ఈ విషయమై గౌరవ రెవిన్యూ మంత్రివర్యులు శ్రీ పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి గారు ఎంపీడీవో కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్, మరియు కేల్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో, వారినీ అఖిల పక్ష నాయకులు కలిసి చెప్పినప్పుడు వెంటనే స్పందించి అట్టి స్థలాలను పంచుదామని హామీ ఇచ్చినారు. కానీ నేటి వరకు పంపకాలు జరగలేదు , ఒకే కుటుంబంలో ముగ్గురు నలుగురు అన్నదమ్ములు ఉండి చాలా ఇబ్బందులు పడుతున్నారు , తిరుమలాయపాలెం మండలంలో ఇళ్ల స్థలాలు అనేది పెద్ద సమస్య గా అయిపోయింది. కావున అధికారుల తక్షణమే స్పందించి నిరుపేదలైన లబ్ధిదారులకు, అన్ని సౌకర్యాలు కల్పించి. ఇళ్ల స్థలాలను లబ్ధి దారులకు కేటాయించి, ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కట్టుకున్న వారికి ఐదు లక్షలు ఇస్తానని ఏదైతే హామీ ఇచ్చినారో, దాన్ని ఆమలు చేయాలని, ఈ రోజు జరిగిన ప్రజావాణి లో, అధికారులకు బిఎస్సి, బి ఆర్ ఎస్, ఎం ఎస్ పి, ఎం.ఆర్.పి.ఎస్,ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం లో, బి ఆ ర్ఎస్ మండల నాయకులు గంటా కృష్ణ, ఎం ఎస్ పి %డ% ఎం ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు చింతిరాల నాగ భూషణం, మండల నాయకులు పగిడి పల్లి బాబు, వశ పొంగు మల్లయ్య, అసెంబ్లీ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శి మట్టే నాగేశ్వర రావు, కొమ్ము పూలే, కొమ్ము రాంబాబు తది తరులు పాల్గొన్నారు..

నేడు గడ్డి పద్మావతి అధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

జూబ్లీహిల్స్ అక్టోబర్ 7 నిజం, న్యూస్ ప్రతినిధి జూబ్లీహిల్స్ లోని ఎన్ టి ఆర్ భవన్ నందు పార్టీ కార్యాలయంలో (నేడు) మంగళవారం బతుకమ్మ నిర్వహించున్నట్లు రాష్ట్ర పార్టీ నాయకురాలు గడ్డి పద్మావతి తెలిపారు మంగళవారం సాయంత్రం 5:30 గంటలకు ప్రారంభమవుతాయని మహిళలు పెద్ద సంఖ్య లో పాల్గొవాలని గడ్డి పద్మావతి పిలుపునిచ్చారు తెలుగుదేశం పార్టీ మీడియా కమిటీ చైర్మన్ ప్రకాష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు

అర్హులైన వారికే సర్టిఫికెట్లను అందజేయాలి

- బీసీ ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు పల్నాటి నరేష్ నేత.

మహేశ్వరం, అక్టోబర్ 7 నిజం,న్యూస్ ప్రతినిధి:అర్హులైన పేద వారికే సర్టిఫికెట్లను అందజేయాలని ఎస్సీ ఎస్టీ బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు పల్నాటి నరేష్ నేత అన్నారు. సోమవారం మహేశ్వరం తాసిల్దార్ సైదులుకు ఆయన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో ర్యాంకు పొందిన ఈడబ్ల్యూఎస్ కేటగిరి విద్యార్థులు కొంత మంది ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత లేనప్పటికీ సర్టిఫికెట్లు పొందడం జరుగుతుందని అధికారులు వాటిపై సమీక్షించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగం ఉండకూడదని, సంవత్సర ఆదాయం 8 లక్షలు మించకూడదని, ఐదు ఎకరాల వ్యవసాయ భూమి మించకుండా ఉండాలని ప్రభుత్వం నిబంధన ఉన్నప్పటికీ అవేమీ పట్టనట్టు అధికారులు మంజూరు చేస్తున్నారని ఆయన తెలిపారు. దీనివల్ల బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అటువంటి వాటిపై తగు విచారణలు జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఓపెన్ కేటగిరి పేద విద్యార్థులకు ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

క్రీడలకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట...

- స్కేటింగ్ తో విద్యార్థుల్లో ఏకాగ్రత పెరుగుతుంది.
- త్వరలో తెలంగాణలో అంతర్జాతీయ స్థాయి క్రీడాప్రాంగణాలు.
- ఇంటర్ డ్రిస్ట్రిక్ట్ స్కేటింగ్ కాంపిటేషన్ లో దేప భాస్కర్ రెడ్డి.

మహేశ్వరం, అక్టోబర్ 7 నిజం, న్యూస్ ప్రతినిధి:అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులను తయారు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక స్పోర్ట్స్ హబ్ ను ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి అన్నారు.సోమవారం తుక్కుగూడ మున్సిపాలిటీ వెరిటేక్స్ డిస్ట్రిక్ వెంచర్ లో 11వ ఇంటర్ డిస్ట్రిక్ట్ స్కేటింగ్ కాంపిటేషన్స్ ను నియోజకవర్గం సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్కేటింగ్ కు ప్రపంచ స్థాయి గుర్తింపు ఉన్నా గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు పెద్దపీట వేస్తున్నామని ఆయన చెప్పారు. క్రీడా ప్రమాణాలను యువతలో పెంపొందించి రాబోయే రోజుల్లో మెరికలాంటి క్రీడాకారులను తయారు చేసే బాధ్యత నేటి తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటుందనీ ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింహాచారి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ నరేష్ గౌడ్ స్కేటింగ్ కోచ్ లు యాదయ్య, శ్రీశైలం, శ్రీనివాస్, సత్యం పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాల భవనాన్ని ప్రారంభించిన ఎస్సీ రోహిత్ రాజ్

చర్ల అక్టోబర్ 7 (నిజం న్యూస్) చర్ల పోలీసుల ఆధ్వర్యంలో మండలంలోని బూరుగుపాడు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రాథమిక పాఠశాల భవనాన్ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సోమవారం ప్రారంభించారు. మావోయిస్టు ప్రభావిత సరిహద్దు గ్రామమైన బూరుగుపాడులో శిథిలావస్థకు చేరిన గుడిసెలో చదువుకుంటున్న విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోవడాన్ని గమనించిన చర్ల పోలీసులు వెంటనే శాశ్వత పాఠశాల భవనాన్ని నిర్మించడం జరిగిందన్నారు.పోలీసులు తమ గ్రామానికి చేసిన సహాయాన్ని చూసి గ్రామస్తులు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ కు పోలీస్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ ఆదివాసి ప్రజలను అభివృద్ధి మార్గంలో ప్రయాణించేలా చేయడమే లక్ష్యంగా చేసుకొని జిల్లా పోలీసులు పనిచేస్తున్నారని అన్నారు.మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజల అభివృద్ధిని అడ్డుకుంటూ,వారిని కనీస సౌకర్యాలకు దూరం చేస్తూ నిషేధిత మావోయిస్టులు తమ స్వార్థ ప్రయోజనాలకు ఆదీవాసీలను ఉపయోగించుకుంటున్నారని అన్నారు.మావోయిస్టు నాయకులు ఆదివాసి ప్రజలకు ఉపయోగపడేలా ఏ చిన్న కార్యక్రమాన్ని కూడా చేపట్టలేదని ఈ సందర్భంగా తెలియజేసారు.కేవలం వారి పబ్బం గడుపుకోవడానికి మాత్రమే ఆదివాసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ బలవంతంగా మీటింగ్ లకు తీసుకెళ్లి మైనర్లను,యువతీయువకులను తమ పార్టీలో చేర్చుకుని వారి చేత చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయిస్తున్నారని తెలిపారు.కావున నిషేధిత మావోయిస్టులకు ఎవరూ సహకరించవద్దని కోరారు.చర్ల సిఐ రాజు వర్మ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ పాఠశాలకు గ్రామంలోని పిల్లలందరూ ప్రతిరోజూ హాజరయ్యి బాగా చదువుకొని మంచి మంచి ఉద్యోగాలు సాధించే విధంగా గ్రామస్తులంతో బాధ్యతలు తీసుకోవాలని సూచించారు.గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తమ దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం పాఠశాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన స్కూలు పిల్లలకు నోట్ బుక్స్ ను,స్వీట్స్,పండ్లను పంచారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.సాయి మనోహర్,ఎస్సి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,చర్ల సీఐ రాజువర్మ,ఎస్సై నర్సిరెడ్డి సీఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ మరియు ప్రధానోపాధ్యాయుడు వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యం - రాజ్యాంగ పరిరక్షణ కోసం కర్ణాటక లోని కోలార్ నుండి నాగపూర్ వరకు సైకిల్ ర్యాలీ

- అంతర్జాతీయ క్రీడాకారుడు బి ఎం శ్రీనివాసులును అభినందించిన
- గద్దర్ ఫౌండేషన్ కార్యదర్శి జీ. వి సూర్యకిరణ్.
- గద్దర్ అభిమాన సంఘం అధ్యక్షులు సిఎల్ యాదగిరి.

మహేశ్వరం, అక్టోబర్ 7 నిజం, న్యూస్ ప్రతినిధి: ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణ పైన ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించవలసిన బాధ్యత ఉందని గద్దర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి జీవి సూర్య కిరణ్ చెప్పారు . సోమవారం కర్ణాటక రాష్ట్రంలోని కోలార్ జిల్లా నుండి అంతర్జాతీయ క్రీడాకారుడు బిఏం శ్రీనివాస్ 1200 కిలోమీటర్ల సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నారు . యాత్రలో భాగంగా ఆదివారం వెంకటాపురం భూదేవి నగర్ లోని మహాబోధి విద్యాలయంలో ప్రజా యుద్ధ నౌక గద్దర్ సమాధిని సందర్శించారు . 1990 ప్రాంతంలో గద్దర్ కర్ణాటక పర్యటనలో భాగంగా కోలార్ జిల్లాలో తమ కళాశాల హాస్టల్ లో నివాసం ఉండేవారని ఆయనతో ఉండే అనుబంధం ఎప్పటికీ మర్చిపోలేను అని ఆయన స్పష్టం చేశారు . ప్రతి కార్యక్రమాన్ని గద్దర్ స్ఫూర్తితో చేపడుతున్నామని బి ఎం శ్రీనివాస్ చెప్పారు. ఈ సందర్భంగా బిఎం శ్రీనివాస్ సోమవారం ఉదయం ఓల్డ్ అల్వాల్ అంబేద్కర్ నగర్ లో మహనీయులు జ్యోతిబాపూలే , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ , ప్రజాయుద్ధన ఒక గద్దర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళి అర్పించారు . ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో గద్దర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సూర్యకిరణ్ మాట్లాడుతూ.. ఎంతో శ్రమకోర్చి రాజ్యాంగ పరిరక్షణ ప్రజాస్వామ్యం కోసం బి. ఏం శ్రీనివాస్ చేపట్టిన సాహస సైకిల్ యాత్రకు తమ మద్దతు ఉంటుందని అని ఆయన చెప్పారు . సైకిల్ యాత్ర ఒక చైతన్యమని ఇది నేటి యువతరానికి స్ఫూర్తిగా నిలుస్తుందని గద్దర్ అభిమాన సంఘం అధ్యక్షులు సీఎల్ యాదగిరి చెప్పారు . కర్ణాటకలోని కోలార్ జిల్లా నుండి నాగపూర్ దీక్ష భూమి వరకు నిర్వహిస్తున్న యాత్రను ఆయన అభినందించారు. ఓల్డ్ ఆల్వాల్ అంబేద్కర్ నగర్ నుండి ప్రయాణాన్ని ప్రారంభించారు . కొంపల్లి జాతీయ రహదారి మీద నుండి మేడ్చల్, తూప్రాన్ , చేగుంట, కామారెడ్డి వరకు చేరుకుని అక్కడినుండి మంగళవారం ఉదయం కామారెడ్డి, నిజామాబాద్, ఆర్మూర్ ,నిర్మల్ మీదుగా ఆదిలాబాద్ చేరుకుంటారు . అదిలాబాద్ నుండి పర్భని ద్వారా నాగపూర్ అంబేద్కర్ దీక్ష భూమికి చేరుకుంటారనీ ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు గంపల రాజయ్య, సీనియర్ జర్నలిస్ట్ ఆస శ్రీరాములు, ఓల్డ్ ఆల్వాల్ అంబేద్కర్ నగర్ అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

మైసమ్మ తల్లికి 5వ రోజు అర్ధనారీశ్వర శాఖంబరి అవతారంలో అలంకరించడం జరిగింది:ప్రధాన అర్చకులు

శేరిలింగంపల్లి, అక్టోబర్ 07 (నిజం చెపుతాం) : - శ్రీ జై దుర్గా మైసమ్మ దేవస్థానం హైదర్ నగర్ దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా స్వయంభు శక్తి దేవత ఐన మైసమ్మ తల్లికి 5వ రోజు అనగా సోమ వారం రోజు అర్ధనారీశ్వర శాఖంబరి అవతారంలో అలంకరించడం జరిగిందని ఆలయ ప్రధాన అర్చకులు పేర్కొన్నారు.అనంతరం ఆయుధం పతులైనటు వంటి పార్వ తీ పరమేశ్వర కళ్యాణం ఆలయ ప్రాంగ ణంలో శివనామ స్మరణతో శ్రీమాత్రే నమః మంత్రంతో అశేష భక్తజనులతో విశేష పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారిని 10వ తేదీన మహా చండికా దేవి అలంకరణ చేసి అమ్మవారి దగ్గర గుమ్మడి కాయ పూజలను నిర్వహించు కోవడం జరుగుతుందని తెలిపారు.భవాని మాలధారులు మహాచండీ యాగంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేయడం జరిగింది.హైదర్ నగర్,రామ్ నరేష్ నగర్ గ్రామంలోని ప్రజలందరూ మహా చండీ యాగానికి హాజరై అమ్మ వారికి మొక్కలు చెల్లించుకున్నారు.అదేవిధంగా ఇక్కడ ప్రతి సంవత్సరం అనగా గత కొన్ని సంవ త్సరాలుగా దుర్గామాత శరన్నవ రాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వ హిస్తున్నారని ఈ ప్రాంత భక్తులు పేర్కొన్నారు.గ్రామంలోని ప్రజలతో పాటు వ్యవ సాయం చేసే రైతులు కూడా సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని మొక్కుకుంటూ పలువురు మాలధారణచే ధరించిన భక్తులు నిష్టగా పూజలు చేస్తుండడం గమనార్హం.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మహా అన్నప్రసాద వితరణ నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహిం చి, అన్నా ప్రసాదములను స్వీకరించారు.గత ఏడాది కంటే ఈసారి మరింత భక్తులు అధికమవుతుండడం ఇక్కడ నిర్వహిస్తున్న పూజలు అమ్మవారి మహి మ వల్లనే మరింత రెట్టింపు అవుతున్నార నడంలో ఎలాంటి సందేహం లేదని పురో హితులు విశ్వసిస్తుండడం సంతోషించద గిన విషయమని పలువురు భక్తులు అభి ప్రాయ పడుతున్నారు.

జాతీయస్థాయిలో తెలంగాణ క్రీడాకారులు మెరుగైన ప్రతిభను కనబరచాలి

- రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, నియోజకవర్గం బిజెపి పార్టీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్.

మహేశ్వరం, అక్టోబర్ 7 నిజం, న్యూస్ ప్రతినిధి:క్రీడలు శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, నియోజకవర్గం బిజెపి పార్టీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు.సోమవారం మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన తెలంగాణ స్టేట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ రోలర్ స్కేటింగ్ 2024 చంపియన్షిప్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై స్కేటింగ్ పోటీలను ప్రారంభించారు. అనంతరం స్కేటింగ్ లో పాల్గొన్న చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా అందెల శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ.. క్రీడాకారులకు గెలుపు ఓటములు సహజం అని ఈరోజు ఓడిపోయిన వారు రేపు మరింత బలంగా కోలుకోని విజేతలుగా నిలవాలని కోరారు. అలాగే తెలంగాణ క్రీడాకారులు జాతీయస్థాయిలో మెరుగైన ప్రతిభను కనబరిచాలని ఆయన తెలిపారు. అనంతరం గెలుపొందిన వారిని ఆయన మెడల్స్ తో సత్కరించారు. స్కేటింగ్ పోటీల్లో పాల్గొన్న చిన్నారులందరికీ మరియు తెలంగాణ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ సభ్యులందరికీ అభినందనలను తెలిపారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ శివ కుమార్, కౌన్సిలర్లు రాజమౌని రాజు, జపాల భావన సుధాకర్, బరిగల రాజు గౌడ్, శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆసక్తి గల రైతులు దరఖాస్తు చేసుకోవాలి

- మండల అభివృద్ధి అధికారి జె పద్మావతి..

మాడ్గుల అక్టోబర్ 07 (నిజం చెపుతాం): మండల పరిధిలోని ఆయా గ్రామాల ఆసక్తి గల నీటి వసతి ఉన్న ఐదు ఎకరాల లోపు సన్న,చిన్న కారు రైతులు పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల అభివృద్ధి అధికారి జె పద్మావతి రైతులకు సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలో 150 ఎకరాల వరకు పండ్ల తోటల పెంపకానికి నూరు శాతం సబ్సిడీతో డ్రిప్పు సదుపాయం ప్రభుత్వం కల్పిస్తుందని ఆమె అన్నారు.ఆసక్తి గల రైతులు ఆయా గ్రామ పంచాయతీలలోని కార్యదర్శికి రైతు పట్టాదారు పాసు పుస్తకం,ఉపాధి హామీ జాబ్ కార్డు,బ్యాంకు కౌంట్ పాసు పుస్తకం,ఆధార్ కార్డు, గ్రామపంచాయతీ తీర్మానం జిరాక్స్ కాపీలను పంచాయితీ కార్యదర్శులకు అందజేసి ఈ అవకాశాన్ని సన్న చిన్న,కారు రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె రైతులకు సూచించారు.

పితృపక్షాల దీవెనలను పొందాలి

- పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి మనోహర్.

మహేశ్వరం, అక్టోబర్ 7 నిజం, న్యూస్ ప్రతినిధి:పితృపక్షాల దీవెనలను, ఆశీస్సులను పొంది సుఖ సంతోషాలతో ఉండాలని పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి మనోహర్ అన్నారు. ఆదివారం కీర్తిశేషులు కర్నాటి సుక్కమ్మ 21వ వర్ధంతి సందర్భంగా మహేశ్వరం గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు చీరలను, పండ్లను ఆయన కుటుంబ సభ్యులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాతృమూర్తుల కృషి ఫలితమే నేడు ఎందరో సంపన్న వర్గాలుగా, ఉన్నతమైన హోదాలో జీవిస్తున్నారని ఆయన తెలిపారు. ప్రతి ఏడాదికి ఒకసారి వారిని స్మరించుకోవడం మన అందరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. పితృపక్షాల పేరు మీద పేద ప్రజలకు ఎంతో కొంత మేరకు సహాయ సహకారాలను అందించాలని ఆయన సూచించారు.

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడును కలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

జూబ్లీహిల్స్ అక్టోబర్ 7 నిజం, న్యూస్ ప్రతినిధి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుని బీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తన కుమార్తె వివాహానికి ఆహ్వానించారు హైదరాబాద్ లో సోమవారం చంద్రబాబు నాయుడు నివాసానికి వెళ్లి శుభలేఖను అందించి ఆహ్వానించారు చంద్రబాబును కలిసిన వారిలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాజీమంత్రి మల్లారెడ్డి మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి ఉన్నారు అయితే చంద్రబాబుతో భేటీ అయిన అనంతరం మల్లారెడ్డి మాత్రం మీడియాతో మాట్లాడకుండా అక్కడి నుంచి వెళ్లిపోయారు మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి మాత్రమే మీడియాతో మాట్లాడారు చంద్రబాబు నాయుడు వల్ల హైదరాబాద్ అభివృద్ధి చెందింది నేను టీడీపీలో చేరుతాను తెలంగాణలో ఇంకా టీడీపీ అభిమానులు చాలా మంది ఉన్నారు తెలంగాణలో టీడీపీకి మళ్లీ పూర్వ వైభవం తీసుకోస్తాం ఈ విషయాన్ని ఆయన స్వయంగా సోమవారం మీడియాకు తెలిపారు